జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 14 ఏప్రిల్ 2026 | సంపుటి: 19 | సంచిక: 39 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , వైశాఖ మాసము , తిథి: షష్ఠి - 19:05:09 వరకు నక్షత్రంమూల - నిండా రాత్రి వరకు కరణంవణిజ - 19:05:09 వరకు పక్షంకృష్ణ యోగంవారీయన - 17:09:13 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## దోస్త్ నోటిఫికేషన్ వచ్చేసింది

- వచ్చే విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రవేశాలు
- 15నుంచి సీట్ల భర్తీకి తొలివిడత ప్రక్రియ
- తెలంగాణలో దోస్త్ నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్,ఏప్రిల్13(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం 2026-27లో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో సీట్ల భర్తీకి నిర్వహించే

మిగతా1 2లో..

## టెట్ నోటిఫికేషన్-2026 విడుదల

- జూన్ 15 నుంచి 30 వరకు పరీక్షలు
- ఏప్రిల్ 15 నుంచి దరఖాస్తులు షురూ

హైదరాబాద్,ఏప్రిల్13(ప్రజాజ్యోతి): తెలంగాణలో టెట్ (ఉపాధ్యాయ అర్హత పరీక్ష) నోటిఫికేషన్-2026 విడుదలైంది. ఏప్రిల్ 15 నుంచి దరఖాస్తులు ప్రారంభం కానుండగా,

మిగతా 2లో..




# రాజకీయ కుట్ర..

## మహిళా రిజర్వేషన్లతో పునర్విభజన లింక్ ఎందుకు?

- ఇందులో బిజెపి రాజకీయ కుట్ర దాగి ఉంది
- పునర్విభజనను రాజకీయ పావుగా వాడుకుంటున్న మోడీ
- జనాభా లెక్కల అనంతరం మహిళా బిల్లు అని చెప్పారు
- ఆ మేరకే గతంలో బిల్లు పెట్టి.. ఇప్పుడీ హడావిడి ఎందుకు?
- పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై అనుమానాలు ఉన్నాయి
- 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలి
- జనాభా లెక్కల తరువాత నియోజకవర్గాల పునర్విభజనపై చర్చ
- దక్షిణాదిని దెబ్బతీసే కుట్రలో భాగంగానే ఉత్తరాది సీట్ల పెంపు
- 50శాతం సీట్ల పెంపు ఏ ప్రాతిపదకనో ఎందుకు చెప్పడం లేదు
- మీడియా సమావేశంలో కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం
- 15మంది బీజేపీ అధ్యక్షులు మారినా.. మహిళలకు చోటేది
- ముఖ్య పదవుల్లో కూడా మహిళలకు చోటివ్వని బీజేపీ
- కాంగ్రెస్‌లో ఇందిర, సోనియాలు అధ్యక్షులుగా పనిచేశారు
- బండి సంజయ్ విమర్శలు మాని నిజాలు తెలుసుకోవాలి
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి చురకలు

**50 శాతం సీట్లను జనాభా ప్రాతిపదికన, మిగతా 50 శాతం సీట్లను ఆర్థిక తోడ్పాటును అధికంగా అందిస్తున్న రాష్ట్రాలకు కేటాయించాలని రేవంత్ రెడ్డి కేంద్రానికి సూచించారు. దీనిపై జాతీయ స్థాయిలో చర్చ జరిపి నిర్ణయం తీసుకోవాలన్నారు. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు వద్దని దక్షిణాది రాష్ట్రాలు గట్టిగా చెప్పాయని, దక్షిణాది రాష్ట్రాల వ్యతిరేకత వల్ల మోదీ కొత్త ప్రతిపాదన తీసుకువచ్చారని, ప్రతి రాష్ట్రంలో 50 శాతం సీట్లు పెంచుతామని మోదీ చెప్తున్నారని తెలిపారు. యూపీ, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో సీట్లు భారీగా పెరగనున్నాయని, ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య లోక్‌సభ సీట్లలో అంతరం భారీగా పెరుగుతుందని అంచనా వేశారు. సీట్ల పెంపు తర్వాత దక్షిణాదిలో లోక్‌సభ సీట్లు 195 అవుతాయని, సీట్ల పెంపు తర్వాత ఉత్తరాదిలో సీట్లు 620కి పెరుగుతాయని, ఉత్తర, దక్షిణాది మధ్య ప్రస్తుతం ఉన్న 210 సీట్ల అంతరం 412కు పెరుగుతుందని వివరించారు.**

హైదరాబాద్,ఏప్రిల్13(ప్రజాజ్యోతి): మహిళారిజర్వేషన్లు, పునర్విభజనను కలపడంతో రాజకీయ కుట్ర ఉందని సిఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. 2026 జనాభా లెక్కల ప్రకారం మహిళా రిజర్వేషన్లబిల్లు తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో పాటు కట్టుబడి ఉంటామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. హిళలరాజకీయసాధికారితకు కాంగ్రెస్ మొదటి నుంచి కట్టుబడి ఉ ంది..నియోజకవర్గాల పునర్విభజనను ప్రధాని మోదీ రాజకీయ పావుగా ప్రమాదకరంగా వాడుకుంటున్నాడని ఆరోపించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది రాజకీయ పార్టీలకో, ప్రభుత్వానికో సంబంధించిన అంశం కాదని స్పష్టం చేసిన సీఎం రేవంత్, దీనిని మహిళా రిజర్వేషన్లతో కలిపి చూపించడం సరైంది కాదన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ రెండు అంశాలను కలిపి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని విమర్శించారు. సోమవారం సాయంత్రం సచివాలయంలో ఆయన మంత్రులు, ఎంపిలు, ఇతర నాయకులతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో

మిగతా 2లో..

## ఐటీ ఉద్యోగుల భద్రతపై ప్రత్యేక దృష్టి

- ఆదివాసీ, గిరిజనుల సమగ్ర అభివృద్ధికి కృషి
- సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

హైదరాబాద్,ఏప్రిల్13(ప్రజాజ్యోతి): ఆదివాసీ, గిరిజన ,ఏజెన్సీ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మౌలిక వసతుల కల్పనకు అడ్డంకిగా ఉన్న సమస్యల పరిష్కారం పైన ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆయన తెలిపారు. ఆదివాసీ, గిరిజన,ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల పైన మంత్రి సీతక్క నేతృత్వంలో గిరిజన,

మిగతా 2లో..

# ఇరాన్ ఓడరేవుల దిగ్బంధనం

- ఇరాన్ ఓడరేవులను అడ్డుకుంటోన్న అమెరికా
- పెద్దఎత్తున రంగంలోకి అమెరికా బలగాలు
- పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధమేఘాలు
- ఇరాన్‌పై దాడికి ట్రంప్, ఇజ్రాయెల్ సమాలోచనలు
- ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళన
- హోర్ముజ్ దిగ్బంధిస్తే తీవ్ర పరిణామాలు
- ఘాటుగా హెచ్చరికలు చేసిన ఇరాన్
- అమెరికా ట్యాంక్ విమానానికి తూట్లు
- భారీగా నష్టం కలిగించిన ఇరాన్



వాషింగ్టన్,ఏప్రిల్13(ప్రజాజ్యోతి): అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరో మలుపు తిరిగాయి. హర్మూజ్ జలసంధిని తెరిచేందుకు ఇరాన్ ససేమిరా అంటుండగా ఆ దేశ ఓడరేవులను అమెరికా దిగ్బంధించడం ప్రారంభించింది. ఇరాన్ ఓడరేవుల్లోకి ప్రవేశించే, అక్కడి నుంచి బయటకు వెళ్లే అన్ని నౌకలను అడ్డుకుంటోంది. తమ ఓడరేవులను దిగ్బంధిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించిన ఇరాన్, తమ ఓడరేవుల భద్రతకు ముప్పు వాటిల్లితే

మిగతా 2లో..

## క్రూడాయిల్ బ్యారెల్ ధర 103 డాలర్లకు చేరిక

### భారీ నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

న్యూఢిల్లీ,ఏప్రిల్13(ప్రజాజ్యోతి): పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు మొదలు కావడంతో ముడి చమురు ధరలు భగ్గుమన్నాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 103 డాలర్లకు చేరుకుంది.

మిగతా 2లో..

## మహిళా రిజర్వేషన్లపై రేవంత్‌కు అవగాహన లేదు

### పార్లమెంట్ చర్చలో ఎంపీలు ఎవరైనా మాట్లాడవచ్చు

### రేవంత్ ఎక్స్ పోస్ట్‌పై కిషన్ రెడ్డి అభ్యంతరం

హైదరాబాద్,ఏప్రిల్13(ప్రజాజ్యోతి): మహిళా రిజర్వేషన్లపైన సీఎం రేవంత్ రెడ్డి అవగాహన లోపంతో మాట్లాడుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 15, 16, 17 తేదీల్లో పార్లమెంట్‌లో జరిగే చర్చలో అందరు ఎంపీలు మాట్లాడవచ్చని వెల్లడించారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. మహిళా రిజర్వేషన్లపై రాజకీయాలు చేయొద్దని కాంగ్రెస్‌ని కోరారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి

మిగతా 2లో..



## బీఆర్ఎస్‌తో పొత్తు ఇక్కడికే పరిమితం

### ఖానాపూర్ సభలో బీజేపీ అధ్యక్షుడు రాం

నిర్మల్,ఏప్రిల్13(ప్రజాజ్యోతి): పొత్తులపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయం సాధించడాన్ని పురస్కరించుకుని నిర్మల్‌లో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ..

మిగతా 2లో..

# 22 నుంచి ఆర్టీసీ ఉద్యోగుల సమ్మె

- సమ్మెకు వెళ్తున్నట్లు జేఏసీ ప్రకటన
- ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి
- జేఏసీ వైస్‌ఛైర్మన్ థామస్‌రెడ్డి డిమాండ్




హైదరాబాద్,ఏప్రిల్13(ప్రజాజ్యోతి): తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది. ఏప్రిల్ 22 నుంచి సమ్మెకు వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ ప్రకటించింది. గత నెల 13న సమ్మె నోటీసులు ఇచ్చామని, రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం నుంచి ఎలాంటి స్పందన రాలేదని ఆర్టీసీ జేఏసీ తెలిపింది. సమ్మె నివారణ చర్యలు ప్రభుత్వం చేపట్టాలని ఆర్టీసీ జేఏసీ కోరింది. తెలంగాణ ప్రభుత్వం, యాజమాన్యం ముందు 32 డిమాండ్లు పెట్టామని తెలిపారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని జేఏసీ వైస్‌ఛైర్మన్ థామస్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతభత్యాలు

మిగతా 12లో..

## పోలింగ్ కేంద్రాల్లో బయోమెట్రిక్స్‌పై పిల్

### కేంద్రం, ఈసీకి సుప్రీంకోర్టు నోటీసులు

న్యూఢిల్లీ,ఏప్రిల్13(ప్రజాజ్యోతి): ఎన్నికల నిర్వహణ విషయంలో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. దొంగ ఓట్లను అరికట్టేందుకు పోలింగ్ కేంద్రాల్లో ఫింగర్ ప్రింట్, ఐరిస్ బయోమెట్రిక్ గుర్తింపు వ్యవస్థను అమలు చేయాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణను చేపట్టేందుకు సోమవారం సుప్రీంకోర్టు

మిగతా 2లో..

## పోచారం గారు ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోండి

### టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

నిజామాబాద్,ఏప్రిల్13(ప్రజాజ్యోతి): రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని, ఇబ్బందులు ఉన్న విషయం పోచారం శ్రీనివాస్ రెడ్డికి తెలుసని అన్నారు. కొంచెం ఓపిక పట్టాలని, త్వరలోనే అన్నీ

మిగతా 2లో..

## కాళేశ్వరం బ్యారేజీల

# పునరుద్ధరణ


### పరీక్షల వేగం కోసం స్టీరింగ్ కమిటీ ఏర్పాటు

### ప్రాజెక్టుల మరమ్మతులపై ఉత్తమ్ సమీక్ష



హైదరాబాద్,ఏప్రిల్13(ప్రజాజ్యోతి): కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని బ్యారేజీల పునరుద్ధరణ పనుల వేగవంతంపై సర్కార్ దృష్టి సారించింది. వేల కోట్ల విలువైన సాగునీటి పథకాన్ని సాధ్యమైనంత త్వరగా వినియోగంలోకి తెచ్చేలా కసరత్తు చేస్తోంది. అందుకు అనుగుణంగా బ్యారేజీల పునరుద్ధరణకు పరీక్షిత్ మెహ్రా నేతృత్వంలో స్టీరింగ్ కమిటీ ఏర్పాట్లు చేసినట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు. మేడిగడ్డను కనీసం పాక్షికంగానైనా వినియోగంలోకి తేవాలని మంత్రి సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనుల పర్యవేక్షణకు నీటిపారుదల రంగ నిపుణుడు కర్నల్ పరీక్షిత్ మెహ్రా కన్వీనర్‌గా

మిగతా 12లో..

# సంపాదకీయం

## అంబేడ్కర్ ఆశయాలకు పట్టం కట్టాలి !

అంబేడ్కర్ మహాశయుడు ఈ దేశం గురించి గొప్పగా కలలు కన్నారు. తన దేశాన్ని ఉన్నతంగా చూడాలను కున్నారు. అస్పృశ్యతను పూర్తిగా నిర్మూలించడంతో పాటు, అందరికీ విద్య దక్కాలన్న ఆశయం ఆయనది. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ.. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్. దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సార్వభౌమాధి కారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యంగాన్ని రూపొందించారు. వివిధ రకాల భాషలు, ఆచారాలు, మతాలూ ఉన్నటువంటి ఈ దేశంలో ఆయన ముందు చూపుతో రాసిన రాజ్యాంగం అనుసరించి ఇప్పుడు మన దేశం నడుస్తుంది అంటే ఆయన గొప్పతనం ఏంటో అర్థం అవుతుంది. ఆయన కేవలం దళితుల కోసమో లేక వాళ్ళ రిజర్వేషన్ ల కోసమో మాత్రమే కృషి చేయలేదు. ఆడవాళ్ళకి మగవాళ్ళకి సమానమైన జీతాలు ఉండాలని, ఆడవాళ్ళకి ప్రెగ్నెన్సీ టైం లో లీవ్స్ ఇవ్వాలని, పని గంటల సమయాన్ని 12 నుండి 8 గంటలు చేయాలనీ, స్త్రీలకూ ఆస్తి హక్కు ఇవ్వాలని ఇలా ఎన్నో అంశాలలో ఈయన కృషి చేసారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని యావత్ భారతావని ఆయన ఆశయాలపై ఇప్పటికైనా అధ్యయనం చేయాలి. ఎంతసేపు అంబేద్కర్ పేరు చెప్పి విగ్రహాలు పెట్టడం, సభలు పెట్టడం కాదు. ఆయన దేశానికి అందించిన విలువైన సూచనలు పాటించలి. ఆయన కోరుకున్న సమాజం కోసం పాలకులు ఆలోచన చేయాలి. అందుకు నడుం బిగించాలి. జయంతి సభల్లో ఉపన్యాసాలు ఇవ్వడం మానాలి. ఒకానొక సమయంలో అంటరానితనం పేరు తో అట్టడుగు వర్గాల ప్రజల పరిస్థితి ఏవిధంగా ఉండేదన్నది ఆయన జీవితమే పెద్ద ఉదాహరణ. అప్పటి వరకు మూగ బోయిన అణగారిన ప్రజలకు గొంతుకయ్యాడు. అయితే కొందరు రాజకీయంగా ఆయనను ఎదగకుండా చేశారు. స్వాతంత్ర్యం రాగానే నెహ్రూ బదులు అండేబ్కర్‌ను ప్రధానిని చేసివుంటే మనదేశ రాత మరోలా ఉండేది. కానీ నెహ్రూ, గాంధీల కుట్రలకు ఆయన బలయ్యారు. భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆర్థిక నిపుణుడు, దళితో ద్ధారకుడు, మహా మేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి, ఇలా ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే. అందుకే నేమో ఆయనను ఆనాటి నేతలు దూరం పెట్టారు. ఈనాటి నేతలు విగ్రహాలు పెట్టి, కేవలం చెక్క భజనలు చేస్తున్నారు. కానీ ఆయన స్వప్నించిన భారతాన్ని ఆవిష్కృతం చేసే ప్రయత్నాలు చేయడం లేదు. 1891 వ సంవత్సరం ఏప్రిల్ 14 వ తేదీన రాంజీ మాలోజి సక్పాల్ ,భీమాబాయ్ దంపతులకు మధ్యప్రదేశ్ లోని మావ్ గ్రామంలో మహర్ కులంలో అంబేద్కర్ జన్మించారు. అప్పట్లో ఈ కులం వారిని అంటరానివారిగా పరిగణించేవారు. దళితుడు అనే కారణంతో ఈయన చిన్న వయసు నుండే ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. చిన్నప్పుడు వాళ్ళ అన్నయ్యతో కలిసి వేరే ఊరుకి నడిచి వెళ్తుంటే బాగా దాహం వేయడంతో దగ్గరలో ఉన్న ఒక ఇంటికి వెళ్లి తాగడానికి నీటిని అడిగితే అంబేద్కర్ మహర్ కులానికి చెందిన వారు అని తెలిసి నీళ్లు ఇవ్వకపోగా, పక్కనే ఉన్న మురికి గుంటలో నీటిని తాగమని తిట్టి పంపించారు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఇలాంటి అనేక అవమానాలను అంబేద్కర్ ఎదుర్కొన్నారు. అందుకే ఇలాంటి వ్యవస్తను నిరసించాడు. అలాగని మిగతా కులాల వారిని ఏనాడూ ఆయన ఈసడించుకోలేదు. ఇది వ్యవస్థాగతమైన లోపంగా గుర్తించారు. తన ఆలోచనలను రాజ్యాంగ రచనలో చూపారు. భారత దేశం ఉన్నతంగా ఉండాని కోరుకున్నాడు. దేశ విభజనను తీవ్రంగా వ్యతిరేకించారు. ఇదే విషయాన్ని నిర్మొహమాటంగా చెప్పారు. కానీ వారెవ్వరూ అంబేద్కర్‌ను లెక్కచేయలేదంటే, ఆయన పట్ల వారికి గల ప్రేమానురాగాలు ఏపాటివో వేరుగా చెప్పాల్సిన పనిలేదు. అమెరికాలో మొదటి సారిగా అంబేద్కర్ స్వేచ్ఛ అంటే ఏంటో చూసారు. అప్పుడు భారత దేశంలో ఉన్నట్టుగా కుల, జాతి వివక్షత లేదు. అందరికి సమానమైన గౌరవం, అవకాశాలు దక్కేవి. 1917 లో అంబేద్కర్ వెనక్కి వచ్చి ఒప్పందం ప్రకారం బరోడా సంస్థానంలో రక్షణశాఖలో ఉద్యోగంలో చేరారు.క్కడ ఆయనకి ఒక గొప్ప అధికారిగా ఉద్యోగం దక్కింది కానీ ఈయన నిమ్న కులస్తుడు కావడంతో ఆయన కింద ఉండే ఉద్యోగులు కూడా ఆయనని గౌరవించే వారు కాదు. ఏదైనా ఒక ఫైల్ ఇవ్వాలంటే దూరం నుండే ఆయన టేబుల్ మీదకు విసిరేసేవారు. చదవాలన్న, పని చేయాలన్న, ఉండడానికి ఇల్లు కావాలన్నా, చివరికి నీళ్లు తాగాలన్న కూడా కులం అడ్డు వచ్చేది. ఉద్యోగం చేసుకుంటూనే 1927 నుండి అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేయడం మొదలు పెట్టాడు. ఇలా మహద్ లో దళితుల మహా సభని ఏర్పాటు చేసారు. దేశంలో నలుమూలల నుండి కొన్ని వేళ మంది దళితులు ఆ సభకు హాజరయ్యారు. అప్పటివరకు దళితులు మహద్ లోని చెరువులో నీటిని తాగడానికి అనుమతి ఉండేది కాదు. కానీ అంబేద్కర్ ఆ సభలో దానికి వ్యతిరేకంగా పోరాడి ఆ చెరువులో నీటిని తాగడానికి అనుమతి వచ్చేలా చేసారు. కొల్హపూర్ మహారాజ్ సాహు మహారాజ్ అస్పృశ్యత , అంటరానితనాన్ని నివారించడానికి కృషి చేస్తున్నారు అని తెలుసుకుని ఆయన సహకారంతో మూగ వాళ్ళకి నాయకుడు అనే అర్థం వచ్చేలా 'మూక్ నాయక్' అనే పత్రికను అలాగే బహిష్కృత్ భారత్, జనతా , ప్రబుద్ధ భారత్ అనే పత్రికలూ నడిపారు. ళితులకు బడులలోకి, గుడులలోకి వెళ్ళడానికి అనుమతి పొందేలా ఉద్యమాలు చేపట్టి విజయం సాధించారు. ఆయన అంత స్థాయికి ఎదిగారు అంటే కారణం చదువు. ఞబట్టే ఆయన అందరికి చదువు అందాలని కృషి చేసారు. అయితే సంపద కోసమో, అధికారం కోసమో పోరాటం చేయలేదు అట్టడుగు వర్గాల స్వేచ్ఛ కోసం ఆయన పోరాడేవారు. శోధించు, సమీకరించు, పోరాడు అనే సిద్దాంతంతో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, కులమాత బేధాలు లేని సమాజం కోసం కృషి చేసేవారు.స్వాతంత్రం వచ్చిన తరువాత అంబేద్కర్ కి కేంద్ర మండలిలో మొట్ట మొదటి న్యాయశాఖ మంత్రి గా పదవి వచ్చింది. అంతేకాదు భారత దేశపు రాజ్యాంగాన్ని రాసే అవకాశం దక్కింది. అయితే రాజ్యాంగం రచించడానికి నియమించిన సభ్యులలో ఒకరు రాజీనామా చేయడం, మరొకరు మరణించడం, కొంతమంది అమెరికాలో ఉండిపోవడం, మరికొంతమంది రాష్ట్ర రాజకీయాలలో నిమగ్నులవడం ఇలా రకరకాల కారణాల వలన భారత రాజ్యాంగం రచించే బాధ్యతంతా అంబేద్కర్ మీద పడింది. దాంతో ఆయన రాత్రీపగలు అనే తేడా లేకుండా నిరంతరం రాజ్యాంగ రచనలోని ఉండేవారు. తరువాత కొద్ది రోజులకి అనారోగ్యం కారణంగా 1956 డిసెంబర్ 6 వ తేదీన అంబేద్కర్ మరణించారు. ఆయన మరణించినగాని ఆయన కృషి ఇప్పటికీ ఎంతో మంది జీవితాలలో వెలుగుని నింపుతుంది. ఒకవేళ ఆయన పూనికుని ఉండకపోతే ఈనాటికి బడుగు బలహీన వర్గాల జీవితాలు ఇంకా అలాగే ఉండిపోయే వేమో.

## మహిళా రిజర్వేషన్లపై రేవంత్‌కు అవగాహన లేదు

మొదటిపేజీ తరువాయి..

మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ఎక్స్ పోస్టుపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పరిపాలన చేసిందని.. అంబేద్కర్ చెప్పిన మహిళల రిజర్వేషన్ల గురించి ఎందుకు పట్టించుకో లేదని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహిళలకు రిజర్వేషన్లు తీసుకువస్తుంటే కోడి గుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం కాంగ్రెస్ నేతలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. 70 కోట్ల మంది మహిళల గౌరవాన్ని పెంచాలని.. వారికి హక్కులు కల్పించాలని రిజర్వేషన్లు తీసుకువస్తున్నామని చెప్పారు. తాము దక్షిణాదిలోనే ఉన్నామని.. ఎవరికీ అన్యాయం జరగకుండా మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలంటే డీలిమిటేషన్ చేయాల్సిందేనని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతలు మహిళా రిజర్వేషన్లకు సహకరించాలని కోరారు. పూర్తిస్థాయి సెన్సెస్ రావాలంటే రెండు సంవత్సరాల సమయం పడుతుందని.. మిడిమిడి జ్ఞానంతో మాట్లాడవద్దని హితవు పలికారు. వారానికి ఒకసారి ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు వెళు న్నారో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక కార్పొరేషన్ పదవి ఇవ్వాలన్న ఢిల్లీకి కట్టలు మోయాలని విమర్శించారు. బీజేపీ విధానం అది కాదని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## క్రూడాయిల్ బ్యారెల్ ధర 103 డాలర్లకు చేరిక

మొదటిపేజీ తరువాయి..

హోర్ముజ్‌ను దిగ్బంధిస్తామని ట్రంప్ ప్రకటించడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లు డీలాపడ్డాయి. మరోవైపు డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మరింత పతనమైంది. ఇన్ని వ్యతిరేకతల నేపథ్యంలో సోమవారం సూచీలు నష్టాలతో ప్రారంభమయ్యాయి. నష్టాలతోనే రోజును ముగించాయి. గత సెషన్ ముగింపు (76,794)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 1600 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కదలాడింది. అయితే ఉదయం భారీ నష్టాలను చవి చూసిన సూచీలు మధ్యాహ్నం తర్వాత కాస్త కోలుకున్నాయి. చివరకు సెన్సెక్స్ 702 పాయింట్ల నష్టంతో 76,847 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 207 పాయింట్ల నష్టంతో 23,842 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్, నిఫ్టీలో జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ, ఎమ్‌సీఎక్స్ ఇండియా, వోల్టాస్, సోలార్ ఇండస్ట్రీస్, అదానీ పవర్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. ఐచర్ మోటార్స్, చోలా ఇన్వెస్ట్‌మెంట్, మారుతీ సుజుకీ, నిప్పాన్, ఏపీఎల్ ఆపోలో మొదలైన షేర్లు నష్టాలు మూటగట్టుకున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 307 పాయింట్లు నష్టపోయింది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 330 పాయింట్లు కోల్పోయింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 93.38గా ఉంది.

## బీఆర్ఎస్‌తో పొత్తు ఇక్కడికే పరిమితం

మొదటిపేజీ తరువాయి..

భవిష్యత్తులో బీజేపీ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోదని స్పష్టం చేశారు. ఖానాపూర్‌లో బీఆర్ఎస్‌తో జరిగిన పొత్తు స్థానిక నాయకుల మధ్య మాత్రమే జరిగిందని.. పార్టీ స్థాయిలో కాదని వివరించారు. ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, పోలీసుల బలంతో గుండాయిజం చేసినా ప్రజలు బీజేపీకి మద్దతు ఇచ్చి పట్టం కట్టారని అన్నారు. కాంగ్రెస్ అధికారబలం ఖానాపూర్‌లో పనిచేయలేదని ఆయన పేర్కొన్నారు. తలసరి ఆదాయం ఉంటేనే అసెంబ్లీ సీట్లు పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరమని రాంచందర్ రావు విమర్శించారు. ఈ వ్యాఖ్యలు పేదవారిని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని అణచివేయాలనే ఉద్దేశంతో చేసినట్లుగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. 50 ఏళు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ మహిళల హక్కుల గురించి మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బీజేపీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యంతో ఏప్రిల్ 16న మహిళా రిజర్వేషన్ కోసం ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టనుందని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు వెల్లడించారు.

## ఐటీ ఉద్యోగుల భద్రతపై ప్రత్యేక దృష్టి

మొదటిపేజీ తరువాయి..

ఆదివాసీ ఎమ్మెల్యేల బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిసి పలు సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతు ఆదివాసీ,గిరిజనుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో చెక్ డ్యాం ల నిర్మాణంపైన దృష్టి సారిస్తామని వారికి సీఎం హామీ ఇచ్చారు. వీటి ద్వారా తాగు, సాగు నీటి అవసరాలను తీర్చవచ్చునని ఆయన అన్నారు. చెక్ డ్యాం లు, రహదారుల నిర్మాణం కోసం అటవీ శాఖ నుంచి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. వీలైనంత త్వరగా అటవీ శాఖ నుంచి అనుమతులు వచ్చేలా చూస్తానన్నారు. ఆదివాసీ,గిరిజన రైతులు సాగు చేస్తున్న భూముల్లో బోర్లు వేయడానికి అనుమతులు ఇవ్వాలని చేసిన విజ&ఞప్తికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. అటవీశాఖ అభ్యంతరాల వల్ల రహదారుల మరమ్మత్తులు ఆలస్యం అవుతాయని, కొన్ని చోట్ల కొత్త రహదారులకు అనుమతులు ఇవ్వడం లేదని వారు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. వీలైనంత త్వరగా వీటిపైన నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. ఆదివాసీ, గిరిజన ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోటా పెంచే విషయాన్ని పరిశీలిస్తామని ఈ సందర్భంగా ఆయన వారికి హామీ ఇచ్చారు. ఐటీడీఏ లను మరింత బలోపేతం చేస్తామన్న ముఖ్యమంత్రి ఆదివాసీ, గిరిజనులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసిన వారిలో ఉన్నారు.

# ఇరాన్ ఓడరేవుల దిగ్బంధనం

మొదటిపేజీ తరువాయి..

పర్షియన్ గల్ఫ్, ఒమన్ సముద్రంలోని ఏ దేశపు ఓడరేవూ సురక్షితంగా ఉండదని ఇప్పటికే తేల్చిచెప్పింది. అమెరికా చర్యలతో ఇరాన్ ప్రతిచర్యలు ఎలా ఉంటుందనేది ఉత్కంఠగా మారింది. ఇరాన్-అమెరికా మధ్య శాంతి చర్చలు విఫలమైన తర్వాత హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిపించే వ్యూహంలో భాగంగా అధ్యక్షుడు ట్రంప్ కఠిన చర్యలకు దిగారు. ఇరాన్ ఓడరేవులకు వెళ్లే, అక్కడి నుంచి వచ్చే నౌకలను అడ్డుకోవాలని అమెరికా నౌకాదళాన్ని ఆదేశించగా ఆ మేరకు చర్యలు ప్రారంభమయ్యాయి. ట్రంప్ ఆదేశాల మేరకు అమెరికా నౌకాదళం పెద్దఎత్తున బలగాలను రంగంలోకి దించింది. ఖూూ అబ్రహం లింకన్, ఖూూ రోనాల్డ్ రీగన్ అనే రెండు క్యారియర్ స్ట్రైక్ గ్రూపులను మోహరించింది. ఈ రెండు యాంఫిబియస్ రెడీ గ్రూపుల్లో మొత్తం 20 యుద్ధనౌకలు, 200 పైగా విమానాలు ఉంటాయి. వాటిని ఇరాన్‌కు సమీపంగా తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. హర్మూజ్ జలసంధిలో ఇరాన్ అమర్చిన మైన్‌లను తొలగించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైనట్లు ఖూ సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. ఇరాన్‌కు వచ్చి వెళ్లే అన్ని నౌకలను అడ్డుకుంటామని చెప్పిన అమెరికా, ఏ దేశమైనా సరే అనుమతి తీసుకోవాల్సిందేనని తేల్చిచెప్పింది. ఆహార, వైద్య సంబంధ నౌకలను మాత్రం తనిఖీల తర్వాత అనుమతిస్తామని తెలిపింది. దీంతో పాటు ఆంక్షలు విధించిన ఇరాన్ చమురును కొనుగోలు చేసే లేదా విక్రయించే ఎవరిపైనైనా తీవ్రంగా విచారణ జరుపుతామని అమెరికా హెచ్చరించింది. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియా మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారింది. ఏ క్షణాన ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. మరోవైపు, ఇరాన్‌పై మళ్లీ దాడులు ప్రారంభించేందుకు అమెరికా, ఇజ్రాయెల్ సిద్ధమవుతున్నట్లు వార్తలు రావడం ఆందోళన కలిగిస్తోంది. హర్మూజ్ జలసంధిని దిగ్బంధిస్తామని అమెరికా సెంట్రల్ కమాండ్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో పాటు ఇరాన్‌పై పరిమిత స్థాయిలో సైనిక దాడులను పునరుద్ధరించేలా అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ సలహాదారులు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే, ఈ దాడులకు ట్రంప్ అంగీకరిస్తారా? లేదా అనేదానిపై ఇంకా స్పష్టత లేదు. ఇరాన్ (ఎసజీని)ను నలువైపులా నిర్బంధించి, హర్మూజ్ జలసంధిపై నియంత్రణ తెచ్చుకోవాలని ట్రంప్ భావిస్తున్నట్లు సమాచారం. మిత్ర దేశాలతో కలిసి ఈ మార్గంలో ప్రయాణించే నౌకలకు భద్రత కల్పించే అంశంపై అమెరికా అధ్యక్షుడు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. అటు, ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ కూడా ఇరాన్‌పై దాడులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఐడీఎఫ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఇయాల్ జమీర్ తన సైన్యాన్ని ఆదేశించినట్లు ఇజ్రాయెల్ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇరాన్‌పై దాడుల పునరుద్ధరణ విషయంలో ట్రంప్ నిర్ణయం కోసం ఇజ్రాయెల్ ఎదురుచూస్తున్నట్లు ఆ కథనాలు తెలిపాయి. అయితే, ఈలోగా టెహ్రాన్ తమపై దాడి చేస్తే మాత్రం ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని ఐడీఎఫ్ హెచ్చరిస్తోంది. ఇదిలా ఉండగా.. యూఎస్-ఇరాన్ చర్చలు విఫలం కావడంతో పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలు చెలరేగాయి. ఇరాన్ పోర్టుల నుంచి నౌకలు హోర్ముజ్ మీదుగా రాకపోకలు సాగించకుండా నేటి సాయంత్రం 7.30 (భారత కాలమానం ప్రకారం) నిర్బంధం విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దీంతో పాటు ఇరాన్‌పై యూఎస్, ఇజ్రాయెల్‌లు మళ్లీ దాడులు చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.అణు కార్యక్రమాన్ని వదులుకునేలా ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ఇజ్రాయెల్ దాడులను ప్లాన్ చేస్తున్నట్టు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఆర్మీ సిద్ధంగా ఉండాలని ఇప్పటికే ఇజ్రాయెల్ రక్షణ దళం చీఫ్ లెఫ్టెనెంట్ జనరల్ జమీర్ ఆదేశించారు.

## రాజకీయ కుట్ర..

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం జరుగుతోందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మహిళలకు ఓటుహక్కు, రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళలు ముఖ్యమైన పదవులు చేపట్టిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ రెండూ వేర్వేరు అంశాలని స్పష్టం చేసిన రేవంత్ రెడ్డి, వీటిని కలిపి బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా 2011 జనాభా లెక్కల ఆధారంగా ఈ రెండు అంశాలను అనుసంధానించడం వెనుక రాజకీయ కుట్ర, వివక్ష ఉన్నాయని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తమ పూర్తి మద్దతు ఉందని ప్రకటించిన సీఎం రేవంత్, ప్రస్తుతం ఉన్న పార్లమెంట్ సీట్ల ఆధారంగానే ఈ బిల్లును అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలోనే ఈ బిల్లును అమలు చేసి ఉంటే, మరింత మంది మహిళలు పార్లమెంట్‌కు ఎన్నికయ్యేవారని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రాజ్యాంగంలోనే పురుషులతో పాటు మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అప్పటికిప్రపంచంలోని చాలా దేశాల్లో మహిళలకు ఓటు హక్కు లేదు. పురుషులతో పాటు మహిళలకు సమాన అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. దేశ ప్రధానిగా, రాష్ట్రపతిగా, లోక్ సభస్పీకర్ గా, ముఖ్యమంత్రులుగా, గవర్నర్లుగా చాలా రాజ్యాంగబద్దమైన పదవుల్లో మహిళలకు కాంగ్రెస్ అవకాశం కల్పించిందని గుర్తు చేశారు. మహిళల నాయకత్వంలోపనిచేసిన పార్టీ కాంగ్రెస్.. రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లోమహిళలకురిజర్వేషన్లుతీసుకువచ్చారు.. సోనియా గాంధీ నాయకత్వంలో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చారు.. అప్పుడు రాజ్యసభలో ఆమోదించారు..బీజేపీ సహకరించకపోవడం వల్లనే లోక్ సభలోమహిళారిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందలేదన్నారు. ఇంతకాలం ప్రధాని మోదీ ఈ బిల్లును పట్టించుకోలేదు. 2023 లో మహిళారిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతుఇచ్చింది.. 2026 జనాభాలెక్కల తర్వాతగెజిట్ ఆధారంగా మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తామని చట్టం చేశారు... 2026జనభా లెక్కలు పూర్తి చేసి అమలు చేయకుండా 2011జనాభాలెక్కల ఆధారంగా చట్టం ముందుకు తెస్తున్నారు.. 2026జనాభా లెక్కలప్రకారం నిబంధనను సవరించుకుంటే 2029 లోక్ సభతో పాటు వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలుచేయొచ్చన్నారు. ఇకపోతే 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేయాలని ఎన్డీయే చూస్తోందన్నారు. కానీ, 2026 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలన్నది కాంగ్రెస్ డిమాండ్ అని చెప్పారు. ఈ రెండింటినీ కలపడం, పాత జనాభా లెక్కల ప్రకారం వెళ్లడంలో కుట్ర ఉందని ఆక్షేపించారు. 33శాతం మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. ఈ రిజర్వేషన్లను అర్నెల్లలోనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## దోస్త్ నోటిఫికేషన్ వచ్చేసింది

మొదటిపేజీ తరువాయి..

దోస్త్ నోటిఫికేషన్‌ను తెలంగాణ ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. ఈనెల 15వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు తొలి విడతలో సీట్ల భర్తీ పక్రియ కొనసాగుతుంది. అర్హులైన విద్యార్థులు రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఏప్రిల్ 30వ తేదీ నుంచి మే 8వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఒక మే 14వ తేదీన తొలి దశ సీట్ల కేటాయింపు జరగనుంది. సీట్ల కేటాయింపు అనంతరం ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఇక రెండో దశ సీట్ల రిజిస్ట్రేషన్ పక్రియ మే 15వ తేదీ నుంచి మే 25వ తేదీ వరకు కొనసాగనుంది. మే 15వ తేదీ నుంచి మే 26వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. మే 30వ తేదీ సీట్లు కేటాయిస్తారు. మూడో విడత రిజిస్ట్రేషన్ పక్రియ మే 31వ తేదీ నుంచి జూన్ 15వ తేదీ వరకు జరగనుంది. జూన్ 16వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. జూన్ 20వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుంది. రెండో, మూడో విడత సీట్ల కేటాయింపు అనంతరం కూడా ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో జూన్ 20 నుంచి 27వ తేదీ మధ్యలో హాజరై అడ్మిషన్ పక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. జూన్ 29, 30వ తేదీల్లో ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. జూలై 1వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయి.

## టెట్ నోటిఫికేషన్-2026 విడుదల

మొదటిపేజీ తరువాయి..

30 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. జూన్ 9 నుంచి టెట్ హాల్ టికెట్లు జారీ చేసి, జూన్ 15 నుంచి 30 వరకు ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించనున్నారు. జులై 28 నుంచి 31 మధ్య ఫలితాలు విడుదల చేస్తామని ప్రభుత్వం తెలిపింది.

## పోలింగ్ కేంద్రాల్లో బయోమెట్రిక్స్‌పై పిల్

మొదటిపేజీ తరువాయి..

అంగీకరించింది. ఈ మేరకు కేంద్రం, ఎన్నిక సంఘానికి నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీతో కూడిన ధర్మాసనం ఆ అంశంపై విచారణ చేపట్టింది. అయితే ప్రస్తుత జరుగుతున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ఈ విధానం అమలు చేయలేమని స్పష్టం చేసింది. తదుపరి పార్లమెంట్ లేదా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందు ఈ విధానాన్ని అమలు చేయాలా అనే అంశాన్ని పరిశీలించాల్సి ఉందని ధర్మాసనం పేర్కొంది. ఈ విధానం అమలు చేయాలంటే నిబంధనల్లో మార్పులు అవసరమవుతాయని, అలాగే ప్రభుత్వ ఖజానాపై భారీ ఆర్థిక భారం పడుతుందని తెలిపింది. ఈ అంశంపై తమ స్పందన తెలియజేయాలంటూ కేంద్రం, ఈసీతో పాటు పలు రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషన్‌ను న్యాయవాది అశ్విని కుమార్ ఉపాధ్యాయ్ దాఖలు చేశారు. ఓటింగ్ ప్రక్రియలో అవినీతి, అనుచిత ప్రభావం, నకిలీ, డూప్లికేటు ఓట్లు వంటి సమస్యలు ఇంకా కొనసాగుతున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇవి ఎన్నికల స్వచ్ఛత, విశ్వసనీయతను దెబ్బతీస్తున్నాయని చెప్పారు. ఆర్టికల్ 324 కింద ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పూర్తి అధికారాలు ఈసీకి ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక ఎన్నికల కోసం బయోమెట్రిక్ విధానం ప్రవేశపెట్టే అధికారం ఈసీకి ఉందని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో బయోమెట్రిక్ ధృవీకరణ ఉంటే నిజమైన ఓటర్లు మాత్రమే ఓటు వేయగలరని చెప్పారు.

## పోచారం గారు ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోండి

మొదటిపేజీ తరువాయి..

సర్దుకుంటాయని స్పష్టం చేశారు. కేటీఆర్ రెండు విషయాలు స్పష్టంగా ఒప్పకున్నారని.. దోపిడీ దౌర్జన్యం చేశామని అంగీకరించారని మహేశ్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పాదయాత్ర చేయవచ్చని.. స్వాగతిస్తామని తెలిపారు. అయితే పాదయాత్రలో ప్రజలకు వాస్తవాలు చెప్పాలని సూచించారు. గత 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసానికి పాల్పడిందని టీపీసీసీ చీఫ్ ఆరోపించారు. సింగరేణిలో విద్యుత్ కొనుగోళ్లలో బీఆర్ఎస్ అవినీతి చెరిపేస్తే చెదిరేది కాదని వ్యాఖ్యానించారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు కలిసి భారతీయ జనతా రాష్ట్ర సమితిగా మార్చినా తమకు ఇబ్బంది లేదని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదని ధీమా వ్యక్తం చేశారు. కవితకు తమకు ఏంటి సంబంధం అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఎవరు పార్టీ పెట్టుకున్నా స్వాగతిస్తామన్నారు. వారి కుటుంబ వాటాల పంచాయితీని తమపై అంటగట్టవద్దని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం సర్పంచ్ -నీలిమ రెడ్డి

**నేరడిగొండ, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలో ప్రజల దాహార్తిని




తీర్చేందుకు సామాజిక కార్యకర్త, భారాస నాయకుడు సాబ్లే సంతోష్ సింగ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి ఉప సర్పంచ్ గోతి గులాబ్ సింగ్ సోమవారం ఘనంగ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏలేటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎండల తీవ్రత దృష్ట్యా మండల కేంద్రానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం సంతోష్ సింగ్ ప్రతి ఏటా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సమాజ సేవలో ఆయన ఎల్లప్పుడూ ముందుంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సముద్రాల రతీష్, చిప్పరి రాజేశ్వర్, నాయకులు సాబ్లే భావ్ సింగ్, కచ్ కడ్ నాందేవ్, సాయి కిరణ్, బాల్ సింగ్, శ్రీకాంత్, రవి, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**- కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఎప్రిల్ 13, (ప్రజాజ్యోతి) :** ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసి సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ వసతి గృహాలను నిరంతరం తనిఖీ చేయాలని తెలిపారు. అలాగే, ముఖ్యమంత్రి బాసర పర్యటనను విజయవంతంగా నిర్వహించినందుకు అధికారులను అభినందించారు. ఇంటర్మీడియట్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించినందుకు సంబంధిత అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ అధ్యక్షుడు మనోజ్ కుమార్‌ను పరామర్శించిన రాష్ట్ర రథ సారథి రామచంద్రారావు



**ఖానాపూర్ ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ బీజేపీ పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ కాలికి శస్త్ర చికిత్స జరిగి గత కొంతకాలంగా నడవలేక ఉన్నారని తెలుసుకొని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ఆదిలాబాద్ ఎంపీ గోడం నాగేష్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ రాష్ట్ర అధికారప్రతినిధి పుల్లారావు యాదవ్ లు మనోజ్ ఇంటికి వెళ్ళి పరామర్శించారు త్వరగా అనారోగ్య పరిస్థితి నుంచి కోలుకోవాలని ఆకాంక్షించారు బీజేపీ నాయకులు తోకల బుచ్చన్న ఆకుల శ్రీనివాస్ ఉపేందర్ రవీందర్ రెడ్డి, గోడ పురం సందీప్ ఎనిగందుల నారాయణ పలువురు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## నింగూడ గ్రామంలో హెల్మెట్ అవగాహన కార్యక్రమం



**కేరమేరి ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి :** కేరమేరి మండలం లోని నింగూడ గ్రామం, అగర్ వాడ గ్రామపంచాయితీ పరిధిలో ఈరోజు "99 కార్యక్రమం"లో భాగంగా హెల్మెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంచేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా గ్రామస్థులకు హెల్మెట్ ధరించడం ఎంత ముఖ్యమో వివరించారు. ప్రమాదాలను నివారించడంలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు. అలాగే గ్రామపంచాయితీ స్థాయిలో భద్రతా చర్యలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ వడుగురే రోజా-సొనాజీ, ఉప సర్పంచ్ మూట సుజాత, వార్డు సభ్యులు చంద్రకళ, శంకర్, భీర్షావ్, గ్రామపంచాయితీ కార్యదర్శి బి.రాజు, ఆత్రం తిరుపతి (గా సెల్), గ్రామ పెద్దలు చటరే దత్తు, అన్నారావు, సెండే పోశెట్టి, వసంత, చాటారే శ్రీకాంత్, హన్మంతు, యువజన సంఘం అధ్యక్షుడు జి.సుధాకర్, ఉపాధ్యక్షులు తిరుపతి, వాసు, మొత్తిరావు, పవన్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు ఈ కార్యక్రమానికి మంచి స్పందన చూపించి, భవిష్యత్తులో భద్రతా నియమాలను పాటించాలని సంకల్పించారు.

## 40 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో మభ్యపెట్టిన 33% మహిళ రిజర్వేషన్

- 16న పార్లమెంట్లో బిల్లు ఆమోదం
- మోడీ సర్కార్‌కు మహిళలు అండగా ఉండాలి
- రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి సర్కార్
- రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రామచంద్రారావు వెల్లడి





**ఖానాపూర్ ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి) :** గత 40 సంవత్సరాలు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలించి 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లుపై మభ్యపెట్టిందని బిజెపి మోడీ సర్కార్ ఈనెల 16న పార్లమెంట్లో మహిళా బిల్లు ప్రవేశపెట్టి 33 శాతం రిజర్వేషన్లు అమలు తేను ఉందని దీనికి మహిళలంతా బిజెపి ప్రభుత్వానికి మద్దతుగా రానున్న రోజుల్లో నిలవాలని తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రామచంద్ర రావు అన్నారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ బిజెపి కైవసం చేసుకున్నందున భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించి చైర్మన్ అంకం మౌనిక మహేందర్ తో బాధ్యతలను అట్టహాసంగా స్వీకరింపజేశారు ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఖానాపూర్ మున్సిపాలిటీ తో ప్రారంభమై తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి బిజెపి పార్టీ రావడం ఖాయమని ఎవరితో ఎలాంటి పొత్తులు లేకుండా ఒంటరిగానే పోటీ చేసి గెలిచి తీరుతామని ప్రజలు ఇప్పటికే బిజెపి ప్రభుత్వాన్ని తేవడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని అన్నారు అన్ని వర్గాలను ఏకృతంగా చేసే విధానం బిజెపి పార్టీదని ఇక్కడి వైస్ చైర్మన్ ఎంపికే ఉదాహరణ అని తెలిపారు అయితే దీన్ని ఆసరాగా తీసుకొని పొత్తులతో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తాం అనుకోవడం పొరపాటని తెలిపారు మహిళ బిల్లుపై అనేకసార్లు మాట మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను ఓటు అడిగే హక్కు లేదని అన్నారు ఈ సందర్భంగా స్థానిక మహిళ మణులతో పది నిమిషాలు రిజర్వేషన్లపై ముచ్చటిస్తూ దీనివల్ల మహిళకు అధికారికంగా ఇక శాసనసభ పార్లమెంట్ లోను అవకాశాలు కల్పించిన ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కుతుందని మారిన కాలంలో మహిళ నారిశక్తి అగ్రస్థానంలో నిలుస్తుందన్నారు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన పట్ల ప్రజలు విసుక్కొగా కేటీఆర్ అనవసర అహంకార ప్రలోభ అబద్ధపు ప్రసంగాలు చేసి ప్రజల్ని మభ్యపెట్టే దిశలో ఉన్న నమ్మే పరిస్థితిలో తెలంగాణ ప్రజలు లేరని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు గడం నగేష్ జిల్లా పార్టీ అధ్యక్షులు రతీష్ రాథోడ్ మాజీ ఖానాపూర్ శాసనసభ్యులు సుమన్ రాథోడ్ తో పాటు స్థానిక కౌన్సిలర్లు బొప్పారపు సత్యవతి సింధుజ మున్సిపల్ చైర్మన్ అంకం అంకం మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్లో బిజెపి విజయోత్సవ ర్యాలీ

- రాష్ట్ర బిజెపి రథసారథి రామచంద్రారావు ఆధ్వర్యంలో
- అట్టహాసంగా మున్సిపల్ చైర్మన్ బాధ్యతలు





**ఖానాపూర్ ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) :** ఇటీవల జరిగిన ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికల్లో బిజెపి చైర్మన్ పీఠాన్ని దక్కించుకున్న సందర్భంగా స్థానిక కొమరం భీమ్ చౌరస్తా నుండి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి గజమాలతో రాష్ట్ర బిజెపి రథసారథి రామచంద్రారావు పార్లమెంట్ సభ్యులు గడమ్ నగేష్ ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి రాయల శంకర్ జిల్లా పార్టీ అధ్యక్షులు రాథోడ్లకు గజమాలతో స్వాగతం పలికి స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన చైర్మన్ బాధ్యత స్వీకరణ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా అంకం మౌనిక చైర్మన్గా బాధ్యతలను రాష్ట్ర రథసారథి రామచంద్ర రావు తో పాటు పలువురు సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొప్పరపు సత్యవతి సింధుజ గుమ్ముల ఆనంద్ అశోక్ కుమార్ తోపాటు ఎమ్మెల్యే మాజీ సుమన్ రాథోడ్ పుల్లారావు ముస్తఫా అశోక్ నాయకులు ఆకుల శ్రీనివాస్ రవీందర్ రెడ్డి ఉపేందర్ ఎన్నిగందుల నారాయణ అనిల్ రావు అసెంబ్లీ ఇన్చార్జ్ అంకశీ మహేందర్ పడల రాజశేఖర్ మంత్ర రాజశీ సురేష్ తో పాటు బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఖానాపూర్ మున్సిపాలిటీ అని రంగాలలో అభివృద్ధి చేస్తామని అన్నారు.

## ఎమ్మెల్యే స్వార్థ ప్రయోజనాల కోసం గోదావరి వంతెన రద్దు










**- రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**- మంచిర్యాల ఐబీ చౌరస్తా వద్ద బీజేపీ భారీ ప్రదర్శన**

**మంచిర్యాల, 13, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల ఎమ్మెల్యే స్వార్థ ప్రయోజనాల కారణంగా ఇప్పటికే మంజూరైన మంచిర్యాల--అంతర్గాం మధ్య గోదావరి పై వంతెన నిర్మాణాన్ని రద్దు చేయించారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి తీవ్రంగా ఆరోపించారు. ఈ అంశంపై నిరసనగా "గోదావరి వంతెన పోరు" పేరుతో సోమవారం మంచిర్యాల ఐబీ చౌరస్తా వద్ద బీజేపీ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి ముందు ఐబీ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వంతెన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, గత ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రదేశంలోనే గోదావరి వంతెన నిర్మించాలని డిమాండ్ చేశారు. వంతెన నిర్మాణం జరిగితే బస్సులో ప్రయాణించే పేద ప్రజలకు రాకపోకలపై ఒక్కొక్కరికి సుమారు 100 వరకు ఆదా అవుతుందని, సమయం కూడా ఆదా అవుతుందని తెలిపారు. వంతెన లేకపోవడం వల్ల ప్రజలపై సంవత్సరానికి 80 నుంచి .100 కోట్ల వరకు అదనపు భారం పడుతోందని వివరించారు. మంచిర్యాల బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పదేళ్లపాటు వంతెన నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేయగా, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే కమిషన్ల కోసం స్వార్థ ప్రయోజనాలతో ఈ ప్రాజెక్టును అడ్డుకుంటు న్నారని విమర్శించారు. ప్రజలకు మేలు చేసే మంచిర్యాల--అంతర్గాం వంతెన నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, దుర్గం అశోక్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎనగందుల కృష్ణమూర్తి, జోగుల శ్రీదేవి, పట్టి వెంకట కృష్ణ, కమలాకర్ రావు, కోడి రమేష్, కస్తూరి నాగరాజు, బోట్ల అనిత, ఆకుల అశోక్ వర్ధన్, సంజీవ్ రావు, అమిరిశెట్టి రాజ్‌కుమార్, కుర్రె చక్రవర్తి, గద్దం స్వామిరెడ్డి, జయరామరావు, సప్పిడి నరేష్, ముక్కల్ల కుమార్, నాంపల్లి శ్రీనివాస్, బైరం లక్ష్మి, గుర్రాల లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గోమాత ఆరాధన ఉద్యమం కోసం సంతకాల సేకరణ కార్యక్రమం





**మంచిర్యాలలో కరపత్రం విడుదల**




**మంచిర్యాల, 13,ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని లక్ష్మీనారాయణ మందిర్ మరియు విశ్వనాథ ఆలయాల్లో జాతీయ గోమాత ఆరాధన ఉద్యమానికి సంబంధించి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉద్యమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆలయ ప్రాంగణంలో ప్రముఖుల సమక్షంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా గోవధపై ఉన్న చట్టాలను కఠినంగా అమలు చేయాలని, దేశవ్యాప్తంగా గోవధను పూర్తిగా నిషేధించాలని, అలాగే గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ సంతకాల సేకరణ చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమానికి మద్దతు తెలుపుతూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గోమాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలలో విశిష్ట స్థానం కలిగి ఉందని, గోవును రక్షించడం ప్రతి భారతీయుని బాధ్యతగా భావించాలని పేర్కొన్నారు. గోమాత పరిరక్షణ కోసం చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ ఆలయ ఈఓ రవి, వేముల హరి ప్రసాద్, గౌనె శ్యాంసుందరరావు, కర్ణకంటి రవీందర్, అర్చకులు నరహరి శర్మ, మార్వాడి సమాజ్ అధ్యక్షుడు సుందర్ బల్దువ, గంప చంద్రశేఖర్, చిలువేరు ప్రవీణ్, నాగారపు సంతోష్, తోట కార్తీక్, సాయి తదితరులు పాల్గొన్నారు. ఉద్యమాన్ని గ్రామ గ్రామానికి తీసుకెళ్లి విస్తృత స్థాయిలో ప్రజల మద్దతు సమీకరించేందుకు త్వరలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ప్రైవేట్ స్కూల్ టీచర్లపై ప్రొఫెషనల్ ట్యాక్స్ రద్దు చేయండి

**- టీఆర్ఎస్ఎంఏ విజ్ఞప్తి**

**- కేటీఆర్‌కు వినతిపత్రం అందజేసిన మంచిర్యాల జిల్లా ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు**

**మంచిర్యాల, 13, ఏప్రిల్ (ప్రజాజ్యోతి) :** ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ప్రొఫెషనల్ ట్యాక్స్ నుంచి మినహాయించాలని తెలంగాణ ప్రైవేట్ స్కూల్స్ స్టేట్ ఫెడరేషన్ (టీఆర్ఎస్ఎంఏ) మంచిర్యాల జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు ఆదివారం జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా వినతి పత్రం అందజేసినట్టు నాయకులు సోమవారం తెలిపారు. వినతిపత్రంలోని విషయాలను తెలిపారు. టీఆర్ఎస్ఎంఏ మంచిర్యాల మండల అధ్యక్షుడు మహమ్మద్ జావీద్, వైస్ ప్రెసిడెంట్ ఖాజా ఖుద్రొద్దీన్ తదితరులు మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయుల వేతనాలు చాలా తక్కువగా ఉండటంతో ప్రస్తుత జీవన వ్యయాలను భరించడం కష్టంగా మారిందని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రొఫెషనల్ ట్యాక్స్ చెల్లించడం అదనపు ఆర్థిక భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు దాదాపు 10 సంవత్సరాలుగా ప్రొఫెషనల్ ట్యాక్స్ నుండి మినహాయింపు ఉండగా, అకస్మాత్తుగా ప్రభుత్వం నోటీసులు జారీ చేయడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. కేవలం ప్రస్తుత సంవత్సరానికి మాత్రమే కాకుండా గత 10 సంవత్సరాలపాటు పనిచేసిన ఉపాధ్యాయులందరికీ ట్యాక్స్ చెల్లించాలని ఎంఈఓ, డీఈఓల ద్వారా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలపై ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన మినహాయింపును కొనసాగిస్తూ, వెంటనే ఈ అంశంపై స్పందించి ప్రైవేట్ పాఠశాలలను రక్షించాలని కేటీఆర్‌ను వినతిపత్రం ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ఎంఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెత్తుల రాజేంద్రప్రసాద్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పుట్టం మల్లేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు బిత్తిని దేవన్న, జిల్లా కోశాధికారి దండ రామకృష్ణారెడ్డి, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ రేగళ్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత ఫలితాలు సాధించిన బీసీ బిడ్డలకు ఘన సన్మానం



**మంచిర్యాల, 13, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల పట్టణంలోని జన్మభూమి నగర్‌లో ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన బీసీ విద్యార్థులు కురిమిళ్ళ సాయి చరణ్, ఎర్రవేణి అకిరా జానులను మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు.

ఇంటర్ పరీక్షల్లో అకిరా జాను 470 మార్కులకు గాను 465 మార్కులు, సాయి చరణ్ 470 మార్కులకు గాను 464 మార్కులు సాధించి మొదటి వరుసలో నిలిచారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, విద్యార్థులను ఆశీర్వదిస్తూ అభినందనలు తెలిపారు. అత్యంత వెనుకబడిన కులాలకు చెందిన నాయి బ్రాహ్మణ, గొల్ల, కురుమ సమాజాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచడం గర్వకారణమన్నారు. కులవృత్తులు నిర్వహిస్తూ పిల్లలను ఉన్నత చదువులు చదివించడానికి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తించి, విద్యార్థులు కూడా కృషి చేసి ఈ స్థాయి విజయాన్ని సాధించడం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో ఈ విద్యార్థులు మరింత ఉన్నత స్థానాలకు ఎదిగి బీసీల స్థితిగతులను మార్చే నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్, రామగిరి రాజన్న చారి, వేముల అశోక్, తిరుపతి, కురిమిళ్ళ రాజేష్, కురిమిళ్ళ శ్రీనివాస్, అంకం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమన హనుమాన్ ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం

**సమాజ ఐక్యతకు అన్నదానం కీలకం : ముక్తా సురేష్**



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి) :** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఖమన గ్రామ పంచాయతీ పరిధిలోని హనుమాన్ ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ముక్తా సురేష్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ముక్తా సురేష్ మాట్లాడుతూ, గత నాలుగు దశాబ్దాలుగా ఈ అన్నదాన కార్యక్రమం కొనసాగుతున్నదని తెలిపారు. పురాతన కాలంలో హనుమాన్ విగ్రహం ఒక పూటపై ఉండేదని, భారీ వర్షాల కారణంగా ఆ నిర్మాణం దెబ్బతిని విగ్రహం ఒరిగిపోయిందన్నారు. ఆ సమయంలో తన తండ్రి ముక్తా నరహరి హనుమాన్ విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట నిర్వహించారని పేర్కొన్నారు.

అప్పటి నుంచి ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా మారిందని, గత 44 సంవత్సరాలుగా నిరంతరంగా ఈ సేవ కొనసాగుతున్నదని తెలిపారు. మహా అన్నదాన కార్యక్రమంలో ఆంజనేయ స్వామి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. పగలంతా భక్తుల రద్దీతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి.

ఈ కార్యక్రమంలో ముక్తా సురేష్‌తో పాటు బండే నాందేవ్, బండే సతీష్, రణం సందీప్, అయ్యగారు మొహర్లే గంగాధర్, గోగుల సంతోష్, డొకె విలన్, నాగిశే ఆనందం రావు, టెంకే శ్యామ్ రావు, ఆర్ రాజయ్య, అడ్డురి లింగయ్య, పోచయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, భక్తులకు అన్నదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని తెలిపారు.

## సత్తా చాటిన వనపర్తి స్కాలర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి): ఇంటర్మీడియేట్ ఫలితాల్లో వనపర్తి స్కాలర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. వివిధ విభాగాల్లో విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చారు. ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో బి. మహాలక్ష్మి 993 మార్కులతో




అగ్రస్థానంలో నిలవగా, అలీషా సాజీ 992, సుస్మిత 991, బాంధవి 990 మార్కులు సాధించారు. ఎంపీసీ విభాగంలో కె. నర్మద 992, కె. శిరిష 991, కె. లలిత 989 మార్కులు సాధించారు. సిఈసి విభాగంలో టి. శ్రావణి 771 మార్కులు సాధించింది. అదే విధంగా ప్రథమ సంవత్సరం బైపిసి విభాగంలో డి. పల్లవి, నిమ్రా అఫ్సిన్ 437 మార్కులు సాధించగా, బి. అక్షయలక్ష్మి 436 మార్కులు సాధించింది. గేయశ్రీ, అఖిల తదితరులు 432 మార్కులు సాధించారు. ఎంపీసీ విభాగంలో ఎ. బన్ని 463 మార్కులతో ముందంజలో నిలవగా, జి. హర్షిత, శ్రీవర్షిని 462, దివ్యశ్రీ 460 మార్కులు సాధించారు. సిఈసి విభాగంలో ముస్కన్ 406 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారికి మార్గదర్శకత్వం వహించిన అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, తల్లిదండ్రులను కళాశాల ప్రిన్సిపాల్స్ ఎ. శ్రీధర్, బి. మధుసూదన్ గుప్త, డైరెక్టర్లు డా. పి. జగదీశ్వర్, డా. జి. వరప్రసాదరావు, డా. బి. నాగేశ్వరరెడ్డి, డా. ఎల్. సత్యనారాయణరెడ్డి పుష్పగుచ్ఛాలతో వారిని అభినందించారు.

## ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ లో పెట్టొద్దు:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని,దరఖాస్తులు పెండింగ్ లో పెట్టొద్దని జిల్లా కలెక్టర్ రిజ్వాన్





బాషా షేక్ అధికారులకు ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 114 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు లక్ష్మినారాయణ,నర్సింగరావు,ఆర్డిఓ శ్రీనివాసరావుకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా ఇట్టి ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మినారాయణ,నర్సింగరావు,ఆర్డిఓ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పాత పాలమూరు ఆరోగ్య కేంద్రం తనిఖీ... సేవలపై కలెక్టర్ సమీక్ష

### - వైద్య సదుపాయాలపై ఆరా – మహిళా సంఘాల హెల్త్ స్కీనింగ్‌కు సూచనలు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి బ్యూరో) మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పాత పాలమూరు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలను సమగ్రంగా పరిశీలించారు. ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో మాట్లాడిన కలెక్టర్, రోగులకు అందుతున్న సేవలు, వైద్య సదుపాయాల స్థితిగతులపై



వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మందుల కొరత ఉందా? ప్రతిరోజూ ఎంతమంది ఔట్‌పేషెంట్లు వస్తున్నారు.? వంటి అంశాలపై మెడికల్ ఆఫీసర్‌ను ప్రశ్నించారు. దీనికి స్పందించిన వైద్య అధికారి, మందుల కొరత లేదని, రోజుకు 100 నుంచి 150 మంది వరకు ఔట్‌పేషెంట్లు నమోదు అవుతున్నారని తెలిపారు. కేంద్రానికి వచ్చిన ఓ గర్భిణి మహిళతో మాట్లాడిన కలెక్టర్, ఆమె ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. హీమోగ్లోబిన్ శాతం, క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకుంటున్నారా అనే విషయాలు తెలుసుకున్నారు.

ఇటీవల రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రారంభించిన మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల హెల్త్ స్క్రీనింగ్ పైలట్ ప్రాజెక్ట్ అమలుపై కూడా కలెక్టర్ సమీక్షించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులతో సమన్వయం చేసుకుని, మహిళా సంఘాల సభ్యులకు 30 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైలింగ్ చేయాలని సూచించారు. ఈ తనిఖీలో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డా. మమత, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యుత్తమ ఫలితాలతో వనపర్తి సి.వి. రామన్ జూనియర్ కళాశాల ప్రతిభా ప్రదర్శన

### - రాష్ట్రస్థాయి మార్కులతో మెరిసిన విద్యార్థులు – జిల్లాలో రికార్డులు నమోదు

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి): ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామ్స్–2026 మొదటి, ద్వితీయ సంవత్సర ఫలితాలలో వనపర్తి సి.వి. రామన్ జూనియర్ కళాశాల






విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలను సాధించడం ఈ కళాశాల ప్రత్యేకతగా నిలిచింది. ఈ సంవత్సరం అన్ని గ్రూపులలో విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి కళాశాల ప్రతిష్టను మరింత పెంచారు. ముఖ్యంగా ద్వితీయ సంవత్సరంలో 900 పైగా మార్కులు 133 మంది విద్యార్థులు సాధించడం జిల్లా రికార్డుగా నిలిచింది. అలాగే మొదటి సంవత్సరంలో 400 పైగా మార్కులు 131 మంది విద్యార్థులు సాధించి మరో రికార్డు నమోదు చేశారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ–II లో 993 – వి. మేఘన, 992 – కె. అక్షయ, హన్సిక, సానియ, ఎం. స్వాతి, 991 – ఐ. శ్రావణి, 989 – శ్రీ హర్ష రెడ్డి, 988 – పి.జి. తనుశ్రీ, కె. కార్తీక్, హెచ్. సాగర్ ర్యాంకులు సాధించారు. బైపిసి–IIలో 991 – సి. లక్ష్మీనారాయణ, 986 – పి. సూర్య వర్షిణి, 979 – జి. మధు మోహన్ రెడ్డి, జి. కావ్య సాధించారు. ఎంఈసీ–II లో 983 – వి. నందిని, 967 – సి. జ్ఞానేశ్వరి, సీఈసీ–II లో 884 – ఆర్. వైష్ణవి, 828 – రామాంజనేయులు, అదే విధంగా మొదటి సంవత్సరం ఎంపీసీ–I లో 468 – నవ్యసుధ, ఎ. కావ్య, 467 – మనస్విని, జయసూర్య, నరసింహ, సుమన్, 466 – శ్రావణి, 465 – అక్షయ, బైపిసి–I లో 433 – మురళీకృష్ణ, 427 – అభిలాష్, 423 – హారిక, ఎంఈసీ–I లో 489 – రాకేష్ నాయుడు, 475 – గురు ప్రసాద్, సీఈసీ–I లో 479 – కె. శివకుమార్, 475 – అనిల్, 466 – బోజేష్ లు తమ ఉత్తమ ప్రతిభను చాటారు. ఈ విజయోత్సవ ఫలితాల సందర్భంగా కళాశాల యాజమాన్యం విద్యార్థులను పూలబొకేలు అందించి ఘనంగా అభినందించింది. ఈ విజయానికి కారణమైన విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపక బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డా. కె. వీరయ్య, డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, కుమారస్వామి, ప్రిన్సిపాల్ జి.ఎస్.ఎస్. ప్రకాశ్, సీనియర్ అధ్యాపకులు వెంకటరమణ, జమీర్ ఖాన్, మల్లిఖార్జున్, వెంకటేశ్వర్ రెడ్డి, లింగస్వామి, శ్రీధర్, చంద్రశేఖర్, హనుమంతరావు, మనివర్ధన్, మహేందర్, రమేష్, రవి, శేఖర్ గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రవల్లిలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం-రోడ్డు భద్రతపై ఎస్పీ అవగాహన

ఎర్రవల్లి ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి): జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి గ్రామసభలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో





నిర్వహించిన“అరైవ్ అలైవ్” రోడ్డు భద్రత కార్యక్రమం గ్రామస్థుల్లో విశేష స్పందనను రేకెత్తించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు, ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఎర్రవల్లి గ్రామం జాతీయరహదారి ఎన్‌హెచ్–44కు అనుసంధానంగా ఉండటం వల్ల రోడ్డు భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత అవసరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన రోడ్డు సేఫ్టీ కమిటీ సభ్యులను పరిచయం చేస్తూ,వారి బాధ్యతలను వివరించారు.రాష్ట్రవ్యాప్తంగా రోజుకు సుమారు 70 నుంచి 80 వరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని,అందులో 20 నుంచి 30 మంది ప్రాణాలు కోల్పోతున్నారనే ఆందోళనకర విషయాన్ని వెల్లడించారు.ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడమే ప్రమాదాలకు ప్రధాన కారణమని,ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని సూచించారు.టూ వీలర్‌పై ప్రయాణించే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,ఇద్దరికి మాత్రమే అనుమతించిన వాహనంపై అధికంగా ప్రయాణించడం ప్రమాదకరమని హెచ్చరించారు.డ్రంక్ అండ్ డ్రైవ్,రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి అలవాట్లు ప్రాణాలకు ముప్పు కలిగిస్తాయని తెలిపారు.ఫోర్ వీలర్ ప్రయాణికులు సీట్ బెల్ట్ ధరించడం,పరిమిత వేగంతో ప్రయాణించడం తప్పనిసరిగా పాటించాలని సూచించారు.“మన గ్రామంలో ఒక్క ప్రమాదం కూడా జరగకూడదంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి.మన కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా అవగాహన కల్పించాలి”అని ఎస్పీ పిలుపునిచ్చారు.అనంతరం గద్వాల డీఎస్పీ వై.మొగిలయ్య అక్కడ ఉన్న వారితో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమాన్ని ఇటిక్యాల ఎస్ఐ రవి,అల్లంపూర్ సర్కిల్ అధికారి ప్రదీప్ ఇతర విభాగాలతో సమన్వయం చేస్తూ సమర్థవంతంగా నిర్వహించారు.గ్రామ ప్రజలు రోడ్డు ప్రమాదాల నివారణకు కట్టుబడి ముందుకు సాగాలని ఈ కార్యక్రమం స్పష్టమైన సందేశాన్ని ఇచ్చింది.

## “అరైవ్ అలైవ్”తో రోడ్డు భద్రతకు శ్రీకారం... గ్రామాల్లో అవగాహన జోరు

### - డ్రైవింగ్ లైసెన్స్ లేని అర్హులకు సహాయం – జిల్లా ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి బ్యూరో) “ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక” 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన పెంపునకు చర్యలు వేగవంతమయ్యాయి. ఈ నేపథ్యంలో నవాబుపేట






మండలం రుద్రారం గ్రామంలో నిర్వహించిన “అరైవ్ అలైవ్” రోడ్డు సేఫ్టీ అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ దరావత్ జానకి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించడం, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపు చేయడం “అరైవ్ అలైవ్” కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత కమిటీలు స్థానిక సమస్యలను గుర్తించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కారానికి కృషి చేస్తాయని చెప్పారు. ప్రజల సురక్షిత ప్రయాణం కోసం పోలీసు శాఖ నిరంతరం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.

ప్రతి ప్రమాదం ఒక కుటుంబానికి తిరిగిరాని నష్టం కలిగిస్తుందని, అందువల్ల వాహనదారులు బాధ్యతతో ట్రాఫిక్ నియమాలను పాటించాల్సిన అవసరం ఉందని ఎస్పీ సూచించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ విధానాలపై అవగాహన కలిగి, ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, వేగ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం చేయాలని సూచించారు. పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వడం, ట్రాఫిక్ సంకేతాలను కచ్చితంగా పాటించడం అవసరమని తెలిపారు. ప్రమాదాల సమయంలో వెంటనే స్పందించి గాయపడిన వారికి ప్రథమ చికిత్స అందించి ఆసుపత్రికి తరలించేలా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

గ్రామాల్లో ప్రమాదాలకు గురయ్యే ప్రదేశాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, పాఠశాల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, యువతను వాలంటీర్లుగా భాగస్వామ్యం చేయాలని సూచించారు. రాత్రివేళల్లో రిఫ్లెక్టివ్ స్టికర్లు వినియోగం, ట్రాక్టర్లు మరియు వ్యవసాయ వాహనాలపై భద్రతా చర్యలు పాటించడం అవసరమని చెప్పారు.

గ్రామ స్థాయిలో డ్రైవింగ్ లైసెన్స్ లేని అర్హులైన వ్యక్తులను గుర్తించి, వారికి లైసెన్స్ పొందేందుకు అవసరమైన సహాయం మరియు మార్గదర్శకత్వం అందిస్తామని ఎస్పీ వెల్లడించారు. కార్యక్రమం ముగింపులో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించడంతో పాటు, రోడ్డు భద్రత పోస్టర్లను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఆర్&బీ అధికారి సంధ్య, డీటీఓ రఘు కుమార్, ఆర్టీసీ డిపో మేనేజర్ అశోక్, మండల ఆరోగ్య అధికారి శ్రావణ్, ఎస్సై విక్రమ్, రుద్రారం సర్పంచ్ రవి, కోరుకొండ సర్పంచ్ సంతోషి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిసినవి

కొల్లాపూర్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి పదవ తరగతి పరీక్షలు కొల్లాపూర్ మరియు పెంట్లవెల్లి మండలాల్లో ప్రశాంతమైన వాతావరణంలో, ఏలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి పేపరకు మండల ఎంఈఓ పర్యవేక్షణలో ప్రతిరోజు స్క్వాడ్ ల పరంపరలో పదవితరగతి పరీక్షలు అబ్సంటీస్ ఎవరు లేకుండా సాఫీగా జరిగినాయి.

కొల్లాపూర్ మండల కేంద్రంలో ఎస్ఎస్సి పరీక్ష కేంద్రాల వివరాలు 1, ఆర్. ఐ.డి. ప్రభుత్వ పాఠశాలలో 158 / 158 విద్యార్థులు , జిల్లా పరిషత్ హై స్కూల్ గాంధీ మెమోరియల్ లో 220 / 220 విద్యార్థులు, జిల్లా పరిషత్ హై స్కూల్ గర్ల్స్ లో 211 / 211 విద్యార్థులు, సెయింట్ జోసెఫ్ లో 120 / 120 విద్యార్థులు పరీక్షలు రాసియున్నారు.

అలాగే పెంట్లవెల్లి మండలంలో జరిగిన పదవ తరగతి పరీక్ష రెండు సెంటర్లలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పాఠశాల పెంట్లవెల్లి లో 120/120 హాజరయ్యారు. జెట్ ప్రోల్ సెంటర్లో 78/78 హాజరయ్యారు.



విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులందరూ కూడా పరీక్షలను సక్రమంగా రాశారు అని రెండు మండలాలకు విద్యాధికారిగా వ్యవహరించగా సంతోషంగా ఉంది అని ఎంఈఓ.వివరించారు.

## చిన్నపిల్లల ఆరోగ్యానికి పోషకాహారం కీలకం: జిల్లా కలెక్టర్

### - పోషకాహార అవగాహనకు కలెక్టర్ శ్రీకారం

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి): సమాజంలో పోషకాహారం ప్రాముఖ్యతపై విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింత తల్లులు, చిన్నపిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు సరైన పోషకాహారం పై అవగాహన కల్పించడం, పోషకాహార లోపాన్ని తగ్గించడం లక్ష్యంగా ఏప్రిల్ 9 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్న పోశన్ పక్వాడ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను జిల్లా




కలెక్టర్ ఆదర్శ్ సురభి సోమవారం కలెక్టరేట్‌లో తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలో పోషకాహారం ప్రాముఖ్యతపై విస్తృతంగా ప్రచారం చేయాలని, ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నపిల్లలకు సమతుల్య ఆహారం అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ, డీఎంహెచ్‌ఓ, డీఈఓ, ఆయుష్ విభాగం అధికారులు, డీడబ్ల్యూఓ, సీడీపీఓలు, సూపర్వైజర్లు, పోషణ అభియాన్ సిబ్బంది హాజరయ్యారు.

## రోడ్డు భద్రత వారోత్సవాలు విజయవంతం చేయాలి: కలెక్టర్


వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి): ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారు, సీటు బెల్ట్ ధరించని వారిపై చలానాలు విధించాలని తెలిపారు. ఏప్రిల్ 16న మండల స్థాయి ప్రజా పాలన కార్యక్రమాలను పకడ్బందీగా



నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్, జెడ్పీ సీఈవో యాదయ్య, డిఎస్పీ బాలాజీ నాయక్, డిటిఓ మానస, డీఆర్‌డీఓ ఉమాదేవి, సిపిఓ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలి: సీఐ రాంలాల్ రాథోడ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి): జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు “ఆర్రైవ్ అలైవ్ ” కార్యక్రమం భాగంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం జక్లేర్ గ్రామంలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు మఖ్తల్ సీఐ రామ్ లాల్ తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి, రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. డ్రైవింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండడం, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అంటేనే డిఫెన్స్ డ్రైవింగ్ అని వివరించారు. ప్రతి ఒక్కరూ డిఫెన్స్ డ్రైవింగ్ పాటిస్తూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని గ్రామస్థులకు సూచించారు. అలాగే గ్రామ ప్రజలందరితో రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాలలో గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు,



ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొని రోడ్డు ప్రమాదాల నివారణపై చర్చించారు. ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసి, నిరంతరం ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

ఈ సందర్భంగా మఖ్తల్ సీఐ రాంలాల్ రాథోడ్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి జక్లేర్ గ్రామ సభలో పాల్గొని మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, అధిక వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని తెలిపారు. డిఫెన్స్ డ్రైవింగ్ ద్వారా ఇతరుల తప్పులను కూడా ముందుగానే అంచనా వేసి జాగ్రత్తగా నడిపితే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ ధరించాలని, వేగాన్ని నియంత్రణలో ఉంచాలని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం పూర్తిగా నివారించాలని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తేనే రోడ్డు ప్రమాదాలను తగ్గించగలమని, “ఆర్రైవ్ అలైవ్” కార్యక్రమం లక్ష్యం ప్రతి ఒక్కరూ సురక్షితంగా తమ గమ్యానికి చేరుకోవడమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎమ్మార్వో సతీష్ కుమార్, సర్పంచ్ పోలీసులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు పూర్తి

గద్వాల ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని శారద విద్యా మందిర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు.ఈసందర్భంగా కలెక్టర్ విద్యార్థుల హాజరు వివరాలను అధికారుల నుంచి తెలుసుకున్నారు.పరీక్ష కేంద్రం వద్ద వైద్య శిబిరం,మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు.పరీక్షల అనంతరం జవాబు పత్రాలను పోలీస్ ఎస్కార్ట్‌తో స్థానిక పోస్టాఫీసులో డిపాజిట్ చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో చీఫ్ సూపర్టెండెంట్ భాస్కర్,డిపార్ట్మెంట్ అధికారి విష్ణు,తదితరులున్నారు.

## పెట్రోల్ బంకుల్లో కనీస వసతుల కొరత

**– ప్రజలు ఆవేదన**



**ఏటూరు నాగారం ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి :** ఏటూరు నాగారం మండలశీ మండలంలోనీ రోహిర్ గ్రామం సమీపంలో జాతీయ ప్రధాన రహదారిపై ఉన్న పెట్రోల్ బంకుల్లో కనీస సౌకర్యాలు లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో ఉన్న మూడు పెట్రోల్ బంకుల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొనడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెట్రోల్ పోయించుకునే సమయంలో వినియోగదారులకు రక్షణ కల్పించే షెడ్ (స్లాబ్) లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. ఎండాకాలంలో మండుతున్న ఎండలో నిలబడి సేవలు పొందాల్సి వస్తుండగా, వర్షాకాలంలో తడుస్తూ పెట్రోల్ పోయించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇంకా వాహనాలకు గాలి (ఎయిర్) నింపే సదుపాయం కూడా అందుబాటులో లేకపోవడంతో వాహనదారులు మరింత ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలు చాలా కాలంగా కొనసాగుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పట్ల గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ ఉపసర్పంచ్ అల్లంల చంటి యాదవ్ మాట్లాడుతూ, వెంటనే స్పందించి పెట్రోల్ బంకుల్లో కనీస వసతులు కల్పించాలని అధికారులను డిమాండ్ చేశారు. ప్రతి పెట్రోల్ బంకులో షెడ్ ఏర్పాటు చేయాలి. ఎయిర్ ఫెసిలిటీ అందుబాటులో ఉంచాలి. వర్షం, ఎండ నుండి రక్షణ కల్పించాలి. వినియోగదారులకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించాలి. ప్రజల సమస్యలను గుర్తించి సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన సదస్సు

**– హెల్మెట్ ధరించండి ప్రాణాలను రక్షించుకోండి**






**నర్సంపేట ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా.నేటి నుండి ఏప్రిల్ 18 వరకు నిర్వహించే "అరైవ్ అలైవ్" (ఙాతీతీఱఙవ-ఙాశ్రీఱఙవ) కార్యక్రమంలో భాగంగా.నర్సంపేట పట్టణ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ నందు నిర్వహించిన "అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మి రామానంద్, ఎమ్మార్వో సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ మాట్లాడుతూ అరైవ్ అలైవ్ అంటే కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని,ఇది ఒక 'ప్రాణ రక్షణ ఉద్యమం'అని అన్నారు.. యువత అతివేగం పట్ల జాగ్రత్తగా ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని..మైనర్ పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లోనూ దివచక్ర వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని ..సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని అన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఈ 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని ఒక ముఖ్యమైన చర్యగా ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది చేత రోడ్డు ప్రమాదాల నివారణకై తగు చర్యలు తీసుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై గూడ అరుణ్,మున్సిపల్ కౌన్సిలర్స్ భూక్య మాత్రు రాథోడ్, ఏవూరి శ్రీనివాస్ రెడ్డి, ఎలుకంటి విజయ్, వేముల సంధ్య సాంబయ్య గౌడ్, ముత్తినేని వెంకన్న, హనుమకొండ శ్రీధర్, బాణాల ప్రసన్న శ్రీనివాస్,పొన్నాల మనిషా ప్రకాష్,కొత్తకొండ మేఘన శ్యామ్ రాజ్,కొంపెల్లి వీణ విజేందర్ రెడ్డి,పోలీస్ శాఖ, మున్సిపల్ శాఖ అధికారులు, సిబ్బంది,పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మన్నపేట గ్రామంలో 99 రోజుల గ్రామసభ

**– రోడ్డు భద్రతపై అవగాహన**



**వర్ధన్నపేట ఏప్రిల్ 13, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, దమ్మన్నపేట గ్రామంలో ఈరోజు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల గ్రామసభను గ్రామ సర్పంచ్ దుబ్బ అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో వెంకటరమణ, వర్ధన్నపేట ఎసిపి నరసయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా వాహనదారులు జాగ్రత్తగా డ్రైవింగ్ చేయడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.

**రోడ్డు భద్రతపై సూచనలు :** హెల్మెట్ ధరించి వాహనం నడపాలి. మద్యం సేవించి వాహనం నడపరాదు.

కారులో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలి. అతివేగంతో వాహనం నడపకూడదు -- జీవితం ముద్దు, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం ప్రమాదకరం ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేరుగు రమేష్, కార్యదర్శి కె. జ్యోతి లత, వార్డు సభ్యులు, గ్రామస్థాయి అధికారులు, పెద్దలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థిని

# క్రీడా ప్రతిభకు జాతీయ స్థాయి గుర్తింపు






**హర్షం వ్యక్తం చేసిన పాఠశాల యాజమాన్యం**

**పర్వతగిరి, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలోని పల్లవి మోడల్ స్కూల్ మరోసారి క్రీడా రంగంలో తన ప్రతిభను చాటుకుంది. విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి కృషి చేస్తున్న ఈ పాఠశాల నుంచి క్రీడాకారిణి డి.ఎస్. సింధు జాతీయ స్థాయికి ఎంపిక కావడం గర్వకారణంగా నిలిచింది. ఫిబ్రవరి 7 నుండి 9 వరకు నెల్లికుదురు మండలంలో నిర్వహించిన 69వ నేషనల్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలోని అండర్-14 తెలంగాణ రాష్ట్ర స్థాయి బాలికల సాఫ్ట్‌బాల్ పోటీల్లో వరంగల్ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన సింధు, తన అద్భుత ప్రదర్శనతో జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈ నెల 16 నుండి 22 వరకు ఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో సింధు పాల్గొననుంది. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ రాచాకొండ అశోకచారి మాట్లాడుతూ, సింధు విజయం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. కరస్పాండెంట్ గంజి మహేందర్, డైరెక్టర్ కొటగిరి రమేష్ , డైరెక్టర్ ఉ స్పోర్ట్స్ ఇన్‌చార్జ్ ఆకుల రాజు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ టి. ప్రశాంత్ మాట్లాడుతూ సింధు క్రమశిక్షణ, పట్టుదల, కోచ్ మార్గదర్శకత్వం వల్లే ఈ విజయం సాధ్యమైందని అభినందించారు. సింధు జాతీయ స్థాయిలో కూడా విజయాన్ని సాధించాలని కోరుతూ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సింధు మరియు కోచ్ ప్రశాంత్ ని పాఠశాల మేనేజ్మెంట్ ఘనంగా సన్మానించింది. సింధు సాధించిన ఈ విజయం తోటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

# ఆధారాలు లేకుండా మంత్రి సీతక్కపై విమర్శలు చేయడం విలువలు లేని రాజకీయం

**– ఎస్టీ సెల్ మైపతి రచన రావు**



**ఏటూరూ నాగారం ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్రం మనకు విలువలు వారసత్వంగా ఇచ్చిన సమాజం సంస్కారం మన కుటుంబం వారసత్వ ఆస్తి అలాటి సమాజంలో మహిళను గౌరవించే పద్ధతి మనకు అనవాయితీ రాజకీయాల కోసం ఆధారాలు లేకుండా మహిళలను విమర్శన చేయడం సరియెంది కాదు. మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నాం ప్రతి అంశం ప్రజలు గమనిస్తున్నారు, రాజకీయ నాయకులు సమన్వయం తో ఆలోచన తో విచక్షణ కోల్పోకూడదు అని ప్రజలు కోరుకుంటున్నారు ఆధారాలు లేకుండా విమర్శల చేయడం ప్రజలు గమనిస్తున్నారు. బిఆర్ స్ నాయకులు అబివృద్ధి పై కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ వేదికగా కీర్తించిన విషయం మరిచారా? పది ఏళ్ళు పాలన చేసి తెలంగాణ రాష్ట్రం లో రాజ్యంగా సంస్థలను కులదోసారు, ప్రజల హక్కులను నీరుగరచారు మీ పాలనలో విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్ కీ పట్టం కట్టేరు ఇపుడు ఇపుడే రాష్ట్రంలో అబివృద్ధి జరుగుతుంది తెలంగాణ అన్ని వర్గాల ప్రజల సమస్యలు తన కుటుంబ సమస్యలు గా భావించి మంత్రి సీతక్క ఒకటి ఒకటిగా పరిష్కారం చేస్తున్నారు, బిఆర్ఎస్ నాయకులు ప్రజల అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే ప్రజా పాలనకు సహకరించాలి తప్ప ఇలాశీనటి రాజకీయాలను ప్రజలు క్షేమంచరు అన్నారు. ప్రజా పాలనలో ప్రతి అంశం, నివేదికలు అసెంబ్లీ లో చర్చ చేసి ప్రజల ఆమోదం మేరకు ప్రజలలో అమలు చేయడం జరుగుతుంది, ప్రజల భాగస్వామ్యం లేకుండా ప్రజా ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం చెయ్యదు అని గుర్తుచేస్తునం మంత్రి సీతక్క పై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే మహిళా లోకం ప్రజా క్షేత్రంలో బుద్ధి చెప్పాల్సి ఉంటుంది అన్నారు. విలువలతో కూడిన రాజకీయం చేయాలి అని గుర్తుచేస్తున్నాం విమర్శ, ఆత్మపరిశీలన రాజకీయంలో సాధారణం అన్నారు కాని రాజకీయాల కోసం మహిళల నాయకురాలు మంత్రి సీతక్క ను ఆధారాలు లేకుండా విమర్శ చేయడం నీచరాజకీయం అని గుర్తుచేస్తున్నాం అన్నారు ప్రజల అభివృద్ధి కోసం స్వపక్ష విపక్షాలు కలసి పని చేయాలి అని కోరారు. అందరి సమస్యలు ఓపిక గా విని పరిష్కారం చేయడం సీతక్క నైజం మీకు ప్రజా పాలన పై ఎలాంటి సమాచారం కావాలి అంటే తెలంగాణ ప్రభుత్వ వివిధ శాఖల వెబ్సైట్ లో పొందుపరిచి ఉంది చూసుకోవాలి అన్నారు.ప్రజా ప్రభుత్వం ప్రజల నిర్ణయం ఉమ్మడి లక్ష్యంగా పని చేస్తుంది అన్నారు. బి ఆర్ ఎస్ నాయకులు బేషరతుగా మంత్రి సీతక్కకీ క్షమాపణ చెప్పాలని అని డిమాండ్ చేశారు.

# లబ్ధిదారుల ఇంటికి సీఎం ఆర్ చెక్కులు పంపిణీ



**ఏటూరు నాగారం ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి :** ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో భాగంగా, సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటికే వెళ్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేయడం జరిగింది. మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలతో, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిరుపేదలకు ఆర్థిక సహాయం అందించడం ఒక వరంగా నిలుస్తుందని తెలిపారు. అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

లబ్ధిదారుల వివరాలు ఇలా ఉన్నాయి.

పాలకుర్తి ఆనంద్ రూ 15 16,500, ఇర్సవడ్ల శ్రీనివాస్ రూ 22,500, జి పద్మ రూ 19,000, బద్ది పవన్ కళ్యాణ్ రూ 27,500, బి వెంకటరమణ రూ 22,500, బిక్షపతి రూ 30,000, మాదరి శ్రీజ రూ 29,000, జి కొమరమ్మ రూ 12,500, జాడి ఎల్లమ్మ రూ 15,000, కాళ్ళ భారతి రూ 30,500, పాయం నర్సింగరావు రూ 24,000, ఈ తారసింగ్ రూ 15,000, రాజావీర్ రూ 60,000, దుర్గం రాజమ్మ రూ 15,000. 14 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన మంత్రి కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా సెక్రటరీ ఎండీ ఖలీల్ ఖాన్, మండల నాయకులు చిటమట రఘు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, ఎండీ సలీం, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కర్నె సత్యం, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ సిరాజ్, మండల సహాయ కార్యదర్శి ఉమ్మనేని రమేష్, మండల యూత్ ఉపాధ్యక్షులు సయ్యద్ ముస్తఫా, గోపాల్, హన్మంత్, కే రంజిత్, సర్పంచ్ ఈసం జనార్దన్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు

- ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి
- నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి





**నర్సంపేట ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి) :**

నర్సంపేట విద్యుత్ కార్యాలయం ముందు చేస్తున్న సమ్మె శిబిరాన్ని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సందర్శించి వారు చేస్తున్న సమ్మె కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఆర్టీజిన్లు, అన్ మ్యాన్డ్ కార్మికులు పీస్ రేట్, స్పాట్ బిల్ ,హమాలి కార్మికులు తమ న్యాయమైన సమస్యల కోసం గత పది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా విధులు బహిష్కరించి నిరవధిక సమ్మె చేస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ రంగంలో వివిధ కేటగిరీలో 25 వేల పైగా ఉన్న కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో విద్యుత్ కార్మికుల పాత్ర ప్రధానమైనది. ఉద్యమకారునిగా విద్యుత్ కార్మికులు చేసే సమ్మెకు నా మద్దతు సంపూర్ణంగా ఉంటుంది. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ గెజిట్ తీసుకురావడానీ వ్యతిరేకిస్తూ కోర్టుకు వెళ్లి ఆపారు.

ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైందని వారిని విద్యుత్ రంగంలో విలీనం చేసుకోవచ్చని తీర్పు ఇచ్చిన ఈ ప్రభుత్వం వారిని ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించడం లేదు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తుంది .ఇప్పటివరకు విద్యుత్ కార్మికులకు ఇచ్చిన హామీని నెరవేర్చలేదు రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షులుగా, పాదయాత్ర చేస్తున్నా సమయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ వారు ఎన్నికల అప్పుడూ ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం విద్యుత్ కార్మికులను 25000 మంది ఆర్టిజన్స్, ఇతర మిత్రులను ఉద్యోగ భద్రత కార్డు లేనటువంటి అందర్నీ కూడా రెగ్యులర్ చేస్తాం అని హామీ ఇచ్చారు. ఇంకో రెండు నెలల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నార సంవత్సరాలు అవుతది, విద్యుత్ కార్మికుల పక్షాన ఈరోజు బిఆర్ఎస్ పార్టీ అడుగుతుంది.ఆనాడు నోరు పెద్దగా చేసుకొని మోరిగినటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇవాళ సీట్లో కూర్చున్నారు.కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగులను ఎందుకు రెగ్యులర్ చేస్తలేరు అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తుంది బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చాక వారు ఇచ్చిన వాగ్దానాన్ని తుంగలో తొక్కారని ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న ఈ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని వారు చేస్తున్న సమ్మెకు బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ జిల్లా నాయకులు,బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు కౌన్సిలర్లు పట్టణ పార్టీ బాధ్యులు వార్డు అధ్యక్షులు, పట్టణ పార్టీ నాయకులు,విద్యుత్ కార్మిక సంఘాల నాయకులు, జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు,విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు.



## చల్లా పరామర్శలు



**పరకాల, ఏప్రిల్ 13, (ప్రజాజ్యోతి) :** పరకాల మండలం నాగారం మరియు మల్లక్కపేట గ్రామాలలో ఇటీవలే మృతి చెందిన బిఆర్ఎస్ నాయకులు సాదు రాములు, రాసమల్ల సురేందర్ కుటుంబాలను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.బాధిత కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## "అరైవ్ అలైవ్"లో సీఐ క్రాంతి కుమార్

**ట్రాఫిక్ నియమాల పాటనపై ప్రతిజ్ఞ**





**పరకాల, ఏప్రిల్ 13, (ప్రజా జ్యోతి):** పరకాల మండలం అలియాబాద్, కామారెడ్డి పల్లి గ్రామాల్లో సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా "అరైవ్ అలైవ్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల సీఐ క్రాంతి కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో కలిసి రోడ్డు రవాణా నియమాలను పాటించాలంటూ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రోడ్డు భద్రతపై అవగాహన అత్యంత అవసరమని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రయాణంలో నిర్లక్ష్యం ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించిన సీఐ, హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం వంటి భద్రతా చర్యలను కచ్చితంగా పాటించాలని కోరారు. యువత బాధ్యతతో వాహనాలు నడపాలని, వేగ నియంత్రణ ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ సర్పంచ్ శాతరాశి సనత్ కుమార్ పటేల్, కామారెడ్డి పల్లి సర్పంచ్ చిర్ర అనిత రాజయ్య, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టాస్క్ ఫోర్స్ దాడులు

**– 65 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం**

**– ఒకరు అరెస్ట్**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13, (ప్రజా జ్యోతి) :** హన్మకొండ జిల్లా కేయూసీ పోలీస్ స్టేషన్ పరిధిలో రేషన్ బియ్యం అక్రమ నిల్వ, రవాణాపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి పెద్ద ఎత్తున బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు మధు తండా, కోమటిపల్లి గ్రామానికి చెందిన రేషన్ డీలర్ పోరిక కమల దుకాణంపై దాడి చేయగా, అక్కడ అక్రమంగా నిల్వ ఉంచిన 130 బస్తాల పీడీఎస్ బియ్యం (65 క్వింటాళ్లు) పట్టుబడ్డాయి. స్వాధీనం చేసుకున్న బియ్యం విలువ సుమారు రూ.2,27,500గా అంచనా వేశారు. ఈ ఘటనలో నిందితురాలు పోరిక కమలను అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసి తదుపరి చర్యల కోసం కేయూసీ పోలీసులకు అప్పగించారు.ఈ దాడిలో ఏసీపీ మధుసూదన్, ఇన్‌స్పెక్టర్ ఎస్.రాజు, ఆర్ఎస్ఐ ఓ.భాను ప్రకాష్‌తో పాటు టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా భూక్య గోపాల్ నాయక్ నియామకం



**చెన్నారావుపేట ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి) :** చెన్నారావుపేట మండలం మండలంలోని అక్కల్ చెడ గ్రామానికి చెందిన భూక్య గోపాల్ నాయక్ ని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించారు.ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆశీస్సులతో చెన్నరావుపేట మండల అధ్యక్షుడు గా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసారు..గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గెలుపు కోసం కృషి చేశారు.గిరిజన సామాజిక వర్గానికి చెందిన భూక్య గోపాల్ నాయక్ ని అంచెలంచెలుగా ఎదుగుతూ జిల్లా కాంగ్రెస్ కమిటీలో ప్రధాన కార్యదర్శి గా నియామించడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ జిల్లా ప్రధాన కార్యదర్శి గా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి సహకరించిన నియోజకవర్గ నాయకులకు మండల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..

## కృషికి గౌరవం - ప్రతిభకు ప్రోత్సాహం

ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే

తుంగతుర్తి, ఏప్రిల్ 13,(ప్రజా జ్యోతి): ఆదివారం వెలువడిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు (991/1000) సాధించి ప్రతిభ కనబరిచిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పచ్చిపాల వెంకన్న సుమతి దంపతుల కూతురు వైష్ణవి ని స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్, తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి



వెంకన్న యాదవ్ తో కలిసి తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు అభినందనలు తెలియజేస్తూ రూ .10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవడం ఎంతో గర్వకారణం అన్నారు. ఏం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం విద్యార్థుల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. ఇలాంటి ప్రతిభా వంతులను ప్రోత్సహించడం మన బాధ్యత అని తెలిపారు. విద్యార్థిని కృషిని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

గ్రామ సర్పంచ్ ఇందూరి యాదిరెడ్డి

ఆలేరు ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి: గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని గ్రామ సర్పంచ్ ఇందూరి యాదిరెడ్డి అన్నారు. సోమవారం యాదాద్రి





భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గొలనుకొండ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి నివేదికలో భాగంగా ఉచిత వైద్య శిబిరం ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. పేషెంట్లకు ఉచిత మందులు అందించమన్నారు. ఈ కార్యక్రమంలో షారాజీపేట వైద్య అధికారి హైమావతి, ఎంఎల్ హెచ్ పి డాక్టర్ మానస, ఏఎన్ఎం కవిత, ఉప సర్పంచ్ యాదగిరి, పంచాయతీ కార్యదర్శి సాగర్, వార్డు సభ్యులు ఆశా కార్యకర్తలు గ్రామ యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ దిమ్మె తొలగింపు

ఆలేరు ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో రైల్వే స్టేషన్ ముందు గోడకు ఆనుకొని ఉన్న పెద్ద సిమెంటు దిమ్మె వాహనదారులకు



ఇబ్బందిగా ఉండటంతో ఈ సమస్య వాహనదారులు మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్ కు సోమవారం సమాచారం ఇవ్వడంతో వెంటనే వాహనదారులకు ఇబ్బంది కలగకుండా జెసిబి సహాయంతో అక్కడి నుండి తొలగించారు. అందుకు సహకరించిన 9వ వార్డు కౌన్సిలర్ పస్తం ఆంజనేయులు ఉన్నారు. వారికి పట్టణ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నార్కట్ పల్లి, ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి): నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో కొండపాక గూడెం గ్రామానికి చెందిన



మేక వీరారెడ్డికి మంజూరైన 38 వేల రూపాయల సీఎం సహాయనిధి చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులకు అ ంద జేశారు. అందజేసిన వారిలో తిరుగుడు నాగేష్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు జీడిమడ్ల చలపతి రెడ్డి, మామిడి సుధాకర్ రెడ్డి, తిరుగుడు రవి, సామ అంజిరెడ్డి, మారం కొండల్ రెడ్డి, మాదుగుల యాదగిరి రావు, మేక రమేష్ రెడ్డి, మహమ్మద్ రహీం ఖాన్, దాసరి శివరాజ్, వెంగళరావు, మేక నర్సిరెడ్డి, కొమ్మన బోయిన సతీష్, దాసరి శివ, ఆగు చంద్రయ్య పాల్గొన్నారు.

# మహిళల సాధికారతకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పునాది

### సంక్షేమ పథకాలతో ఆత్మవిశ్వాసం పెంపు

### ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి

### 265 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

తుంగతుర్తి,ఏప్రిల్ 13, (ప్రజా జ్యోతి): మహిళలకు సమాన హక్కులు, ఆర్థిక స్వావలంబన, సామాజిక గౌరవం కల్పించాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 5 మండలాలకు సంబంధించి 265 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.2,65,30,740 కోట్ల విలువగల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే సామెల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి



ఎంతో కృషి చేస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమ ఆడపడుచు పెళ్లి చేసి ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పేరుతో వారికి అండగా ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణలో మహిళల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 కే గ్యాస్ సిలిండర్ వంటి సౌకర్యాలు మహిళల జీవన ప్రమాణాల్ని మార్చేస్తున్నాయని తెలిపారు.2026 బడ్జెట్లో మహిళా సంక్షేమానికి ప్రాధాన్యమించిన ప్రజా ప్రభుత్వం ఈ పథకాలను మరింత విస్తృతం చేస్తుందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక సాయంతో పాటు స్కిల్ డెవలప్మెంట్ ఉపాధి అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ లక్ష్యం అని తెలిపారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో,తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, సింగల్ విండో మాజీ చైర్మన్ గుడిపాటి సైదులు, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు



దొంగరి గోవర్ధన్, ఐదు మండలాల తహసిల్దార్ లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, అన్ని గ్రామాల సర్పంచులు,రెవెన్యూ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ జిల్లా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, పచ్చిపాల సుమతి,దాయం ఝాన్సీ రాజి రెడ్డి, పులి సత్తమ్మ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, వివిధ మండలాల నుండి వచ్చిన నాయకులు, విభజన సంఘాల నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత, ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: మోటారు వెహికల్ ఇన్ స్పెక్టర్ జిలాని

కోదాడ టౌన్,ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి): కోదాడ రహదారి నిబంధనలు పాటించడం ద్వారానే విలువైన ప్రాణాలను కాపాడుకోగలమని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ షేక్




జిలానీ అన్నారు. సోమవారం కోదాడలోని పెరికా హాస్టల్‌లో 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన మొదటి గంట 'గోల్డెన్ అవర్'లో బాధితులకు సాయం చేయాలని కోరారు. సాయం చేసే వారికి ప్రభుత్వం 'రాహ్‌వీర్' పథకం కింద నగదు పురస్కారం అందిస్తుందని తెలిపారు. ఏప్రిల్ 18 వరకు సాగే ఈ అవగాహన వారోత్సవాల్లో వాహనదారులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం లారీ అసోసియేషన్ అధ్యక్షుడు స్థానిక కౌన్సిలర్ తూనం కృష్ణ మాట్లాడుతూ డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, అధిక వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. రోడ్డు భద్రతపై ప్రతి డ్రైవర్ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా రహదారి భద్రతా ప్రతి ఒక్కరి బాధ్యత అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, కరెంటు ఏఈ నరసింహా నాయక్, నాయకుల రహీం, జనార్ధన్, చంద్రశేఖర్ రెడ్డి, సైదులు, వెంకటయ్య, సత్యనారాయణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

నార్కట్ పల్లి, ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి ): ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా నార్కట్ పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఎరైవ్ ఎలీవ్ కార్యక్రమం క్రింద రోడ్డు సేఫ్టీ గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై. పందిరి విష్ణు మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు



వివరించారు. సీటు బెల్టు, హెల్మెట్, ట్రాఫిక్ నిబంధనలు, ప్రమాద భీమా, పరిమితి వేగం, మద్యం సేవించి వాహనాలు నడపరాదని తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్, ఉప సర్పంచ్ సామ శిరీష ప్రవీణ్ రెడ్డి, ఎస్ హెచ్ ఓ విష్ణు, గ్రామస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రవాణా చేసే ప్రతి ఒక్కరికి హెల్మెట్ అవసరం

గ్రామ సర్పంచ్ కంతి మధు

ఆలేరు ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి: రవాణా చేసే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సర్పంచ్ కంతి మధు అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం షారాజీపేట గ్రామపంచాయతీ ముందు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమం నిర్వహించి సందర్భంగా మాట్లాడుతూ లైసెన్సు లేని వారిని రవాణా చేయకూడదని తెలిపారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని శిక్షణ పొందిన



డ్రైవర్లు మాత్రమే రవాణా చేయాలన్నారు. జీబ్రా లైన్లో ట్రాఫిక్ లైట్స్ రోడ్ కి ఎడమ వైపు వెళ్లాలి అన్నారు. యువతకు డ్రైవింగ్ చేసేటప్పుడు ఎలాంటి హాని కలవకూడదని రవాణా సంబంధించిన చాలామంది మాటలు చెప్పి యువతకి స్ఫూర్తిని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి స్వప్న, వి బి కే భాగ్యలక్ష్మి, ఏఎన్ఎం అనుజ, ఆశా వర్కర్ సరిత వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా అధికారులు చూసుకోవాలి

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం : ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరు ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి: ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు చూసుకోవాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం




యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా ధాన్యం కొనుగోలు నిర్వహించడంతోపాటు రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. కేంద్రంలో తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ ట్రాన్స్ఫర్లను కూడా వెంటనే ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను కోరారు. దళారులు రైతులను మోసం చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రైతులు సంతోషంగా ఉండేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ వంగల నికిత




మహేందర్,మాజీ జడ్పీటీసీ మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గంగపురం మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు బుగ్గ కొమురయ్య, ఆరెగూడెం సర్పంచ్ దివ్య మకర జ్యోతి కార్తీక్, దిలావర్పూర్ సర్పంచ్ గోలను అంజయ్య, ఇక్కుర్తి గ్రామ సర్పంచ్ కందుల స్వామి, మాటూరు గ్రామ సర్పంచ్ సిద్ధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మీపురం కాలనీలో పిచ్చికుక్కల స్వైరవిహారం.. భయాందోళనలో స్థానికులు

కోదాడ రూరల్ , ఏప్రిల్ 13( ప్రజాజ్యోతి) : కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీపురం



కాలనీ రెండో వార్డులో పిచ్చికుక్కల బెడద రోజురోజుకూ మితిమీరిపోతోంది. కాలనీ వీధుల్లో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ స్థానికులను, ముఖ్యంగా చిన్న పిల్లలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. నిత్యం రద్దీగా ఉండే రోడ్ల మీద, చిన్నపిల్లలు ఆడుకునే ప్రదేశాలలో ఈ కుక్కలు తిష్ట వేస్తున్నాయి. దారి వెంట వెళ్తున్న వారిపై అకస్మాత్తుగా దాడికి తెగబడుతున్నాయి.



ఇప్పటికే పలువురు చిన్నారులపై కుక్కలు దాడికి ప్రయత్నించడంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలను బయటకు పంపాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొందని కాలనీ వాసులు ఆవేదన చెందుతున్నారు. ఈ విషయమై స్థానిక నివాసి షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ, "కాలనీలో కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. రాత్రివేళల్లోనే కాకుండా పగటిపూట కూడా కుక్కల భయం వెంటాడుతోంది. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి, ఈ పిచ్చికుక్కల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకముందే పరిష్కారం చూపాలి" అని మున్సిపల్ అధికారులను, ప్రజా ప్రతినిధులను కోరారు.

మున్సిపల్ యంత్రాంగం తక్షణమే స్పందించి లక్ష్మీపురం కాలనీలో కుక్కల బెడదను అరికట్టాలని రెండో వార్డు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నేడు అంబేద్కర్ జయంతి - సామాజిక న్యాయానికి శాశ్వత దీప్తి



**మెండోరా: ఏప్రిల్ /13 (ప్రజా జ్యోతి):** భారత రాజ్యాంగ శిల్పి, సామాజిక సమానత్వానికి ప్రతీక అయిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నారు. అణగారిన వర్గాలకు హక్కులు, గౌరవం తీసుకువచ్చిన మహనీయుడిగా అంబేద్కర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు. 1891 ఏప్రిల్ 14న జన్మించిన అంబేద్కర్ చిన్ననాటి నుంచే అనేక సామాజిక అవమానాలను ఎదుర్కొన్నారు. అయితే విద్యనే ఆయుధంగా తీసుకుని ఉన్నత చదువులు పూర్తి చేసి, సమాజ మార్పుకు అంకితమయ్యారు. అమెరికా, లండన్‌లో ఉన్నత విద్యను అభ్యసించి భారత్‌కు తిరిగి వచ్చి సామాజిక ఉద్యమాలకు శ్రీకారం చుట్టారు.

**అణగారిన వర్గాల కోసం అంబేద్కర్ చేసిన సేవలు**

**సమాన హక్కుల కోసం పోరాటం**

దళితులు, వెనుకబడిన వర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు జీవితాంతం పోరాడారు.

**రాజ్యాంగ రూపకర్త**

భారత రాజ్యాంగాన్ని రూపొందించి ప్రతి పౌరునికి సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పించారు.

**విద్యా ప్రాధాన్యత**

"ఎడ్యుకేట్, అగిటేట్, ఆర్గనైజ్" అనే నినాదంతో విద్యకు అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చారు.

**అస్పృశ్యత నిర్మూలన**

అస్పృశ్యత అనే సామాజిక వ్యాధిని నిర్మూలించేందుకు అనేక ఉద్యమాలు నిర్వహించారు.

**రిజర్వేషన్ విధానం**

విద్య, ఉద్యోగాల్లో అణగారిన వర్గాలకు అవకాశాలు కల్పించేలా రిజర్వేషన్ వ్యవస్థకు పునాది వేశారు.

**మహిళల హక్కుల పరిరక్షణలో అంబేద్కర్ పాత్ర**

**హిందూ కోడ్ బిల్**

మహిళలకు ఆస్తి హక్కులు, వివాహంలో సమానత్వం, విడాకుల హక్కు వంటి అంశాలను చట్టబద్ధం చేయాలని ప్రయత్నించారు.

**రాజ్యాంగ హామీలు**

మహిళలకు సమాన హక్కులు కల్పించేలా పలు నిబంధనలు చేర్చారు.

**చట్టం ముందు సమానత్వం**

**లింగ వివక్ష నిషేధం.**

**సమాన అవకాశాల హక్కు**

**బాల్య వివాహాలకు వ్యతిరేకం**

మహిళల శ్రేయస్సుకు హానికరమైన బాల్య వివాహాలను తీవ్రంగా వ్యతిరేకించారు.

**మహిళల విద్యకు ప్రాధాన్యం**

"మహిళలు చదువుకుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుంది" అనే నమ్మకంతో మహిళల విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టారు.

**ప్రేరణగా నిలిచిన మహానుభావుడు**

అంబేద్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలు నేటికీ యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ అనే విలువలను సమాజంలో స్థిరపరచేందుకు ఆయన చేసిన కృషి అపారమైంది.

అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చూపిన మార్గంలో నడవాలని, సమాన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

"బాబాసాహెబ్... భారతదేశానికి దేవుడిచ్చిన వరం - ప్రపంచానికి భారతదేశం అందించిన మహత్తర బహుమతి."

### ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా

# కమ్మరపల్లిలో 'రోడ్డు భద్రత గ్రామసభ' నిర్వహణ





**కమ్మర్ పల్లి ఏప్రిల్ 13,ప్రజా జ్యోతి.** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'కార్యక్రమంలో భాగంగా, ఈరోజు కమ్మర్పల్లి ఎస్ఐ .అనిల్ రెడ్డి, ఆధ్వర్యంలో కమ్మరపల్లి గ్రామంలో 'రోడ్డు భద్రత గ్రామసభ'ను ఘనంగా నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రభుత్వం జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం ఈ కార్యక్రమం కొనసాగింది. గ్రామ స్థాయి రోడ్డు భద్రత కమిటీ ఏర్పాటు: గ్రామ సర్పంచ్ అధ్యక్షతన 'గ్రామ స్థాయి రోడ్డు భద్రత కమిటీ'ని అధికారికంగా ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో రిటైర్డ్ ఉపాధ్యాయులు, వైద్యులు, అంగన్‌వాడీ మరియు ఆశా కార్యకర్తలు, ప్రభుత్వ ఉద్యోగులు మరియు యువజన సంఘాల ప్రతినిధులను సభ్యులుగా నియమించారు. ఎంపికైన కమిటీ సభ్యులందరితో ఎస్ఐ గారు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని, ఇతరులకు అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. రోడ్ల పక్కన ఉన్న ఉపయోగించని బహిరంగ బావులను పూడ్చివేయడం/మూసివేయడం మరియు వాహనదారులకు ఆటంకంగా ఉన్న రోడ్డు పొదల తొలగింపు వంటి పనులను తక్షణమే చేపట్టాలని నిర్ణయించారు. రోడ్డు భద్రతపై నిరంతరం అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి, ప్రజలను భాగస్వాములను చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, గ్రామ స్థాయిలో ఈ కమిటీలు చురుగ్గా పని చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఇతర శాఖల అధికారులు, గ్రామస్తులు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ

## - ఏప్రిల్ 16 నుండి మే 15 వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు




**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 13. (ప్రజాజ్యోతి)** వేసవిలో ఎండ తీవ్రత దృష్ట్యా వడ దెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.వేసవి కాలంలో తీవ్ర వడగాలులు (హీట్‌వేవ్) నమోదవుతున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరం లో వాడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పై పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడుతూ వడదెబ్బ కారణంగా ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడకుండా ఉండేందుకు జిల్లా పరిపాలన సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో తాగునీటి సరఫరా, చలివేంద్రాల ఏర్పాటు, ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులు మరియు ఓఆర్ఎస్ నిల్వలు, బహిరంగ ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా కార్మికులు, వృద్ధులు, పిల్లలు, గర్భిణీ స్త్రీలు వంటి సున్నిత వర్గాల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లవద్దని సూచించారు. పుష్కలంగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని, తేలికపాటి దుస్తులు ధరించాలని సూచించారు. వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు.అలాగే, జిల్లా వ్యాప్తంగా బస్ స్టాండ్లు, మార్కెట్లు, పనిస్థలాల్లో తాగునీరు నీడ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రచార కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించబడుతున్నాయని పేర్కొన్నారు.వడగాలుల ప్రభావాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించి సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ విక్టర్, మధు మోహన్, డిఎంహెచ్వో, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రభుత్వ విత్తనాలనే కొనుగోలు చేయాలి

## - రాష్ట్ర విత్తన సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి





**నాగిరెడ్డి పేట్,ఏప్రిల్13(ప్రజాజ్యోతి):** రైతులు నాణ్యమైన దిగుబడి కోసం వ్యవసాయ శాఖ గుర్తింపు పొందిన ప్రభుత్వ విత్తనాలనే కొనుగోలు చేయాలని రాష్ట్ర విత్తన సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు.సోమవారం నాగిరెడ్డిపేట్ మండలంలోని వెంకంపల్లి గ్రామంలో రైతులతో సమీక్షా సమావేశం నిర్వహించి,ప్రైవేట్ విత్తనాల కంటే ప్రభుత్వ విత్తనాలను వినియోగించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ విత్తనాలు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ తయారు చేయబడినవని, ఇవి ఎక్కువ దిగుబడిని అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు అలాగే ప్రభుత్వ విత్తనాల ద్వారా రైతులకు విశ్వసనీయతతో కూడిన పంట దిగుబడి లభిస్తుందని అన్నారు.రైతులకు సరైన విత్తనాల ఎంపిక, సాగు పద్ధతులు, మరియు పంట ఉత్పత్తి పెంపు గురించి మార్గదర్శకాలు ఇవ్వబడ్డాయని, ప్రైవేట్ విత్తనాలపై ఆధారపడకుండా, ప్రభుత్వ విత్తనాలను వినియోగించడం ద్వారా ఖర్చులు తగ్గి,లాభాలు పెరుగుతాయని తెలిపారు.అనంతరం వెంకంపల్లి గ్రామంలో ఏలేటి యాదమ్మ ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వెంకంపల్లి గ్రామ సర్పంచ్ జ్యోతి,ఆత్మకమిటీ చైర్మన్ దశరథ్,ఆత్మ కమిటీ సభ్యులు దివిటీ కిష్టయ్య, పసులది కిష్టయ్య, ఎంపీడీఓ ప్రవీణ్, మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్, నాయకులు , రామచంద్రారెడ్డి, వెంకటరెడ్డి,విఠల్,వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

### తాగి వాహనాలు

# నడిపిన ఒకరికి జైలు శిక్ష




**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) ఏప్రిల్. 13** ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో (డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన1) దగ్గి రాజు తండ్రి రాములు, వయస్సు:46 సంవత్సరాలు, కులం: ముదిరాజ్, గ్రామంమల్లాపూర్, గ్రామం, ఇందల్వాయి మండలం.అతనిని ఈరోజు కోర్టులో హాజరుపరచగా స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ స్పెషల్ ఎక్సైజ్ కోర్ట్ అయిన అహ్మద్ , న్యాయమూర్తి నిజామాబాద్ 7 రోజులు జైలు శిక్ష విధించడం జరిగింది.తాగి వాహనాన్ని నడపడం చట్టరీత్యా నేరం కావున తాగి వాహనాలు నడపకండి. ఇందల్వాయి ఎస్సై జి. సందీప్ చెప్పడమైనది

# ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని

## - రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన గుంటుకు విశ్వమితి



**రాజంపేట ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రానికి చెందిన గుంటుకు విశ్వమితి ఇంటర్మీడియట్ పరీక్షల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించింది. హైదరాబాద్‌లోని ఎస్ ఆర్ గాయత్రి కాలేజీలో చదువుతున్న ఆమె, మొత్తం 1000 మార్కులకు గాను 981 మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకుంది. ఈ ఫలితాలతో విశ్వమితి రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించి కుటుంబానికి, గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా ఆమె తల్లిదండ్రులు గుంటుకు సిపర్ణ, సతీష్ కుమార్ తమ కూతురు సాధించిన విజయంపై ఆనందం వ్యక్తం చేశారు. కష్టపడి చదివి ఈ స్థాయికి చేరుకోవడం ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. గ్రామంలోని బంధుమిత్రులు, స్థానికులు విశ్వమితిని అభినందిస్తూ, ఆమె భవిష్యత్తు మరింత ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు.

# అనారోగ్యంతో మహిళ మృతి

## - బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సునీల్ రెడ్డి



**మెండోరా:ఏప్రిల్ /13 (ప్రజా జ్యోతి):** మెండోరా మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త గుర్రం మహేష్ తల్లి అనారోగ్యంతో మృతి చెందిన విషాద సంఘటన చోటుచేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో ట్రాఫిక్ ప్రమాదాలను తగ్గించడం పై అవగాహన సదస్సు నిర్వహించిన ఎస్సై





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) ఏప్రిల్, 13** ఇందల్వాయి మండల కేంద్రంలోని గన్నారం గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ పోలీస్ వారిఎరైవ్ లైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ జి. సందీప్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, వేగం ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన వల్ల జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో డ్రైవింగ్ చేయాలని, ప్రయాణ సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ సీట్ బెల్ట్ వినియోగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదకరమని, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయకూడదని హెచ్చరించారు. గ్రామ సర్పంచ్ సుజాత శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి తమ కుటుంబాల భద్రతను కాపాడుకోవాలని కోరారు. అలాగే యువత ప్రత్యేకంగా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని ఇతర వార్డు సభ్యులు, యువకులు గ్రామస్థులు పాల్గొని, రోడ్డు భద్రతపై అవగాహన పోలీసులు అందించిన సూచనలను పాటించి సురక్షితంగా ప్రయాణించాలని ప్రజలకు సూచించారు

# ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి





**నవీపేట్: ( ప్రజా జ్యోతి ) ఏప్రిల్, 13** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ప్రత్యేక అధికారి కొత్తూరు రమావతి మరియు మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి 2389, బి గ్రేడ్ ధాన్యానికి 2369 రూపాయలు చెల్లించడం జరుగుతుందని వారు అన్నారు. కావున రైతులు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ వెంకటరమణ, డిపిఎం మోహన్, ఇూవీ గంగాధర్, స్థానిక సర్పంచ్ రేఖ రాజేందర్ గౌడ్, ఉప సర్పంచ్ నవీన్ రాజ్, సొసైటీ కార్యదర్శి మహేష్ గౌడ్,రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఇంటర్‌లో మెరిసిన బీర్కూర్

# విద్యార్థిని రవళిక - రాష్ట్ర స్థాయిలో ప్రతిభ



**బాన్సువాడ ఆర్‌సి, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):** బీర్కూర్ గ్రామానికి చెందిన నిరడీ రవళిక ఇంటర్మీడియట్ పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందింది. శ్రీ చైతన్య కళాశాలలో చదువుతున్న ఆమె, బిపిసి గ్రూప్‌లో మొదటి మరియు రెండవ సంవత్సరం కలిపి 1000 మార్కులకు గాను 970 మార్కులు సాధించింది. ఈ ఫలితంతో రవళిక స్టేట్ ర్యాంకర్‌గా నిలిచి తన ప్రతిభను చాటుకుంది. ఈ సందర్భంగా రవళిక తల్లిదండ్రులు నిరడీ శ్రీనివాస్, నిరడీ గంగామణి ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలోని బంధుమిత్రులు, స్థానికులు రవళికను అభినందిస్తూ ఆమె భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆశీర్వదించారు. గ్రామానికి గర్వకారణంగా నిలిచిన రవళిక విజయాన్ని గ్రామస్థులు ప్రత్యేకంగా కొనియాడుతున్నారు.

# ప్రజావాణికి 135 దరఖాస్తులు

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 13. (ప్రజాజ్యోతి)** కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 135 దరఖాస్తులు అందినట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలపై తమ వినతిపత్రాలను సమర్పించగా, సంబంధిత శాఖల అధికారులకు వెంటనే పరిష్కారం కోసం ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా స్వీకరించి, వేగవంతమైన పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, మేడంమోహన్, సీఈఓ జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సంపూర్ణ పోషణతోనే స్త్రీ శిషు వికాసం

– దుబ్బాక ఐసిడిఎస్ ఇంచార్జ్ సిడిపిఓ చంద్రకళ



**తొగుట, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):** సంపూర్ణ పౌష్టికాహారం తోనే స్త్రీ, శిషు, చిన్నారుల ఆరోగ్య వికాసం ఉంటుందని దుబ్బాక ఐసీడీఎస్ ఇంచార్జి సీడీపీఓ చంద్రకళ తెలిపారు. తొగుట మండలంలోని వెంకట్రావుపేటలో సోమవారం గ్రామ స్థాయి పోషణ పక్షం కార్యక్రమంలో సర్పంచ్ బండారు కవిత స్వామి గౌడ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ఇంచార్జి సీడీపీఓ చంద్రకళ మాట్లాడుతూ ఏప్రిల్ 9 నుండి 23 వరకు జరుగుతున్న పోషణ పక్షం షెడ్యూల్‌లో భాగంగా గ్రామంలోని మొదటి అంగన్వాడీ కేంద్రంలో గ్రామ స్థాయి పోషణ పక్షం కార్యక్రమం ఘనంగా నిర్వహించామని, ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికలకు పోషకాహారం ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించానన్నారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, సమతుల ఆహారం అవసరం, రోజువారీ జీవన విధానంలో పోషకాహారం పాత్ర గురించి వివరించడం జరిగిందన్నారు. అదేవిధంగా వంటకాల ప్రదర్శనలు నిర్వహించి, సులభంగా లభ్యమయ్యే పదార్థాలతో ఆరోగ్యకరమైన ఆహారం తయారీ విధానాలను చూపించారు. ముఖ్యంగా, గర్భం దాల్చిన రోజు నుండి బిడ్డ పుట్టిన తర్వాత రెండేళ్ల వరకు ఉన్న మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యతపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ఈ దశలో తల్లి, శిశువుకు సరైన పోషణ ఎంతో కీలకమని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య లక్ష్మీ పథకం ద్వారా అందించే అదనపు సంపూర్ణ భోజనాన్ని ప్రతి అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రసన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సిబ్బందితో కలిసి పోషణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుభాషిణి, పంచాయతీ సెక్రెటరీ రవీందర్, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ శ్యాంసన్, రిలయన్స్ కోఆర్డినేటర్ భాస్కర్, సెక్టార్ సూపర్వైజర్ ప్రతిభ, ఏఎన్ఎం లక్ష్మి, వార్డు సభ్యులు శ్యామల, భాను, శ్రీనివాస్, లలిత, జహంగీర్, వెంకటేశం, అంగన్వాడీ టీచర్లు వీణ, స్వప్న, జ్యోతి, ఆశ కార్యకర్తలు గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

### చత్తీస్ గడ్ ఎన్ కౌంటర్‌లో
# సిద్దిపేట జిల్లా భాగ్య అలియాస్ రూపి మృతి



**మిరుదొడ్డి, ఏప్రిల్ 13, (ప్రజా జ్యోతి ) :** చత్తీస్ గడ్ రాష్ట్రంలో నిన్న జరిగిన ఎన్కౌంటర్ తెలంగాణలో దుఃఖాన్ని మిగిల్చింది. పోలీసుల ఎదురుకాల్పుల్లో మావోయిస్టు ఏరియా కమాండర్ రూపి అలియాస్ భాగ్య మృత్యువాత పడింది. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామానికి చెందిన భాగ్య ఆలియాస్ రూపీ 2004 సంవత్సరంలో మావోయిస్టు పార్టీలో చేరింది. అప్పటినుండి భాగ్య మావోయిస్టు పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ ఏరియా కమాండర్ వరకు ఎదిగింది. ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మార్చ్ 31 లోపు లొంగిపోవాలని పిలుపునిచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐదుగురు మావోయిస్టులు మాత్రం లొంగిపోవడానికి నిరాకరించారు. ఈ నేపథ్యంలో చత్తీస్ గడ్ లోని కాంకేర్ జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన కమాండర్ భాగ్య మృతి చెందినట్లు అధికార వర్గాలు తెలపడంతో, ధర్మారం గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. నిరుపేద కుటుంబానికి చెందిన భాగ్య కుటుంబ సభ్యులు చివరి చూపుకైనా మృతదేహాన్ని స్వగ్రామానికి వచ్చే విధంగా చూడాలని వేడుకుంటున్నారు. తమ బిడ్డ చనిపోయిందని తల్లితోపాటు కుటుంబ సభ్యులు రోదిస్తున్న తీరు అందరిని కంటతడి పెట్టిస్తున్నాయి. సుమారు 24 సంవత్సరాలు అజ్ఞాతంలో ఉన్న భాగ్య ప్రాణాలతో ఇంటికి తిరిగి వస్తుందని ఎదురుచూసిన కుటుంబ సభ్యులకు, చనిపోయిందని తెలియడంతో గుండెలు బాదుకుంటూ కూతురి ఆఖరి చూపు కోసం రోదిస్తూ ఎదురుచూస్తున్నారు. కనీసం తినడానికి తిండి కూడా లేని కుటుంబం నుండి మావోయిస్టు పార్టీలో చేరిన భాగ్య పోలీసుల కాల్పులు చనిపోవడం బాధాకరమని, కనీసం కుటుంబ సభ్యుల కోరిక మేరకు భాగ్య మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తి చేయాలి

– ఇందిరమ్మ కమిటీ చైర్‌పర్సన్, సర్పంచ్ బండారి కవిత స్వామి గౌడ్



**తొగుట, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):** తొగుట మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను గ్రామ సర్పంచ్, ఇందిరమ్మ కమిటీ చైర్ పర్సన్ సర్పంచ్ బండారి కవిత స్వామి గౌడ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం లోపు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, ఇండ్ల నిర్మాణంలో ఎటువంటి ఆలస్యం చోటు చేసుకోకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి రవీందర్, వార్డు సభ్యులు వడ్డె లలిత, జహంగీర్, మిద్దె శ్రీనివాస్, కల్లెపు భాను, పులిగారి శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల సమస్యలను పరిష్కరించాలి

– ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యత కల్పించాలి




**సిద్దిపేట అర్బన్,ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యత కల్పిస్తూ వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య అన్నారు. సోమవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి డి డబ్ల్యు ఓ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ 6000కు పెంచి సంక్షేమ పథకాల్లో ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేసి వికలాంగుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సమస్యలు పరిష్కారం చేయకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా వేల మంది వికలాంగులు ఉన్నప్పటికీ సమస్యలు పరిష్కరించడంలో జిల్లా మంత్రి పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఆర్థిక సంవత్సరానికి ఎంపికైన 222 మంది లబ్ధిదారులకు సహాయ పరికరాలు పంపిణీ చేయాలని అన్నారు. వికలాంగుల సమస్యల పరిష్కారం చేస్తామని అడిషనల్ కలెక్టర్ హామీ ఇచ్చారని సమస్యలపై జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేస్తామని డిడబ్ల్యుఓ హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌరవ అధ్యక్షులు భాస్కర్, అరుణ్ కుమార్, సాజిద్, రమేష్, యాదగిరి, సాయిలు, హరిదాస్, అనిల్, ఆంజనేయులు, రాజేశ్వర్, దేవదానం, లక్ష్మీనరసయ్య, షాదుల్, మల్లయ్య, నాగరాజు, రవి, భూమయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# బోరుబావికి కొత్త మోటార్ ఏర్పాటు



**మిరుదొడ్డి, ఏప్రిల్ 13, (ప్రజా జ్యోతి):** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మిరుదొడ్డి గ్రామంలోని 12వ వార్డు ప్రజల నీటి అవసరాలను తీర్చేందుకు చర్యలు చేపట్టారు. వార్డ్ ప్రజల అభ్యర్థన మేరకు గ్రామ సర్పంచ్ ఎలుముల మహేశ్వరి దేవరాజు సహకారంతో, 12వ వార్డు మెంబర్ లింగాల సదానంద రెడ్డి చొరవతో మార్కెట్ వెనుక ఉన్న బోరుబావిలో కొత్త మోటార్‌ను ఈరోజు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వార్డు మెంబర్ లింగాల సదానంద రెడ్డి మాట్లాడుతూ, వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యగా ఈ మోటార్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మరిన్ని అవసరమైన చర్యలు కూడా తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే స్పందించిన ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



**సిద్దిపేట అర్బన్,ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి):-** ప్రతి ఒక్కరు నిబంధనలను పాటించి సురక్షితంగా గమ్యస్థానాలను చేరుకోవాలని ట్రాఫిక్ ఎస్ఐ విజయభాస్కర్ ,ఎన్సాన్ పల్లి గ్రామ సర్పంచ్ నాగుల స్రవంతి ప్రశాంత్ లు అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా చేపట్టిన 'అరైవ్-అలైవ్' కార్యక్రమంలో భాగంగా సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా, గ్రామ సభ్యులతో కలిసి ప్రత్యేకంగా 'విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేశారు. వాహనదారులు, గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, హెల్మెట్ ధరించడం, అతివేగాన్ని నియంత్రించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని ఎస్సై విజయభాస్కర్ సూచించారు. గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, పంచాయతీ సిబ్బందితో కలిసి రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని ట్రాఫిక్ పోలీసులు ప్రతిజ్ఞ చేయించారు. గ్రామ ప్రజల విన్నపం మేరకు, రహదారి భద్రతలో భాగంగా గ్రామ సర్పంచ్ సహకారంతో రోడ్డుపై ఉన్న ప్రమాదకరమైన గుంతలను పూడ్చి వేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మల్లేశం ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ నరసింగరావు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ట్రాఫిక్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### అమెరికాలో ఉన్నా
# ఊరిపై 'అక్షర' మమకారం!

– ఖాజీపేటలో హరీష్ రెడ్డి సేవా దృక్పథం..!
– విద్యార్థులకు విద్యాసామాగ్రి అందజేత..!
– దేశవిదేశాల్లో ఉంటూ ఎన్నారై 'హర్ష'ణీయ ఉపకారం




**నర్సాపూర్, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి)** ఖండాతరాలు దాటినా కన్నభూమిపై మమకారాన్ని వీడలేదు ఎన్నారై హరీష్ రెడ్డి, మండలంలోని ఖాజీపేట గ్రామ ప్రజాప్రతినిధి మహిపాల్ రెడ్డి మనుమడైన ఆయన.. అమెరికాలో ఉంటూనే 'అక్షర' పేరుతో కన్నతల్లి లాంటి ఊరి పేద విద్యార్థుల కోసం సేవా యజ్ఞానికి శ్రీకారం చుట్టారు. సోమవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు, వాటర్ బాటిళ్లు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వసురం మాట్లాడుతూ.. విదేశాల్లో స్థిరపడినా విద్యార్థుల ఉన్నతికి హరీష్ రెడ్డి అందిస్తున్న సహకారం స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో మహిపాల్ రెడ్డి, సర్పంచ్ యాదగిరి గౌడ్, ఎక్సైజ్ ఎస్సై ఖాజా అజాజ్ అహ్మద్, ఉప సర్పంచ్ రమేష్ యాదమ్మ, ఉపాధ్యాయులు జగదాంబ, మాలతీలత, గంగాధర్ రావు, ప్రకృతి, లావణ్య, పాటశాల సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు ఆదర్శప్రాయం

– కోర్టు అవరణలో అంబేద్కర్ 135 జయంతి వేడుకలు
– ఘనంగా నివాళులర్పించిన మెజిస్ట్రేట్ బాలరెడ్డి



**నర్సాపూర్, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి)** భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పలువురు న్యాయమూర్తులు కొనియాడారు. మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నర్సాపూర్ కోర్టు ఆవరణలో అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్పెషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పి.బాల్ రెడ్డి నివాళులర్పించి మాట్లాడారు.. రాజ్యాంగం ద్వారానే పౌరులందరికీ సమన్యాయం, ప్రజా హక్కులు సిద్ధించాయని మెజిస్ట్రేట్ పేర్కొన్నారు. అట్టడుగు స్థాయి నుంచి ప్రపంచ మేధావిగా ఎదిగిన ఆయన ప్రస్థానం నేటి తరానికి దిక్సూచి అని కొనియాడారు. కార్యక్రమంలో ఏజీపీ శ్రీధర్ రెడ్డి, ఆనంద్ కుమార్, మధుశ్రీ శర్మ, సీనియర్ న్యాయవాదులు శ్రీనివాస్, ప్రకాష్, సుధాకర్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణే లక్ష్యం

– రోడ్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమం
– తూప్రాన్ సిఐ రంగా కృష్ణ, సర్పంచ్ ఆంజనేయులు గౌడ్





**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 13:** ప్రజాపాలన– –ప్రగతి ప్రణాళికలో భాగంగా తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో "అరైవల్–-అలైవల్" రోడ్ సేఫ్టీ గ్రామసభను సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐ రంగాకృష్ణ గ్రామస్తులకు రోడ్డు భద్రతపై కీలక సూచనలు చేశారు.మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వల్ల యువత ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని స్పష్టం చేశారు. అనంతరం గ్రామ పరిసరాల్లోని బీటీ రోడ్డుపై ఉన్న గుంతలను గ్రామపంచాయతీ సహకారంతో పోలీసులు మట్టితో పూడ్చి రహదారిని సరిచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గంగరాజు, ఉపసర్పంచ్ స్వామి, టెక్నికల్ అసిస్టెంట్ సత్యం, పాలకవర్గ సభ్యులు, యువత, అంగన్వాడీ సిబ్బంది, ఐకెపి వీవోఏలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

### ఇందిరమ్మ ఇండ్లు
# త్వరితగతిన పూర్తి చేయాలి

– ఇందిరమ్మ కమిటీ చైర్‌పర్సన్,
సర్పంచ్ బండారి కవిత స్వామి గౌడ్



**తొగుట, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):** తొగుట మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను గ్రామ సర్పంచ్, ఇందిరమ్మ కమిటీ చైర్ పర్సన్ సర్పంచ్ బండారి కవిత స్వామి గౌడ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం లోపు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, ఇండ్ల నిర్మాణంలో ఎటువంటి ఆలస్యం చోటు చేసుకోకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి రవీందర్, వార్డు సభ్యులు వడ్డె లలిత, జహంగీర్, మిద్దె శ్రీనివాస్, కల్లెపు భాను, పులిగారి శ్యామల తదితరులు పాల్గొన్నారు.



# ఆడపిల్ల పుట్టింది హామీ నెరవేరింది

ఎన్నకలలో హామీలను నెరవేర్చడమే నా ద్యేయం
– సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజినీ)



**కొల్చారం (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 13:** అప్పాజీపల్లి సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ ( గజినీ) అన్నారు. అప్పాజీపల్లి గ్రామమలో ఎన్నికల్లా ఇచ్చిన హామీ ఆడపిల్ల జన్మిస్తే 5116/రు ప్రోత్సహం ఇస్తాను అని మాట ఇచ్చి ఈరోజు శివలింగారి గ్యానేశ్వర్ కు కూతురు పుట్టడంతో వారికీ 5116/ఇవ్వడం జరిగిందఈకార్యక్రమంలో, ఉపసర్పంచ్ చెలం నర్సింలు వార్డ్ సభ్యులు సదాల నర్సింలు, వార్డ్ మెంబెర్ మానేపల్లి సావిత్రి,కదూరి సుశీల, సదాల నర్సింలు, రామాంజం, పంచాయతీ సెక్రటరీ పణింద్ర కృషడాది కృష్ణ పాల్గొన్నారు.

### ఇంటర్ ఫలితాల్లో సత్తా
# చాటిన విద్యార్థులకు అభినందనలు

మెదక్ డిసిసి కార్యదర్శి బుడ్డ భాగ్యరాజ్



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 13:** ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో విజయం సాధించిన విద్యార్థులు, విద్యార్థినీలకు మెదక్ డిసిసి కార్యదర్శి బుడ్డ భాగ్యరాజ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి సాధించిన ఈ విజయం మీ భవిష్యత్తుకు దృఢమైన అడుగు అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల ఈ విజయానికి ఉపాధ్యాయుల మార్గదర్శనం, తల్లిదండ్రుల ప్రోత్సాహం ప్రధాన కారణమని ఆయన అన్నారు. విజయాన్ని సాధించిన ప్రతి విద్యార్థి మరింత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, సమాజం మరియు దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. అలాగే, ఆశించిన ఫలితాలు రాకపోయిన వారు నిరుత్సాహానికి లోనవకుండా, మరింత పట్టుదలతో ముందుకు సాగి రాబోయే రోజుల్లో విజయాలను అందుకోవాలని సూచించారు.విజేతలందరికీ మరోసారి అభినందనలు తెలియజేస్తూ, వారి భవిష్యత్తు మరింత వెలుగొందాలని బుడ్డ భాగ్యరాజ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# కలంపై కన్నెర్ర.. అక్రమార్కుల అరాచకం!

– నర్సాపూర్‌లో పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు.. రాజకీయ ముసుగులో అక్రమ దందాలు

**నర్సాపూర్ ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి)** ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన పత్రికా రంగంపై నర్సాపూర్‌లో కొందరు అక్రమార్కులు పడగ విప్పుతున్నారు. ప్రజల పక్షాన నిలబడి, అక్రమాలను ప్రశ్నించే విలేఖరులపై వివక్ష చూపుతూ.. కలం గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజా శ్రేయస్సును గాలికొదిలేసిన కొందరు నేతలు, తమ అక్రమ సంపాదనకు అడ్డు వస్తున్నారనే కక్షతో విలేఖరులపై కన్నెర్ర చేస్తున్నారు. రాజకీయ ముసుగు వేసుకుని ప్రకృతిని ప్రళయంగా మారుస్తూ, భూగర్భ జలాలను, సహజ సంపదను దోచుకుంటున్న వైనంపై పత్రికలు గళమెత్తితే.. తట్టుకోలేక రచ్చకు దిగుతున్నారు.

**ముసుగు వీరుల.. రాజకీయ భజన!**

మండలంలో కొందరు చోటా మోటా నాయకులు తామే ప్రధాన నాయకులమంటూ.. తాము చెప్పిందే వేదమంటూ చెలామణి అవుతున్నారు. వీరి ఉద్దేశం "ప్రజలకు సేవ చేయడం" కాదు, కేవలం తమ అక్రమ దందాలకు అధికార అండదండలు లభించాలనేదే నగ్న సత్యం. పార్టీల కండువాలు కప్పుకుని, తమ ఉనికిని కాపాడుకోవడానికి పెద్ద నాయకుల వద్ద భజన చేస్తూ.. తెర వెనుక అక్రమ సంపాదన ధ్యేయంగా సాగుతున్నారు. వీరి ఆగడాలను పత్రికల్లో ప్రచురిస్తే చాలు.. రౌడీయిజం ప్రదర్శిస్తూ, రాద్ధాంతం చేస్తూ విలేఖరుల స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నారు.

**కలం కన్నెర్ర చేస్తే.. గునపంలా గుచ్చుకోవడం ఖాయం!**

అక్రమార్కులు తమ రాజకీయ బలాన్ని చూసుకుని అహంకారంతో ప్రవర్తిస్తున్నారు. పత్రికా స్వేచ్ఛను అడ్డుకోవడం అంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే. నిజాలను నిగ్గుతేల్చే విలేఖరులను బెదిరించడం ద్వారా తమ పాపాలను కప్పిపుచ్చుకోవాలని చూడటం వారి అవివేకమే అవుతుంది. వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని, కలంపై ఆంక్షలు విధించాలని చూస్తే 'కలమే' వారికి తగిన బుద్ధి చెబుతుంది.

**కల'మే గళమై... హెచ్చరిక.!**

అక్రమార్కులారా జాగ్రత్త! పత్రికా స్వేచ్ఛకు అడ్డుపడితే.. నిప్పులాంటి నిజం నిలదీయడం ఖాయం. కలం కన్నెర్ర జేస్తే.. అది కాలమై గలమెత్తి, మీ అక్రమ సామ్రాజ్యాల గుండెల్లో గునపంలా దిగడం తథ్యం. అక్రమ సంపాదనే ధ్యేయంగా సాగుతున్న మీ ఆటలు సాగనివ్వబోమని, ప్రజాస్వామ్య రక్షణలో కలం ఎప్పుడూ వెనకడుగు వేయదని నర్సాపూర్ విలేఖరుల గళం హెచ్చరిస్తోంది.

## చిన్న రావిరాల గ్రామపంచాయతీలో ఉచిత వైద్య శిబిరం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి) :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం అబ్దుల్లాపూర్ మెట్టు మండలం చిన్న రావిరాల గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరానికి విచ్చేసిన గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రేయాస్, వార్డు సభ్యులు బండారి అనిత, ఆకిటి రామకృష్ణారెడ్డి, నారెడ్డి రిషిత, సతీష్ రెడ్డి, రాపోలు మల్లేష్, బండారి సత్యనారాయణ, మహిళా సంఘం అధ్యక్షురాలు కొమరవెల్లి రేణుక, కళ్లెం శ్రీధర్ రెడ్డి, కళ్లెం లింగారెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గద్దె విజయ్ నేత ఆధ్వర్యంలో చలివేంద్రంప్రారంభోత్సవం



**ఎల్బీనగర్ (ప్రజాజ్యోతి) ప్రతినిధి :** బి.యన్.రెడ్డి డివిజన్ లోని ఎన్జీవోస్ కాలనీ కొటక్ మహీంద్రా బ్యాంక్ ఆపోజిట్ గద్దె విజయ్ నేత మల్కాజిగిరి టిడిపి ఆడ హక కమిటీ సభ్యుడు, బి.యన్.రెడ్డి టీడీపీ కాంటెస్టెడ్ కార్పొరేటర్, సామాజిక వేత ఆధ్వర్యంలో, కీర్తిశేషులు గద్దె పద్మావతి గద్దె రామచంద్రయ్య జ్ఞాపకార్థం గత 15 సంవత్సరాల నుండి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతున్నది సోమవారం గద్దె విజయ్ నేత చేతుల మీదుగా ఈ చలివేంద్రాన్ని మజ్జిగతో ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి సీనియర్ లీడర్ వెంకటేశ్వరరావు రామస్వామి విచ్చేయడం జరిగినది మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు వెంకట్ కిరణ్, శివ నేత, గిరి, నిష్, శ్రీరామ్, వినయ్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్ శ్రీరామ్ నేత నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయడం జరిగినది

## ప్రభుత్వ భూమి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- కొత్వాల్ గూడ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొనమొల శ్రీనివాస్
- ప్రభుత్వ భూమిని కబ్జా నుండి కాపాడాలని బిఆర్ఎస్ పార్టీ నాయకుల ధర్నా





**రాజేంద్రనగర్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ భూమి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రేటర్ హైదరాబాద్ కొత్వాల్ గూడ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొనమొల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ శంషాబాద్ సర్కిల్ 119 కొత్వాల్ గూడ డివిజన్ లోని ఎయిర్పోర్ట్ కాలనీలో ఉన్న సర్వే నెంబర్ 642లో ఉన్న ఫారెస్ట్ గైరాన్ భూమిని కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారాలు అక్రమంగా కబ్జా చేసి కింగ్స్ గ్రూప్ పేరుతో సుమారు 10 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా మార్చి వెంచర్ చేస్తున్నారని ఈ భూమిని అక్రమార్కుల నుండి కాపాడాలని కోరుతూ సోమవారం కొత్వాల్ గూడ 119 జిహెచ్ఎంసి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొనమొల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో కబ్జా చేసిన భూమి వద్దకు చేరుకొని భూమిని పరిశీలించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఒకపక్క ప్రభుత్వ భూములను చెరువులను కుంటలు కాపాడాలని హైడ్రా కమిటీని తీసుకువచ్చి హంగామా చేస్తుంటే శంషాబాద్లో మాత్రం దానికి విరుద్ధంగా దాదాపు 100 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని యదేచ్ఛగా కబ్జా చేసి వెంచర్ చేస్తుంటే ఇది హైడ్రాకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. హైడ్రా కేవలం పేదవారు నిర్మించుకున్న ఇండ్లనే కూల్చివేస్తుందా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం జిల్లా కలెక్టర్, హైడ్రాధికారులు కబ్జా చేస్తున్న ప్రభుత్వ భూమిని పరిశీలించి కబ్జా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని, క్రిమినల్ కేసులు నమోదు చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, రాజేందర్, మల్లేష్ ముదిరాజ్, పరమేశ్వరి, హనుమంతు ముదిరాజ్, గుంటి చరణ్, పరందాములు, చంద్రశేఖర్ యాదవ్, రమేష్ రాథోడ్, శ్రీకాంత్ రెడ్డి, జయసింహ, రాచమల్ల పరుశురాం, వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# విటమిన్ లోపంతోనే అనారోగ్య సమస్యలు



- పోషకాహారం తీసుకోండి ఆరోగ్యవంతంగా ఉండండి
- అంగన్వాడి కేంద్రాల సూచనలు విధిగా పాటించాలి
- ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమం
- నిత్యం చిరుధాన్యాలు తీసుకో అనారోగ్య సమస్యలు దూరం చేసుకో
- స్థానిక అంగన్వాడీ టీచర్ లక్ష్మి

**తాండూరు ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామంలోని 6 వ నంబర్ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి టీచర్ లక్ష్మీ ఆధ్వర్యంలో గర్భిణీలు బాలింతలు, కిశోర బాలికలతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా స్థానికంగా లభించే చిరుధాన్యాల సేకరణ తీసుకునే ఆహారపు అలవాట్లపై సూచనలు చేశారు. నిత్యం చిరుధాన్యాలు తీసుకోవడంతో శరీరానికి కావలసిన విటమిన్లు లభించడంతో పాటు శారీర దృఢత్వం కూడా మెరుగుపడుతుందని చెప్పారు. సరైన సమతుల్యమైన ఆహారం తీసుకోకపోవడంతో అనేక జబ్బులు మనకు తెలియకుండానే దరిచేరుతాయని హెచ్చరించారు. అంగన్వాడి కేంద్రాలు అందించే పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు ఇంట్లో లభించే అదనపు ఆహారాన్ని కూడ నిత్యం తీసుకోవాలని కోరారు. మన ఆరోగ్యం మెరుగుపడడంలో మనం తినే ఆహారమే ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని చెప్పారు. అదేవిధంగా సమయానుకూలంగా భోజనం చేయడానికి అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో నమోదైన గర్భిణీ మహిళలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించి పుట్టింటి సంప్రదాయాన్ని గుర్తించేల కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిదంగా చిన్నారులకు అన్నప్రసన అక్షర అబ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్ యం ఎస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన దోమ జూనియర్ కళాశాల విద్యార్థులు



**దోమ ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో దోమ మండల జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం జరిగింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం లో ఎంపిసి పి.అనూష 975/1000, బైపిసి వి.వైష్ణవి 959/1000, సిఈసి సిహెచ్.కౌసల్య 912/1000, హెచ్ఈసి ఎం.శిరీష 884/1000 మార్కులు సాధించడం జరిగింది. అదేవిధంగా ఇంటర్ మొదటి సంవత్సరం లో బైపిసి ఎన్.మీరా 432/470, ఎంపిసి నిషాద్ బేగం 428/470, హెచ్ఈసి ఎస్.నవనీత 401/500, సిఈసి కె.చందు 353/500 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా దోమ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రూపలక్ష్మి మరియు అద్యాపక బృందం విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ రూపలక్ష్మి మాట్లాడుతూ...మాయొక్క ప్రభుత్వ కళాశాల యందు చదువుకునే విద్యార్థులకు అనుభవం కల్గిన అద్యాపక బృందంచే ఉత్తమ బోధన అందించడం జరుగుతుంది. అలాగే ఉచిత అడ్మిషన్, ఉచిత పాఠ్య పుస్తకాలు, స్కాలర్ షిప్, పొందుతారు. మరియు అన్ని రకాల ప్రయోగ శాలలు, సదుపాయాలు అందుబాటులో ఉంటాయన్నారు. కావున పదవ తరగతి పాసైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్‌లో డా.బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుక







**కోడంగల్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి :** కోడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్లు మరియు రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా.బి.శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్యానికి పునాదియైన, ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రచించి ప్రజాస్వామ్యానికి ఊపిరిలూదిన మహనీయుడు డా.బి.ఆర్.అంబేద్కర్ అన్నారు. రాజ్యాంగంలో ప్రాథమిక హక్కుల పరిరక్షణకు మరియు సామాజిక న్యాయ సాధనకు అనేక పరిరక్షణలున్నాయన్నారు. ఆర్టికల్ 14 సమానత్వాన్ని, ఆర్టికల్ 15 వివక్ష నిర్మూలనను, ఆర్టికల్ 17 అంటరానితనం నిషేదాన్ని, ఆర్టికల్ 21 వ్యక్తిగత స్వేచ్ఛను, ఆర్థికల్స్ 25-28 మత స్వాతంత్ర్యాన్ని భారత పౌరులకు కల్గిస్తాయన్నారు. వ్యక్తి ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినపుడు ఆర్టికల్ 32 లేదా రాజ్యాంగ పరిహార హక్కు ద్వారా సుప్రీంకోర్టులో సాధించవచ్చునన్నారు. అందువల్లనే డా. బి.ఆర్.అంబేద్కర్ ఈ హక్కును రాజ్యాంగానికి గుండె మరియు ఆత్మగా పేర్కొన్నారన్నారు. అంబేద్కర్ సామాజిక సమానత్వం, కుల నిర్మూలన, మహిళా సాధికారత, మరియు అణగారిన వర్గాల విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. అంబేద్కర్ అణగారిన వర్గాల విముక్తికి, సామాజిక న్యాయం మరియు సమానత్వ సాధనకు "విద్య నేర్వండి, పోరాటం చేయండి, సంఘటితం అవ్వండి" అను గొప్ప పిలుపునిచ్చారన్నారు. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగానికి అనుగుణంగా నడుచుకొని రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టాలని ప్రిన్సిపాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐ. క్యూ. ఎ. సి కోఆర్డినేటర్ టి. రాంబాబు, ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం అధికారి డా. ఇ. సోమ్లా, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు యం. నారాయణ ఇతర అధ్యాపక, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి

- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం
- సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల్లో (టీఎస్ ట్రాన్స్ కో, టీఎస్ జెన్ కో, టీజీఎస్పీడీసీఎల్, టీజీ ఎంపీటీసీఎల్, గత 25-30 సంవత్సరాలుగా అహర్నిశలు శ్రమిస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఐ శాసనమండలి సభ్యులు(ఎమ్మెల్సీ) నెల్లికంటి సత్యం విమర్శించారు, తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈ నెల 08 నుండి నిరవధిక సమ్మెకు దిగిన ఆర్టిజన్ కార్మికులకు తన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు .గత ప్రభుత్వం 2017 సంవత్సరం లో కార్మికులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి ప్రమోషన్లు సెలవులు ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. సంస్థలోని రెగ్యులర్ ఉద్యోగులకు వర్తించే ఏపీ ఎస్ఈబి రూల్స్ కాకుండా ఆర్టిజన్ల కోసం ప్రత్యేకంగా 2020లో కొత్త సర్వీసు రూల్స్ తెచ్చి వారిపై రుద్దడం అన్యాయం అన్నారు. త్రాగునీరు లైటింగ్ వంటి కనీస సదుపాయాలు కూడా లేని సబ్ స్టేషన్లలో తీవ్రమైన సిబ్బంది కొరతతో ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ క్రింది డిమాండ్లను నెరవేర్చాలన్నారు. 1. విద్యార్హతను బట్టి ఆర్టిజన్ కార్మికులందరికీ (జూనియర్ లైన్మెన్, జూనియర్ అసిస్టెంట్, సబ్ ఇంజనీర్ తదితర) కన్వర్షన్ చేయాలి. 2. సంస్థలో పనిచేస్తున్న అందరికీ ఎలాంటి వివక్ష లేకుండా ఏపీ ఎస్ఈబి రూల్స్ అమలు చేయాలి. 3. టీజీఎస్ పిడిసిఎల్ తరహాలోనే టీజీ ఎస్పీడీసీఎల్ పరిధిలోని అన్ మానేడ్ వర్కర్స్‌ను, అలాగే 2016 నుండి చిన్న చిన్న అభ్యంతరాలతో పక్కనపెట్టిన కార్మికులను సంస్థలో విలీనం చేసుకోవాలి. 4. పీస్ రేట్ వర్కర్స్ (బిల్ రీడర్స్, బిల్ కలెక్టర్స్, హమాలీ తదితర) అందరికీ కనీస వేతన చట్టం అమలు చేయాలి. 5. కార్మికులందరికీ ప్రతి 4 ఏళ్లకు ఒకసారి ఇచ్చే పి ఆర్ సి -2026' ను అమలు చేయాలి. నిరవధిక సమ్మె కారణంగా రాష్ట్రంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడి సామాన్య ప్రజలు ఇబ్బందులు పడకముందే సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే జోక్యం చేసుకోవాలి. కార్మిక సంఘాలను చర్చలకు పిలిచి వారి ప్రధాన డిమాండ్లను పరిష్కరించడం ద్వారా 20 వేల కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానన్నారు.

# కుత్బుల్లాపూర్ శాఖ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్13(ప్రజాజ్యోతి) :** భారత కమ్యూనిస్టు పార్టీ ఇంటింటికి సి.పి.ఐ పోరాటాల పార్టీకి చేయూతనివ్వండి అంటూ అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని కుత్బుల్లాపూర్ సిపిఐ శాఖ ఆధ్వర్యంలో సామూహిక విరాళాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి విచ్చేసి విరాళాల సేకరణ కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు కొనసాగిస్తుందని, నిరుపేదల లకు వెన్నుదన్నుగా నిలిచే సిపిఐ పార్టీకి తమ వంతు ఆర్థిక సాయం అందజేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్టు మండల కార్యదర్శి అజ్మీర హరిసింగ్ నాయక్, శాఖ కార్యదర్శి పొన్నాల యాదగిరి, లావణ్య, ఇసాక్, శ్రీకాంత్, బిక్షం నాయక్, వినోద్ నాయక్, శ్రీను, రమేష్, రమాదేవి, శిల్ప, సంతోష, శంకర్, మండల కౌన్సిల్, కార్యవర్గ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలకు పెళ్లి కానుకగా రూ 3000 పంపిణీ

- జలాల్ పూర్ సర్పంచ్ జై వీర్ లాల్



**బషీరాబాద్ ఏప్రిల్ 12 ప్రజాజ్యోతి :** గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జలాల్పూర్ గ్రామంలో ఆడబిడ్డలకు పెళ్ళికానుకగా రూపాయలు 3000 ఆదివారం వార్డ్ మెంబర్ చెంచు మొగులమ్మ కుమార్తె వివాహ కార్యక్రమంలో సర్పంచ్ జై వీర్లాల్ రూపాయలు తల్లిదండ్రులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధితోపాటు ఆడబిడ్డల సంక్షేమానికి కూడా ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటలను నిలబెట్టుకోవడం తమ బాధ్యతగా భావించి ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నమని పేర్కొన్నారు. ఇలాంటి పథకాల ద్వారా గ్రామంలో ఆడబిడ్డలకు ప్రోత్సహం లభిస్తుందని గ్రామస్తుల అభిప్రాయ వ్యక్తం చేశారు. ఆడపిల్లల పెళ్ళికానుకగా 3000 రూపాయలు సర్పంచ్ అందించినందుకు తల్లిదండ్రులు సర్పంచ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు నగేష్, వెంకటమ్మ లచ్చు నాయక్, మొగులమ్మ, కాంగ్రెస్ కార్యకర్తలు మొగులప్ప శీను, సంజీవ్ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్



**కొడంగల్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి :** అమెరికాతో వాణిజ్య ఒప్పందం మూలంగా భారత రైతాంగం, వ్యవసాయ రంగం తీవ్రంగా దెబ్బతింటుందని, తక్షణమే ఈ ఒప్పందాలను రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ అన్నారు, సోమవారం హైదరాబాద్ లోని ఇంద్ర పార్క్ వద్ద రైతు సంఘాలు నిర్వహించిన ధర్నాలో పాల్గొని ఆయన మాట్లాడుతూ అమెరికా భారత్ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలన్నారు, పీయూస్ గోయలను మంత్రి పదవి నుండి తొలగించాలన్నారు, రైతులకు సబ్సిడీ, బోనస్ లు కొనసాగించాలన్నారు, స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం 50 శాతం మద్దతు ధరల చట్టం చేయాలన్నారు, రైతు రుణాల్ని మాఫీ చేయాలన్నారు, పంటల బీమా పథకాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా మార్చాలన్నారు, నూతన వ్యవసాయ మార్కెట్ చట్టం రద్దు చేయాలన్నారు, విత్తన విద్యుత్ బిల్లును ఉపసంహరించుకోవాలన్నారు, వి బి జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## తుర్కయంజాల్ మున్సిపాలిటీలో రూ.71 లక్షల 'స్వీపింగ్ మెషిన్' కుంభకోణం

నిధుల రికవరీ బాధ్యులపై చర్యలకు ఎలిమినేటి నరసింహారెడ్డి డిమాండ్



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి) :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ 53,56 డివిజన్ జిహెచ్ఎంసి పరిధిలో చోటు చేసుకున్న భారీ అవకతవకలపై తుర్కయంజాల్ బిజెపి పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు బాచిగాళ్ళ రమేష్, గుండా కృష్ణ, సురేష్ నందగిరి లతో కలిసి సోమవారం ఆదిబట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ను కలసి ఫిర్యాదు చేశారు. సుమారు రెండున్నర ఏళ్ల క్రితం రోడ్ల శుభ్రత కోసం కొనుగోలు చేసినట్లు చెబుతున్న స్వీపింగ్ మెషిన్ వ్యవహారంలో జరిగిన అవినీతిని ఈ సందర్భంగా వారు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. నిధుల దుర్వినియోగం: దాదాపు రెండున్నర సంవత్సరాల క్రితం ఒక స్వీపింగ్ మెషిన్ కొనుగోలు కోసం ఒక కాంట్రాక్టర్‌కు చెక్కు రూపంలో రూ. 71 లక్షలు చెల్లించారు. గైర్హాజరైన మెషిన్: భారీ మొత్తంలో చెల్లింపులు జరిగినప్పటికీ, ఇప్పటివరకు ఆ మెషిన్ మున్సిపల్ కార్యాలయంలో లేదు. ప్రభుత్వ రికార్డుల్లో పేమెంట్ జరిగినట్లు ఉన్నా క్షేత్రస్థాయిలో యంత్రం లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఏసీబీ సోదాలతో వెలుగులోకి: పొరుగు సర్కిళ్లలో ఏసీబీ జరిపిన తనిఖీల నేపథ్యంలో జరిగిన అంతర్గత సమీక్షలో ఈ కుంభకోణం బయటపడటం గమనార్హం.

**మా డిమాండ్లు :**

1. ఈ కుంభకోణానికి బాధ్యులైన కాంట్రాక్టర్ సంస్థపై సహకరించిన అధికారులపై వెంటనే క్రిమినల్ కేసులు(ఎఫ్ ఐ ఆర్) నమోదు చేయాలి.
2. కాంట్రాక్టర్‌కు ఇచ్చిన షోకాజ్ నోటీసు వివరాలను మరియు ప్రజా ధనాన్ని తిరిగి రాబట్టేందుకు తీసుకుంటున్న చర్యలను బహిర్గతం చేయాలి.
3. ఈ కొనుగోలుకు సంబంధించిన టెండర్ ప్రక్రియ మరియు బడ్జెట్ కేటాయింపులపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలి. ప్రజల పన్నుల సొమ్మును దుర్వినియోగం చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ఈ విషయంలో జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

# మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు వర్ధంతి

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి ) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం (డీసీసీ)తో పాటు నగరంలోని బస్టాండ్ కూడలి వద్ద నేతలు నివాళులు అర్పించారు. మొదట డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కటకం మృత్యుంజయం, ఆరేపల్లి మోహన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ తదితరులు పాల్గొని శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం బస్టాండ్ కూడలి వద్ద శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీపాదరావు విలువలతో కూడిన రాజకీయాలకు నిదర్శనమని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఆయన పనిచేశారని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజాసేవ చేయడం తమ లక్ష్యమని చెప్పారు.మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం మాట్లాడుతూ, శ్రీపాదరావు అజాతశత్రువుగా ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్న నాయకుడని అన్నారు. ఆయన తనయుడు, మంత్రి






దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తండ్రి ఆశయ సాధన కోసం నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలోనాయకులు ,మల్లికార్జున రాజేందర్, ఎండి తాజ్, కర్ర రాజశేఖర్, బానోతు శ్రావణ్ నాయక్, వరాల నరసింగం, పడుశెట్టి భూమయ్య, వేల్పుల వెంకటేష్, ఆకుల నరసయ్య, గుమ్మడి రాజకుమార్, పర్వత మల్లేశం, చాడ గొండ బుచ్చి రెడ్డి, సరిల్లా ప్రసాద్,కామెడ్డి రాంరెడ్డి, చర్ల పద్మ, మునిగంటి అనిల్ నిహాలైమ్మద్, వంగల విద్యాసాగర్, సుధాకర్ నాయక్, కుంభాల రాజకుమార్, దిండిగాల మధు, వెన్న రాజ మల్లయ్య, బాకారపు శివయ్య, మూల జైపాల్, కల్వల రామచందర్, రాచకొండ ప్రభాకర్, రాచర్ల పద్మ, అస్తపురం రమేష్, కామ్ పెల్లి కీర్తి కుమార్, సుదర్శన్, పిట్టల రవి, గంగుల దిలీప్, లైక్, జొన్నల రమేష్, రూపు రెడ్డి శ్రీనివాసరెడ్డి, తోట అంజన్న, హర్ష మల్లేశం, దండి రవీందర్,పడాల అజయ్, వీరదేవేందర్, కమ్రుద్దీన్ అబ్దుల్ బారి, సుకూర్, షబానా, నాగుల సతీష్, జ్యోతి రెడ్డి,ఖాజా ఖాన్,కిరణ్, మామిడి సత్యనారాయణ రెడ్డి, శిల్ప, స్వప్నశ్రీ,సద్దాం, ఊరడి లత, ఇమ్రాన్, అనిల్, బత్తిని చంద్రయ్య గౌడ్, ఏజ్రా, జీడి రమేష్, చాంద్,మంద మహేష్, సుంకర గణపతి, మాసూమ్ ఖాన్ సిరాజ్ , వాసు, ఊకంటి రవీందర్ రెడ్డి, అష్రాఫ్ ,తదితరులు పాల్గొన్నారు.a

## ప్రజావాణి' దరఖాస్తుల పరిష్కా రానికి ప్రాధాన్యత ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో,ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి ) ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా



అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 229 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో తేజస్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 13 ( ప్రజాజ్యోతి ) శనివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో తేజస్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయిలో మెరుగైన మార్కులు సాధించారు.ఎంపీసీ మొదటి సంవత్సరం విద్యార్థి ఏ.



కార్తికేయ 467, బి. నివేదన్ 467,పి . సాయిచరణ్ 466,బి. నితిన్ 466,బి. సాయి తేజ 466,కె. నందకిషోర్ 465, సి ఈ సి మొదటి సంవత్సరం విభాగంలో వి. శ్రీచేతన్ 483,ఎం. వంశీ నాయక్ 478,సి హెచ్ వరుణ్ తేజ 475, మొదటి సంవత్సరం బి పి సి విభాగంలో పి. ఆదిత్య నాయక్ 426,

ద్వితీయ సంవత్సరం ఎం పి సి విభాగం లో ఏ. శ్రీవర్ధన్ 993,బి. రిషిత్ యాదవ్ 992,ఏ. నందీశ్వర్ రెడ్డి 992,ఎం. వర్షిత్ 992 మార్కులు సాధించారు.

ధ్వితీయ సంవత్సరం సి ఈ సి విభాగంలో బి .రాంచరణ్ 972,వై. నవదీప్ 969,జి. రాజేందర్ 968 మార్కులు సాధించారు.ధ్వితీయ సంవత్సరం బి పిసి విభాగంలో ఆర్. జగన్ 954 మార్కులు సాధించాడు.ఈ సందర్భంగా కళాశాలచైర్మన్ సతీష్ రావు విద్యార్థులను అభినందిస్తూ, వారి కృషి, పట్టుదల ఫలితమే ఈ విజయమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే తరహా ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు.

## గూడెం గ్రామంలో క్రీడాకారులకు పోషకాహారం – రాగి జావా పంపిణీ

ముస్తాబాద్, ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి ): గూడెం గ్రామంలో భీమ్ సేనా మిత్ర బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ మరియు వాలీబాల్ టోర్నమెంట్ ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న క్రీడాకారుల ఆరోగ్యం మరియు శక్తి కోసం అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రాగి జావా



పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ, క్రీడల్లో పాల్గొనే యువతకు సరైన పోషకాహారం అందించడం ఎంతో అవసరమని తెలిపారు. రాగి జావా శరీరానికి కావలసిన శక్తిని అందించడమే కాకుండా, ఆరోగ్యాన్ని కాపాడడంలో కూడా కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ముఖ్యంగా వేసవి కాలంలో ఇలాంటి పోషక పానీయాలు శరీరాన్ని చల్లగా ఉంచడంలో సహాయపడతాయని పేర్కొన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులు రాగి జావా అందించిన అన్నపూర్ణమ్మ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం తమకు మరింత ఉత్సాహాన్ని కలిగించిందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తాయని అభిప్రాయపడ్డారు. గ్రామంలో నిర్వహిస్తున్న ఈ క్రీడా కార్యక్రమం యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, ఐక్యతను కూడా పెంచుతోందని స్థానికులు పేర్కొన్నారు.

## దుద్దిల్ల శ్రీపాదరావు 27వ వర్ధంతి సందర్భంగా నివాళులు

ధర్మారం,ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి న్యూస్): ధర్మారం మండలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు గారి 27వ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు.తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన ప్రజానాయకుడిగా శ్రీపాదరావు నిలిచారని, ఆయన ప్రజాసేవ,నిష్ఠ, నాయకత్వం నేటి తరానికి ఆదర్శమని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పార్టీ కుటుంబ సభ్యులు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు.




## కెసిఆర్ కప్ – 2026 క్రికెట్ టోర్నమెంట్

### ముస్తాబాద్ మండల కేంద్రంలో ఉత్సాహంగా కొనసాగుతున్న మ్యాచ్‌లు

ముస్తాబాద్, ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి ) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కెసిఆర్ కప్ క్రికెట్



టోర్నమెంట్ ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ టోర్నమెంట్‌లో భాగంగా నాలుగవ రోజు కొండపూర్ – ముస్తాబాద్ జట్ల మధ్య మ్యాచ్‌కు ట్రాస్ వేసి ఘనంగా ప్రారంభించారు. గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఎదురుగా ఉన్న సమ్మక్క–సారలమ్మ ప్రాంగణంలోని క్రికెట్ మైదానంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరై మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు మజ్జిగ ప్యాకెట్లు, నీటి సీసాలు, అరటి పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్, మాజీ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్ ముఖ్యంగా పాల్గొన్నారు. అలాగే సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి, కొండపూర్ సర్పంచ్ మహిపాల్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు సర్వర్ పాషా, మాజీ ఏఎంసీ చైర్మన్ ఉల్లి యాది మల్లేష్, పట్టణ మాజీ అధ్యక్షులు రచమడుగు సంతోష్ రావు, గూడూరి భరత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేవుల మల్లేశం యాదవ్, సోషల్ మీడియా వారియర్స్ పరిదిపేట వెంకటేష్, బద్ది పడిగే నందు, వార్డు సభ్యులు శీలం పద్మ వెంకటేష్, కొండపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మ దేవిరెడ్డి, సురేష్, గన్నేవానిపల్లె గ్రామ శాఖ అధ్యక్షులు గుంటుకు శ్రీకాంత్, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు ఎండీ నవాజ్, ప్రశాంత్, గుణశేఖర్, మహేష్ తదితర నాయకులు, కార్యకర్తలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తెర్లుమద్ది గ్రామంలో లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం

ముస్తాబాద్, ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి ): తెర్లుమద్ది గ్రామంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీన నిర్వహించిన ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా అధికారులు గ్రామాన్ని సందర్శించి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అంజిరెడ్డి, ఆపరేషన్ ఎస్ఈ భిక్షపతి, డీఈ అశోక్, ఏఈ విష్ణు తేజ గ్రామంలోని పరిస్థితులను పరిశీలించారు. గ్రామంలో విద్యుత్ లోపాలు తీవ్రంగా ఉన్నాయని సర్పంచ్ బైతి దుర్గమ్మ అధికారులకు వివరించారు. సమస్య తీవ్రతను గుర్తించిన అధికారులు వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టారు. కురుమవాడలో ఒక సింగిల్ ఫేజ్ డీటీఆర్, పల్లె దవాఖాన సమీపంలో ఒక డీటీఆర్, హనుమాన్ గుడి వద్ద మరో డీటీఆర్ ఏర్పాటు చేయడంతో గ్రామంలో లో వోల్టేజ్ సమస్యను సమర్థవంతంగా పరిష్కరించారు. దీంతో గ్రామ ప్రజలు ఉపశమనం పొందారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎన్పీడీసీఎల్ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం సర్పంచ్ బైతి దుర్గమ్మ ఆధ్వర్యంలో జరిగింది.

కార్యక్రమంలో డైరెక్టర్ అంజిరెడ్డి, ఏఈ విష్ణు



తేజ, లైన్ ఇన్స్పెక్టర్ జగదీష్, లైన్మెన్ రాంబాబు, హెల్పర్ వెంగల్ రెడ్డి, దేవేందర్ చారి పాల్గొన్నారు. అలాగే గ్రామ కార్యదర్శి సౌజన్యతో పాటు వార్డు సభ్యులు బద్ద రాములు, చిర్రం మహేష్, నీతేట్ల రూప, కొమ్మెట రాజు, అంతడుపుల మంజుల దేవయ్య, కొమ్మెట రాజలింగయ్య, కొండం విష్ణు, జంపెల్లి తిరుపతి, గోక దివ్య–స్వామి, మామిండ్ల కనకవ్వ–శ్రీనివాస్ మరియు రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

గ్రామాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని గ్రామస్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## గ్రామీణ క్రీడాకారులను.. ప్రోత్సహించేందుకే కేసీఆర్ కప్ టోర్నీ

### రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజాపరిషత్ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు

ఇల్లంతకుంట ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం సందర్భంగా






బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మానకొండూర్ మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ నేతృత్వంలో కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నీ నిర్వహించడం జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజాపరిషత్ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు అన్నారు. ముస్కాన్ పేట శివారులో గల సింగిరెడ్డి వీరారెడ్డి వ్యవసాయ భూమిలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి మొదటగా ఓబులాపురం–పెద్దలింగాపూర్ గ్రామాల మధ్య జరుగుతున్న క్రికెట్ టోర్నీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిద్ధం వేణు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో క్రికెట్ ఆడాలని, ఆటల్లో గెలుపోటములు సహజమని పేర్కొన్నారు. మండలంలోని 14 ఎంపీటీసీ స్థానాల పరిధి నుంచి 14 జట్లను ఎంపిక చేయడం జరిగిందన్నారు.

క్రికెట్ టోర్నీ జరుగుతున్న క్రీడామైదానం వద్ద అన్నీ సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ప్రథమ బహుమతి 50000, ద్వితీయ బహుమతి 25000లు ఇవ్వడం జరుగుతుందన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

మండల స్థాయిలో క్రికెట్ టోర్నీ పూర్తి అయ్యాక మండల స్థాయిలో గెలుపొందిన జట్టును జిల్లా స్థాయిలో జరిగే క్రికెట్ టోర్నీకి పంపడం జరుగుతుందన్నారు.

గ్రామీణ యువత ఎలాంటి ఆటంకాలు లేకుండా క్రీడా పోటీలలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షుడు చేరుకుపెళ్లి రాజిరెడ్డి, ఉడుతల వెంకన్న, గొడిసెల జితేందర్, వికృతి లక్ష్మ రెడ్డి, రడం ప్రవీణ్, పట్నం శ్రీనివాస్,సావనపెల్లి అనీల్, గొట్టేపర్తి పర్శరాం, ఎండి.సాదుల్ , ర్యాగటి రమేష్,ఎలవేని రమేష్, తూటి పర్శరాం, ఎంద్ర చందన్, వంశీ,ఎడ్ల ప్రశాంత్ రెడ్డి,పండుగ భాస్కర్, పండుగ రాజిరెడ్డి, పట్నం మహేందర్, సిద్ధం సాగర్, బండారి మహేందర్, ఎద్దు కుమార్, ఆళ్వాల రాజు, తోటపెల్లి తిరుపతి చదువాలా పార్శరం తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమం

గంభీరావుపేట ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి): మహిళలు, చిన్నారుల ఆరోగ్యాభివృద్ధి లక్ష్యంగా నిర్వహిస్తున్న పోషణ పక్వాడ కార్యక్రమాలు గంభీరావుపేట మండల కేంద్రంలోని గాంధీ స్కూలు వద్ద గల 4 అంగన్వాడి కేంద్రాలలో సోమవారం ఘనంగా



నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తల్లులు, సంరక్షకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికంగా లభించే ఆహార పదార్థాలు,చిరుధాన్యాలతో ఆరోగ్యకరమైన వంటకాల ప్రదర్శన నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు తల్లులకు పోషక విలువలతో కూడిన వంటకాలను తయారు చేసే విధానాన్ని వివరంగా చూపించారు. అనంతరం తల్లులు, సంరక్షకుల మధ్య వంటల పోటీలు నిర్వహించి వారి ప్రతిభను ప్రోత్సహించారు. కార్యక్రమంలో భాగంగా పోషకాహారంపై అవగాహన కల్పిస్తూ, ప్రతి వంటకంలో ఉపయోగించిన పదార్థాల పోషక విలువలను వివరించారు. సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని సూపర్‌వైజర్ వనిత తెలిపారు.

ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ–నర్సయ్య గౌడ్ ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు, పిట్ల శ్రీమతి, వరలక్ష్మి, ఎగదండి స్వామి, రాజనర్సు,దేవరాజ్, అర్జున్ అంగన్‌వాడీ టీచర్లు శ్రావణి,భాగ్య, రాధమ్మ, శోభ, ఆయాలు,తల్లులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## బదనకల్ గ్రామంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

ముస్తాబాద్, ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి ): బదనకల్ గ్రామంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ముందస్తు వేడుకలను ఘనంగా



నిర్వహించారు. ఈ కార్యక్రమాలను జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ మరియు ఎంపీపీ ఎస్ బదనకల్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన చూపించిన సమానత్వం, విద్యా ప్రాధాన్యం, సామాజిక న్యాయం వంటి విలువలను పాటించాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు.

విద్యార్థులు ప్రసంగాలు, నినాదాలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అంబేద్కర్ సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పొన్నాలపల్లెలో సిసి రోడ్డు ప్రారంభించిన సర్పంచ్ పొన్నాల మహేష్

గంభీరావుపేట ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి); గంభీరావుపేట మండలం పొన్నాల పల్లి గ్రామంలో సిసి రోడ్డు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ పొన్నాల మహేష్ మరియు పాలకవర్గ సభ్యులు,బిజెపి మండల అధ్యక్షులు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా పొన్నాలపల్లి గ్రామంలో సీసీ రోడ్ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల కేటాయించగా పనులు పూర్తి చేసుకొని ప్రారంభించి సర్పంచ్ పొన్నాల మహేష్ మాట్లాడుతూ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి సంజయ్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ, పొన్నాల పల్లె గ్రామ అభివృద్ధి నిధులు కేటాయించుటకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి గారికి నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిసంజయ్ కుమార్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు భవిష్య వాణి సుజాత, బిక్షపతి, ప్రొఫెసర్ కనకరాజు, నాయకులు దేవరాజు ,దేవేందర్ యాదవ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# గ్రామకంఠం స్థలాలు పరిశీలన

- పరిశీలించిన రెవెన్యూ అధికారులు
- గ్రామ కంఠం స్థలాలకు రికార్డు లేకపోవడంతో ఎటు తేల్చని అధికారులు
- స్మశాన ఆక్రమణ స్థలంపై మరల పరిశీలిస్తాం
- భవిష్యత్తులో సమస్యలు వస్తే ఎవరు బాధ్యత
- కాలనీవాసులకు పట్టాలు ఇచ్చి హద్దులు తేల్చాలి
- చొప్పకట్లపాలెం ఉప సర్పంచ్ పల్లా కొండలరావు



**బోనకల్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):** చొప్పకట్లపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ కంఠంలో ఉన్న ఖాళీ స్థలాలను సోమవారం రెవెన్యూ అధికారులు పరిశీలించారు. ఆర్.ఐ వహీదా సుల్తాన్, సర్వేయర్ రవి, జి.పి.ఓ కృష్ణమూర్తి, ఉప సర్పంచ్ పల్లా కొండలరావు, మూడో వార్డు సభ్యులు బోయినపల్లి పున్నయ్య, సిపిఎం నాయకులు చలమల అజెయ్ కుమార్, బండి శ్రీనివాసరావు లు గ్రామ పరిధిలోని కేసీఆర్ కాలనీలో, బీసీ కాలనీలో ఉన్న స్థలాలను పరిశీలించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ కంఠం కు సంబంధించిన ఎటువంటి రికార్డులు లేకపోవడంతో స్థలాలపై ఎటూ తేల్చకుండా వెళ్ళారు. కేసీఆర్ కాలనీలో వాటర్ ట్యాంక్ పక్కన షుమారు 300 గజాల ఖాళీ స్థలం ఉందని, దానికి హద్దులు మాత్రం తాము తేల్చలేమని సర్వేయర్ రవి చెప్పారు. కాలనీలో 20 మందికి డబుల్ బెడ్రూం ఇళ్ళు ఇచ్చి పట్టాలు ఇవ్వలేదని ఉప సర్పంచ్ పల్లా కొండలరావు తెలిపారు. ఇపుడు మీరు హద్దులు తేల్చనంటే భవిష్యత్తులో సమస్యలు వస్తే ఎవరు బాధ్యత వహిస్తారని పల్లా కొండలరావు ప్రశ్నిస్తే మా దగ్గర ప్రస్తుతం ఆధారాలు లేవని అసంబద్ధంగా సర్వేయర్ సమాధానం ఇచ్చారు. కాలనీ వాసులకు పట్టాలు ఇచ్చి, ఖాళీ స్థలాన్ని హద్దులు తేల్చి ఇవ్వాలని ఉప సర్పంచ్ డిమాండ్ చేశారు. అలా తేల్చలేమని ఉన్న ఖాళీ స్థలంలో ఐ.కే.పీ బిల్డింగ్ లు కట్టుకోవాలని సమస్య వస్తే ఆలోచిద్దామని రెవెన్యూ అధికారులు చెప్పారు. ఐ.కె.పి కు సంబంధించిన రెండు బిల్డింగ్స్ 300 గజాల స్థలంలోనే కట్టుకోవచ్చని సర్వేయర్ చెప్పారు. వాటర్ ట్యాంక్ కు సంబంధించి 46/1 సర్వే నెంబర్ లో ఐదు ఎకరాల ఏడు కుంటల స్థలం ఉందని, అక్కడ నిర్మాణం జరపాలని గ్రామ పంచాయతీ తీర్మానం చేసి ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులకు ఇచ్చామని దీనికి హద్దులు నిర్ణయం చేసి తహశీల్దార్ కు చెబితే పట్టించుకోవడం లేదని ఉప సర్పంచ్ పల్లా కొండలరావు ఆరోపించారు. అలా ఏమీ లేదు మేము ఫిక్స్ చేసి ఇస్తామని ఆర్.ఐ వహీదా సుల్తాన్ తెలిపారు. అక్కడ తారు రోడ్డు మంజూరు అయింది రోడ్ ప్రక్కన నిర్మాణం సాధ్యమవుతుందా అని సర్వేయర్ ప్రశ్నించారు. మాజీ సర్పంచ్ సుబ్బారావు స్థలం ఇస్తామంటున్నారు, సర్పంచ్ సంతకం పెడతానన్నారని గ్రామ సభలో జరిగిన విషయాన్ని జిపిఓ గుర్తు చేశారు. సుబ్బారావు స్వంత స్థలమా? ప్రభుత్వ భూమా? అన్నది తేల్చండని కొండలరావు కోరారు. 37వ సర్వే నెంబర్ ఇనాం భూమి అని అది సుబ్బారావు స్థలమే అవుతుందని రెవెన్యూ అధికారులు చెప్పారు. అలా అని హద్దులు తేల్చి ఇవ్వాలని, 46/1 కు కూడా రోడ్డు నిర్మాణంకు పోగా మిగిలిన స్థలం ఎంత? ఏ హద్దుల్లో ఉందనేది తేల్చాలని ఉప సర్పంచ్ పల్లా కొండలరావు డిమాండ్ చేశారు. ఇవి రెండింటినీ సర్వే చేసి హద్దులు నిర్ణయం చేస్తామని ఆర్.ఐ చెప్పారు. శ్మశానానికి సంబంధించిన స్థలం ఆక్రమణపై మరో రోజు వచ్చి పరిశీలిస్తామని, ఈరోజు తనకు ముఖ్యమైన మీటింగ్ ఉందని సర్వేయర్ రవి తెలిపారు. బీ.సీ కాలనీలో సర్వే నెంబర్లు 38, 39, 40, 41, 42,43 లలో ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లు, కొన్ని ఖాళీ ప్లాట్లు ఉన్నాయనీ, లే అవుట్ తెప్పించి వాటిని తేలుస్తామని అధికారులు చెప్పారు. మట్టా రత్నం ఇంటి ప్రక్కన ఉన్న స్థలం ప్రభుత్వ భూమి అని, ఆ భూమిని ప్రయివేట్ వ్యక్తులు అమ్ముకున్నారని మాజీ సర్పంచ్ యర్రంశెట్టి సుబ్బారావు ఫోన్ ద్వారా సర్వేయర్ కు తెలుపగా సరైన ఆధారాలు చూపకుండా ఎలా చెబుతామని, లే అవుట్ లేదా సరైన ఆధారాలు చూపితే చర్యలు తీసుకుంటామని చెప్పారు. సర్వే నెంబర్ 1,2,3 లు కూడా గ్రామ కంఠం భూమేనని రికార్డుల్లో ఉన్నట్లు జిపిఓ తెలిపారు. ముత్యాలమ్మ గుడి ప్రక్కన ఉన్న సర్వే నెంబర్ 6 లో 18 కుంటల భూమి గ్రామానికి చెందినదని అధికారులు తెలిపారు. మరోసారి లే అవుట్ ఆధారంగా చొప్పకట్లపాలెం గ్రామంలో సర్వే చేస్తామన్నారు. గ్రామ కంఠం రికార్డులకోసం తహశీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ లకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రెవెన్యూ అధికారులు పరిశీలన అనంతరం ఉప సర్పంచ్ పల్లా కొండలరావు విలేఖరులతో మాట్లాడుతూ... కేసీఆర్ కాలనీలో సర్వే నెంబర్ 99/ఇ/1 లో భూమి కొనుగోలు చేసి అప్పటి కేసీఆర్ ప్రభుత్వం 20 డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చి పట్టాలు ఇవ్వలేదని, భవిష్యత్తులో వారికి ఎటువంటి లీగల్ సమస్యలు రాకుండా వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వాటర్ ట్యాంక్ పక్కన ఖాళీ స్థలం 300 గజాలకు హద్దులు ఫిక్స్ చేయాలని కోరారు. గ్రామ కంఠం వివరాలను, బీ.సీ కాలనీ ప్లాట్లు లే అవుట్ లను గ్రామ పంచాయతీకి అప్పగించాలన్నారు. 37, 46/1 సర్వే నెంబర్లలో ఖాళీ స్థలాలను హద్దులు ఫిక్స్ చేసి ఇవ్వాలన్నారు. శ్మశానవాటిక స్థలాన్ని హద్దులు నిర్ణయం చేసి గ్రామ పంచాయతీకి తెలుపాలని, వెంటనే ఐ.కె.పి బిల్డింగ్స్, వాటర్ ట్యాంక్ నిర్మాణం జరిపేందుకు లీగల్ సమస్యలు లేకుండా తగిన హద్దుల్లో నిర్మాణం జరిపేందుకు రెవెన్యూ అధికారులు గ్రామ పంచాయతీకి సహకరించాలని కోరారు.

### జగన్నాథపురం గ్రామంలో
## రోడ్డు భద్రతపై 'అరైవ్-అలైవ్' కార్యక్రమం

- రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత



**చింతకాని ఏప్రిల్ 13ప్రజా జ్యోతి ప్రతినిధి** :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, ఈరోజు చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ వీరేందర్ ఆధ్వర్యంలో" అరైవ్ -అలైవ్ రోడ్డు భద్రతపైఅవగాహన కార్యక్రమాన్ని జగన్నాథపురం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ రూల్స్ పాటించడం ద్వారా ప్రమాదాలను ఎలా నివారించవచ్చో వివరించారు.వాహన దారుల నిర్లక్ష్యం వల్లనే రోడ్డుప్రమాదలు అధికంగా జరుగుతున్నాయని హెల్మెంట్ సిటు బెల్ట్ దరిస్తే ప్రమాదలను కొంతమేరా నివారెంచేఅవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాళ్లూరి స్వప్న, ఉప సర్పంచ్ అలవాల శ్రీదేవి,వార్డు సభ్యులు తోటకూరి హరీష్,కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి రమేష్, తన్నీరు పుల్లారావు, ముల్లంగి కోటయ్య, గుడిపూడి నరసింహారావు, అలవాల నాగేశ్వరరావు, యర్రమల ప్రసాద్, ఎస్ కే సైదా,అంగన్వాడి టీచర్ కాసిమాల వెంకమ్మ,ఆశ బందెల అరుణ,ఎరుకల వెంకటేష్, కాశీమాల శ్రీను,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ బిఆర్ అంబేద్కర్
## జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- నేడు ఉదయం 9-00 గంటలకు అంబేద్కర్ సెంటర్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల అలంకరణ
- ఉదయం 10-30 గంటలకు శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జయంతి సభ కార్యక్రమం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.నేడు ఉదయం 9-00 గంటలకు ఖమ్మం అంబేద్కర్ సెంటర్ లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల అలంకరణ,ఉదయం 10-30 గంటలకు శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించు జయంతి సభ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు,ఉద్యోగులు,ఎస్సీ,బీసీ, ఎస్టీ సంఘ నాయకులు, అన్ని వర్గాల ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## ఇంటర్లో సత్తా చాటిన చేబ్రోలు గౌతమి

- ఆర్థిక సహకారంతో ముందుకు సాగిన గౌతమి
- తల్లిదండ్రుల సపోర్ట్ లేకుండానే ఇంటర్లో 985 మార్కులు
- గౌతమి కి అభినందనలు తెలిపిన గ్రామస్తులు
- ముందు ముందు ఉన్నత చదువులు చదివి, ఉన్నంత స్థాయికి చేరాలి
- బోనకల్ మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ



**బోనకల్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) :** ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన చదువుల తల్లి సరస్వతి చేబ్రోలు గౌతమి సత్తా చాటింది.తల్లిదండ్రుల సపోర్ట్ లేకుండానే ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించింది. చేబ్రోలు గౌతమికష్టసాధ్య పరిస్థితుల్లోనూ పట్టుదలతో ముందుకు సాగితే విజయాన్ని అందుకోవచ్చని నిరూపించింది. గౌతమి తల్లిదండ్రులు ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న సమయంలో అకాల మరణం చెందారు. అప్పటినుండి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ గౌతమి పిన్ని, బాబాయి, నాయనమ్మ తాతయ్యలా సంరక్షణలో ఉంటూ తన తండ్రి సైదులు మిత్రుల సహకారంతో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో 985 మార్కులు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచింది. ఆర్థిక, వ్యక్తిగత సమస్యలను ఎదుర్కొంటూ చదువును కొనసాగించడం గౌతమికి సవాలుగా మారినా తన లక్ష్యంపై నమ్మకంతో కష్టపడి చదివింది. గురువుల మార్గదర్శకం, స్వయంకృషితో ఆమె ఈ విజయాన్ని అందుకుంది.

**ఆర్థిక సహకారంతో ముందుకు సాగిన గౌతమి..**

బోనకల్ మాజీ జడ్పిటిసి బానోత్ కొండ ఆర్థిక సహకారంతో చేబ్రోలు గౌతమి తన విద్యను కొనసాగిస్తూ కష్టపడి చదివి ఇంటర్మీడియట్లో 985 అత్యుత్తమ మార్కులు సాధించింది. అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ కూడా విద్యపై దృష్టి కోల్పోకుండా, తన లక్ష్యాన్ని సాధించడంలో గౌతమి చూపిన పట్టుదల అందరికీ ఆదర్శంగా నిలిచిందనీ మాజీ జెడ్పిటిసి బానోతు కొండ అన్నారు. నా మిత్రుడైన చేబ్రోలు సైదులు భార్య భర్తలు ఇద్దరు అకాల మరణం చెందడంతో వారి కుమార్తె గౌతమి కి అండగా నిలిచామని పేర్కొన్నారు. ఆర్థిక సమస్యలు అడ్డంకిగా మారిన సందర్భంలో తన మిత్రబృందం ద్వారా అందించిన ఆర్థిక సహాయం గౌతమికి బలంగా మారిందనీ, ఈ సహకారంతో ఆమె తన చదువును నిరంతరంగా కొనసాగించి మంచి ఫలితాన్ని సాధించిందన్నారు. ముందు ముందు గౌతమి ఇంకా ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని మాజీ జెడ్పిటిసి బానోతు కొండ కోరారు. ఈ సందర్భంగా స్థానికులు, ఉపాధ్యాయులు గౌతమిని అభినందిస్తూ, ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. అలాగే విద్యార్థులకు సహాయం చేయడంలో బానోత్ కొండ చూపుతున్న సహృదయతను కూడా పలువురు ప్రశంసించారు

# రోడ్డు భద్రత ప్రతిఒక్కరి బాధ్యత

- ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితం, సుఖమయం, శుభప్రదం - డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ
- ఆర్టీసీ ఆధ్వర్యంలో అరైవ్-ఎలైవ్ ప్రోగ్రాం - పాల్గొన్న ఎంవిఐ రాజశేఖర్, ఎస్ఐ అశోక్





**సత్తుపల్లి ఏప్రిల్13(ప్రజా జ్యోతి)** రోడ్డు భద్రత ప్రతి ఒక్కరు బాధ్యత అని, భద్రతా నియమాలు పాటిస్తూ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా నడుచుకున్నట్లయితే ప్రమాదాలను నివారించవచ్చును అని సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల. లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం సత్తుపల్లి డిపోలో ఎరైవ్- ఎలైవ్ ప్రోగ్రాంను స్థానిక ఎంవిఐ రాజశేఖర్ , సబ్ ఇన్స్పెక్టర్ జి అశోక్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీ బస్సులను మాత్రమే ఉపయోగించుకోవాలని ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితం సుఖమైన శుభప్రదం అని అన్నారు.ఆర్టీసీలోనే సుచిక్షితులు అయిన డ్రైవర్లు ఉంటారు అని సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీ బస్సులను ఎంచుకోవాలి అని డిపో మేనేజర్ సూచించారు. ప్రజాపాలన ..ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం సత్తుపల్లి ఆర్టీసీ ఆధ్వర్యంలో అరైవ్-అలైవ్ క్యాంపెయిన్ లో భాగంగా ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు.రోడ్డు ప్రమాదాలను నియంత్రించడం, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై బాధ్యతాభావం పెంపొందించడం లక్ష్యంగా అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వాహన దారుల నిర్లక్ష్యం వల్లనే రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, హెల్మెట్ ,సీటు బెల్ట్ ధరిస్తే ప్రమాదాలను కొంతమేర నివారించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనాలను నడప రాదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ముందుగా సత్తుపల్లి డిపో నుండి ప్ల కార్డులు చేతబూని, రోడ్డు భద్రత స్లోగన్స్ చేస్తూ రింగ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. అనంతరం డిపో గేటు వద్ద ఉద్యోగులతో కలిసి రోడ్డు భద్రత నియమాలను పాటించాలని కోరుతూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జి అశోక్, ఎంవీఐ రాజశేఖర్, ఏఎంవీఐ రాజశేఖర్ రెడ్డి, ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ పి.ప్రవీణ్ కుమార్, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి, ఏడీసీలు, సూపర్ వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్బిఐ సేవలను సద్వినియోగం చేసుకోండి

- ఎస్బిఐ రీజనల్ మేనేజర్ రాజశేఖర్



**చింతకాని ఏప్రిల్13(ప్రజా జ్యోతి):**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్బిఐ రీజనల్ మేనేజర్ రాజశేఖర్ మండల ప్రజలకు సూచించారు. మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో మంగళవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పందిళ్ళపల్లి బ్రాంచ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా జీవితంలో పొదుపు అనేది చాలా ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరు తమ ఆర్థిక అవసరాలు నిమిత్తం బ్యాంకుల్లో పొదుపు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక ప్రణాళిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క చొరవతో పందిళ్ళపల్లికి ఎస్బిఐ బ్యాంక్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. మానవ జీవితంలో పొదుపు చేయడం అత్యంత ఆవశ్యకత కూడుకొని ఉన్నదన్నారు. ప్రజలు తమ ఆర్థిక అవసరాలకు బ్యాంకుల్లో నగదును పొదుపు చేయడం ఎంతో ఉపయోగకరమని ప్రజలందరూ తమ సంపాదనలో కొంత మొత్తం పొదుపు చేసి ఆర్థిక అవసరాలకు సరైన సమయంలో లబ్ధి పొందాలని సూచించారు. ఖాతాదారులు బ్యాంకుల్లో పొదుపు చేయడంతో పాటు అవసరానికి అనుగుణంగా రుణం తీసుకుని సకాలంలో ఆ రుణాలు చెల్లించినప్పుడు బ్యాంకులు సమర్ధవంతంగా పని చేయుటకు అవకాశం ఉంటుందన్నారు. పందిళ్ళపల్లిలో ఎస్బిఐ బ్రాంచ్ ఏర్పాటు లింగం రాంబాబు ఎంతగానో కృషి చేశారని గ్రామం పట్ల ఆయనకున్న నిబద్ధతను కొనియాడారు. పందిళ్ళపల్లి గ్రామం తో పాటు బొప్పారం, గాంధీ నగర్, అనంతసాగర్, మత్తేపల్లి, రామకృష్ణాపురం తదితర గ్రామాల ప్రజలు నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్బిఐ సేవలను ఉపయోగించుకొని లబ్ధి పొందాలని ఆకాంక్షించారు. ప్రజల ఆర్థిక అవసరాల నిమిత్తం ఎస్బిఐ బ్యాంకు ఎన్నో వినూత్న పథకాలను ప్రజలకు అందుబాటులో ఉంచిందన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనం ప్రభాకర్ రెడ్డి, బ్యాంకు మేనేజర్ నిషార్, చీఫ్ మేనేజర్లు ఫయాద్, రాంబ్రహ్మం, శ్రీలక్ష్మి , క్యాషియర్ హాఫీజ్ భాష, చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లింగం రాంబాబు, గాంధీనగర్ గ్రామ సర్పంచ్ ఓర్సు వీరభద్రం, బొప్పారం గ్రామ సర్పంచ్ ఎస్.కె రహమతుల్లా, కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున, కంచం కోటేశ్వరరావు, గాదె రామారావు, వంగూరి రమేష్, ఇనుకుళ్ళ నాగ సూరారెడ్డి, దేవరపల్లి సుధాకర్ రెడ్డి, కిలారు వెంకటేశ్వర్ రెడ్డి, కొమ్మినేని నాగేశ్వరరావు, గుండా సత్యనారాయణ, సిపిఎం నాయకులు వత్సవాయి జానకి రాములు, బిఆర్ఎస్ నాయకులు మేకల ప్రసాద్ రావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు కచ్చితంగా పాటించాలి

- బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న
- మండలంలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు

**బోనకల్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని బోనకల్ ఎస్సై పోదిలి వెంకన్న అన్నారు. 'అరైవ్ ఢ అలైవ్' రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం బోనకల్ మండలంలోని వివిధ గ్రామాలలో బోనకల్ పోలీసుల "అరైవ్ ఢ అలైవ్' రోడ్డు భద్రత కార్యక్రమంపై సమావేశాలు, గ్రామ సభలు నిర్వహించారు. ఎస్సై పొదిలి వెంకన్న చురుకైన భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలకుహెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, ట్రాఫిక్ నియమాలను పాటించడం, రహదారి క్రమశిక్షణను పాటించడం వంటి ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని చిరునోముల గ్రామంలో సర్పంచ్, స్థానిక యువ నాయకుల సమక్షంలో పాల్గొని, రహదారి భద్రత, ప్రమాదాల నివారణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని గ్రామ ప్రజలకు సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను రక్షించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని ఎస్సై తెలిపారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, వాహనాలు నడుపుతున్నప్పుడు అతివేగంగా వెళ్లరాదని, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.అంతేకాకుండా, మండల వ్యాప్తంగా 22 గ్రామ పంచాయతీలలో రహదారి భద్రతా కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కమిటీలు బాధ్యతాయుతమైన డ్రైవింగ్ను ప్రోత్సహించడం, రహదారి భద్రతా చర్యల అమలుకు మద్దతు ఇవ్వడం లో కీలక పాత్ర పోషిస్తాయనీ ఎస్సై తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రహదారి ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా కలిగి ఉన్నదని, కాబట్టి ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు కచ్చితంగా పాటించాలని అన్నారు.



## కాళేశ్వరం బ్యారేజీల
# పునరుద్ధరణ

మొదటిపేజీ తరువాయి..

అత్యున్నత స్థాయి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. సచివాలయంలో అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. పనుల పురోగతిని సమీక్షించేందుకు ఈ కమిటీ వారానికి రెండు సార్లు సమావేశాలు నిర్వహిస్తుందని వెల్లడించారు. అవసరమైతే తాను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాల్గొంటానని రోజూ పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేకాధికారిని నియమించాలని యంత్రాంగానికి మంత్రి నిర్దేశించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, విజిలెన్స్ కమిషన్ తదితర చట్టబద్ధ సంస్థలు ఇప్పటికే మూడు బ్యారేజీల ఫౌండేషన్, డిజైన్, ప్రణాళిక, అమలు అంశాల్లో తీవ్రమైన లోపాలను గుర్తించాయని మంత్రి పేర్కొన్నారు. మూడు బ్యారేజీల మరమ్మతుల ప్రక్రియలో 2027, 2028 సంవత్సరాలను అధికారులు కీలకంగా పరిగణించాలని దిశానిర్దేశం చేశారు. నిర్దేశిత గడువులోనే అన్నారం, సుందిళ్ల పనులు పూర్తవుతాయని సూచనప్రాయంగా వెల్లడించారు. అదే సమయంలో మేడిగడ్డ కొంత భాగాన్నీ పూర్తి చేస్తామన్న నమ్మకం ఉందన్నారు. బ్యారేజీల పునరావాస డిజైన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం ఆఫ్రి ఇండియాకు బాధ్యతలు అప్పగించిందన్న ఉత్తమ్ వారంలో డిజైన్ల ప్రక్రియను పూర్తి చేయాలని అధికార్లను ఆదేశించారు. నిర్మాణ సంస్థలు ఈ విషయంలో ఏవైనా సందేహాలుంటే నీటిపారుదలశాఖ కార్యదర్శి శ్రీధర్, కర్నల్ పరీక్షిత్ మెహ్రాతో నిరంతరం సంప్రదింపుల్లో ఉండాలని మంత్రి ఉత్తమ్ సూచించారు. డిజైన్ల ప్రక్రియకు సంబంధించి భూభౌతిక, భూసాంకేతిక, మట్టి, హైడ్రాలిక్ మోడలింగ్ వంటి అన్ని అధ్యయనాలు సమగ్రంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. 45 రోజులపాటు నిరంతరం పరీక్షలు నిర్వహించేలా బ్యారేజీల ప్రాంతాల్లోనే ఉండాలన్న మంత్రి ఉత్తమ్ వారికి నిర్మాణ సంస్థలు పూర్తి సహకారం అందించాలని నిర్దేశించారు. ఇటీవల కాళేశ్వరం మరమ్మతుల కోసం ఏజెన్సీలన్నింటినీ అప్రమత్తం చేసి, పనుల్లో వేగం పెంచాలని రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ సీడబ్ల్యూపీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న పరీక్షలు, నమూనాల సేకరణను వర్షాకాలం ప్రారంభానికి ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. నీటి పారుదల శాఖ, సీబ్ల్యూపీఆర్ఎస్, బ్యారేజీల నిర్మాణ సంస్థలు, డిజైన్ సభ్యులు ఉండేలా చూడాలన్నారు. మేడిగడ్డలో కుంగిపోయిన పిల్లరే కాకుండా మొత్తం 1.6 కి.మీ బ్యారేజీని అధ్యయనం చేయాల్సి ఉంటుందని ఇంజినీర్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మూడు బ్యారేజీలకు మరమ్మతులు చేసి త్వరలో వాటిని వినియోగంలోకి తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాదు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల ప్రకారం బ్యారేజ్ పనులను పూర్తి చేయాలనన్నారు. వీలైనంత త్వరగా ఈ పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. ఇటీవల హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు పనులపై సమీక్ష నిర్వహించారు. అలాగే మరమ్మతుల కోసం ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసి నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.

# 22 నుంచి ఆర్టీసీ ఉద్యోగుల సమ్మె

మొదటిపేజీ తరువాయి..

ఇవ్వాలని అన్నారు. ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని కార్మిక శాఖ కార్యాలయంలో లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారులతో ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ నెల 9న సమావేశమయ్యారు. ఇప్పటికైనా ప్రభుత్వం, యాజమాన్యం కార్మికుల సమస్యల పరిష్కారంపై దృష్టిసారించి తమ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే కార్మిక శాఖకు, తమ యాజమాన్యానికి సమ్మె నోటీస్ ఇచ్చామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి గత రెండేన్నరేళ్లుగా ఆర్టీసీ కార్మికులకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ ఈదురి వెంకన్న డిమాండ్ చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. ఆర్టీసీని విస్తరించడం మంచిదే అయినప్పటికీ అదే పేరుతో దానిని నిర్వీర్యం చేయొద్దని తెలిపారు. ప్రైవేటు ఎలక్ట్రిక్ బస్సుల వల్ల గుత్తేదారుల చేతుల్లోకి వెళ్లిపోయే ప్రమాదం ఉందని అందువల్ల వాటిని ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలనే రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంకన్న కోరారు. ఏ ఒక్క సమస్య పరిష్కారం కాకపోవడం వల్లనే కార్మికుల ఆవేదనను అర్థం చేసుకుని సమ్మెదిశగా వెళ్లాల్సి వస్తోందని అన్నారు. ఒక వేళ ఏదైనా పరిస్థితుల వల్ల ఆర్టీసీ సమ్మె జరిగితే దానికి ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలని తెలిపారు. తమ డిమాండ్లకు పరిష్కారం లభించేంత వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ప్రభుత్వం సామరస్యంగా డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్న ప్రధాన డిమాండ్‌తో జేఏసీ నేతలు మార్చి 13వ తేదీనే సమ్మె నోటీసులు ఇచ్చారు. అనంతరం లేబర్ కమిషనర్ కార్యాలయానికి వెళ్లి సమ్మె నోటీసు అందజేశారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వెంటనే చేపట్టాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. 2021 వేతన సవరణ 30 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని, మహాలక్ష్మి పథకం కింద ప్రతినెలా మహాలక్ష్మి పథకం కింద ఇచ్చే రూ.350 కోట్లలో ఎలాంటి కోతలు, షరతులు లేకుండా సక్రమంగా విడుదల చేయాలని వారు గతంలో సమ్మె నోటీసు ఇచ్చిన సందర్భంగా పేర్కొన్నారు.






















Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967